# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

4th ANNIVERSARY

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | ఆదివారం 20 ఏప్రిల్, 2025 | సంపుటి : 04 / సంచిక : 78/ పేజీలు : 8 / వెల : రూ.5/-




తెలుగు రాష్ట్రాల్లో అపార నష్టం..

## మున్సిపాలిటీల నిధులు... దారి మళ్లించారు..!!

**జగన్‌పై మంత్రి నారాయణ విసుర్లు**

- ఏపీవ్యాప్తంగా స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛదివస్ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలి
- వైసీపీ ప్రభుత్వం చెత్తపన్నుపై పెట్టిన శ్రద్ధ పారిశుద్ధ్యంపై పెట్టలేదు..
- మున్సిపాలిటీల నిధులను కూడా జగన్ ప్రభుత్వం దారి మళ్లించింది
- పన్నులతో వచ్చే ఆదాయాన్ని.. మున్సిపాలిటీల అభివృద్ధికే కేటాయిస్తాం
- ఏపీవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని అధికారులకు నారాయణ ఆదేశాలు జారీ
- అన్ని మున్సిపాలిటీల్లో ఈ - వేస్ట్ సేకరణ భారీగా చేయాలి

ఈ - వేస్ట్ సేకరణ నిరంతరం జరిగేలా కలెక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాలి

మున్సిపాలిటీల్లో ఎలక్ట్రానిక్ వ్యర్థాలపై ర్యాలీ నిర్వాహణ ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలి

స్వచ్ఛంధ్ర - స్వచ్ఛ దివస్ నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యంగా ఉండవద్దు



ఏపీవ్యాప్తంగా స్వచ్ఛాంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని అధికారులకు మంత్రి నారాయణ ఆదేశాలు జారీ చేశారు. అన్ని మున్సిపాలిటీల్లో ఇ – వేస్ట్ సేకరణ భారీగా చేయాలని సూచించారు.

**అమరావతి:** వైసీపీ ప్రభుత్వం చెత్తపన్నుపై పెట్టిన శ్రద్ధ పారిశుద్ధ్యంపై పెట్టలేదని మంత్రి నారాయణ మండిపడ్డారు. మున్సిపాలిటీల నిధులను కూడా జగన్ ప్రభుత్వం దారి మళ్లించిందని ఆరోపించారు. పన్నులతో వచ్చే ఆదాయాన్ని.. మున్సిపాలిటీల అభివృద్ధికే కేటాయిస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు. స్వచ్ఛాంధ్ర – స్వచ్ఛదివస్ కార్యక్రమంపై మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీర్లతో ఇవాళ(శనివారం) ఉదయం 6 గంటలకు మంత్రి నారాయణ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. టెలి కాన్ఫరెన్స్‌కు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు.ఏపీ సీఎం చంద్రబాబు విదేశీ పర్యటనలో ఉండటంతో మొత్తం ..2వ పేజీలో





## మే 22న జీఎస్ఎల్వీ-ఎఫ్16 ప్రయోగం

**షార్‌కు చేరిన రాకెట్ పరికరాలు**

**భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మే 22న జీఎస్ఎల్వీ–ఎఫ్16 రాకెట్ ప్రయోగం చేపట్టనుంది. ఈ రాకెట్ ద్వారా అమెరికాకు చెందిన నిషార్ ఉపగ్రహం రోదసిలోకి పంపబడుతుంది. ఇక, నారాయణన్ గారు రాబోయే రెండేళ్లలో కులశేఖరపట్టణం నుండి రాకెట్ ప్రయోగాలు చేపడతామని వెల్లడించారు**


**సూళ్లూరుపేట :** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో ప్రయోగానికి సన్నద్ధమవుతోంది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ అంతరిక్ష కేంద్రం షార్ నుంచి మే 22న జీఎస్ఎల్వీ–ఎఫ్16 రాకెట్ ప్రయోగానికి సన్నాహాలు చేస్తోంది. ఈ రాకెట్ ద్వారా అమెరికాకు చెందిన నిషార్ ఉపగ్రహాన్ని రోదసిలోకి పంపనుంది. ఇప్పటికే షార్‌లో రెండో ప్రయోగ వేదిక వద్దనున్న వెహికల్ అసెంబ్లీ బిల్డింగ్ (వ్యాబ్‌లో)లో రాకెట్ అనుసంధాన పనులు వేగంగా సాగుతున్నాయి. దీంతో పాటు పీఎస్ఎల్వీ–సీ61, ఎల్‌వీఎం–3–జీ1, ఎల్‌వీఎం 3–ఎం5 రాకెట్ల అనుసంధాన పనులు కూడా జరుగుతున్నాయి. జీఎస్ఎల్వీ–ఎఫ్16 అనుసంధానానికి సంబంధించిన రాకెట్ పరికరాలు కేరళలోని తిరువనంతపురం నుంచి భారీ భద్రత నడుమ రోడ్డు ..2వ పేజీలో

# గుడ్ న్యూస్..!!

## ఆ ఉత్తర్వులు జారీ చేసిన చంద్రబాబు సర్కార్..

- ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడాకారులకు 3 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు మార్గదర్శకాలు
- క్రీడాకారుల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పోర్ట్ కోటాను 2 నుంచి 3 శాతానికి పెంపు
- అభివృద్ధికి పాటుపడుతున్న సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌కు మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి ధన్యవాదాలు
- మొత్తం 65 క్రీడా విభాగాలు ఈ ప్రత్యక్ష నియామకాల్లో భాగస్వామ్యం అవుతాయి
- మంత్రి లోకేశ్ ప్రోత్సాహంతో క్రీడాకారులకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయి
- క్రీడాకారులకు మంచి భవిష్యత్తే తమ ధ్యేయమని, క్రీడల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నాం
- క్రీడల అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి ఉంది : శాప్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు
- క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధి పట్ల సీఎం చంద్రబాబు మరోసారి తన చిత్తశుద్ధిని నిరూపించుకున్నారు
- జీవో జారీ చేయడంపై క్రీడాకారులంతా సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు : రవినాయుడు

2 లో



**క్రీడల అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి ఉందని శాప్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు తెలిపారు. స్పోర్ట్స్ పాలసీలో పొందుపరిచిన స్పోర్ట్స్ కోటాను పెంచుతూ చంద్రబాబు సర్కార్ జీవో జారీ చేయడం శుభపరిణామం అని చెప్పుకొచ్చారు.**

**అమరావతి:** ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడాకారులకు 3 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు మార్గదర్శకాలను జారీ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఏపీ క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. క్రీడాకారుల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పోర్ట్ కోటాను 2 నుంచి 3 శాతానికి పెంచారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. క్రీడాకారుల అభివృద్ధికి నిస్వార్థంగా పాటుపడుతున్న సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌కు మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఉత్తర్వులతో ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలు, పోలీస్, ఎక్సైజ్, అటవీ శాఖలతో సహా యూనిఫార్మ్ సర్వీసుల్లో పోటీ పరీక్షలకు నేరుగా నియామక అవకాశాలు లభించనున్నట్లు వెల్లడించారు. మొత్తం 65 క్రీడా విభాగాలు ఈ ప్రత్యక్ష నియామకాల్లో భాగస్వామ్యం అవుతాయని మంత్రి పేర్కొన్నారు. మంత్రి లోకేశ్ ప్రోత్సాహంతో క్రీడాకారులకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయని అన్నారు. క్రీడాకారులకు మంచి భవిష్యత్తే తమ ధ్యేయమని, క్రీడల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి చెప్పుకొచ్చారు. క్రీడల అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి ఉందని శాప్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు తెలిపారు. స్పోర్ట్స్ పాలసీలో




## గోశాల మాజీ డైరెక్టర్‌పై కచ్చితంగా... చర్యలు తీసుకుంటాం!!

**వైకాపా హయాంలో గోవుల గడ్డిని కూడా తినేశారు**

**గోశాలలోని గోవులను ఒంగోలుకు తరలించి కమీషన్లకు అమ్మేశారు**

- గోశాల మాజీ డైరెక్టర్ హరినాథరెడ్డి అక్రమాలు అన్నీఇన్నీ కావు
- ఆయన బాగోతం బయటపడుతుందని రికార్డులు ఎత్తుకెళ్లారు
- భాజపా నేత సుబ్రమణ్యస్వామికి గోశాలలో అన్యాయాలు కనిపించలేదా?
- వైకాపాపై ఆయన ఎందుకు పిల్ వేయలేదు?
- తితిదే అంటేనే ఒంటికాలిపై లేచే సుబ్రమణ్యస్వామి నిజానిజాలు ఏంటో తెలుసుకోరా?
- గోశాలలో నలుగురు సభ్యులతో కూడిన కమిటీ వేస్తాం...
- వైకాపా చేసిన తప్పును మాపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారు : తితిదే ఛైర్మన్



**తిరుపతి:** వైకాపా హయాంలో గోవుల గడ్డిని కూడా తినేశారని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు మండిపడ్డారు. గోశాలలోని గోవులను ఒంగోలుకు తరలించి కమీషన్లకు అమ్మేశారని ఆరోపించారు. తిరుపతిలో తితిదే గోసంరక్షణశాలను సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు. గోశాల మాజీ డైరెక్టర్ హరినాథరెడ్డి అక్రమాలు అన్నీఇన్నీ కావన్నారు. ఆయన బాగోతం బయటపడుతుందని రికార్డులు ఎత్తుకెళ్లారని విమర్శించారు. "భాజపా నేత సుబ్రమణ్యస్వామికి గోశాలలో అన్యాయాలు కనిపించలేదా? వైకాపాపై ఆయన ఎందుకు పిల్ వేయలేదు? తితిదే అంటేనే ఒంటికాలిపై లేచే సుబ్రమణ్యస్వామి నిజానిజాలు ఏంటో తెలుసుకోరా? గోశాలలో నలుగురు సభ్యులతో కూడిన కమిటీ వేస్తాం. ఇక్కడ ఏం జరుగుతోందన్నది కమిటీ తేలుస్తుంది. వైకాపా చేసిన తప్పును మాపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారు. తప్పు చేసిన వారు తప్పించుకోలేరు. సీఎం చంద్రబాబు దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్తా. తితిదే గోశాల మాజీ డైరెక్టర్ హరినాథరెడ్డిపై కచ్చితంగా చర్యలు ఉంటాయి" అని బీఆర్ నాయుడు తెలిపారు.




**జులై నెల ఆర్జిత సేవా టిక్కెట్లు విడుదల**

**కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి భక్తులకు టీటీడీ శుభవార్త చెప్పింది. జులై నెలకు సంబంధించి ఆర్జిత సేవా టిక్కెట్ల కోటాని విడుదల చేసింది. శనివారం ఉదయం 10 గంటల నుంచే ఆన్‌లైన్ ద్వారా అందుబాటులోకి వచ్చాయి.**

భక్తుల కొంగు బంగారం, కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి భక్తులకు టీటీడీ శుభవార్త చెప్పింది. జులై నెలకు సంబంధించి సుప్రభాతం, అర్చన, అష్టదళ పాదపద్మారాధన ఆర్జిత సేవా టిక్కెట్ల కోటాని విడుదల చేసింది. ఈ ఉదయం( శనివారం) 10 గంటల నుంచే ఆన్‌లైన్ ద్వారా టికెట్లు అందుబాటులోకి వచ్చాయి. సేవలో పాల్గొనాలనుకునేవారు ఆన్‌లైన్ ద్వారా టిక్కెట్లు పొందొచ్చు. ఇక, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవల జులై నెల కోటాను సోమవారం (ఏప్రిల్ 22) ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. వర్చువల్ సేవలు కోటాను అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేయనున్నారు. జులై కోటాకు సంబంధించిన అంగప్రదక్షిణం టోకెన్లు ఏప్రిల్ 23వ తేదీన ఉదయం 10 గంటలకు విడుదల కానున్నాయి. శ్రీవాణి ట్రస్ట్ టికెట్లు ఏప్రిల్ 23వ తేదీ ఉదయం 11 గంటలకు విడుదల కానున్నాయి. వృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఉచిత దర్శనం ఆదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు అందుబాటులోకి రానున్నాయి.

సూర్య



# మే 22న జీఎస్ఎల్వీ-ఎఫ్16 ప్రయోగం

**(మొదటిపేజి తరువాయి)** మార్గాన రెండు ప్రత్యేక వాహనాల్లో శుక్రవారం షార్‌కు తీసుకొచ్చారు. ప్రయోగించే విదేశీ ఉపగ్రహాన్ని కూడా నెలాఖరులో షార్‌కు తీసుకురానున్నారు.

**రెండేళ్లలో కులశేఖరపట్టణం నుంచి ప్రయోగాలు: నారాయణన్..** రాబోయే రెండేళ్లలో కులశేఖరపట్టణం నుంచి రాకెట్ ప్రయోగాలు చేపడతామని ఇస్రో ఛైర్మన్ నారాయణన్ తెలిపారు. తమిళనాడులోని నాగర్‌కోవిల్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... కన్నియాకుమారిలోని సూర్యాస్తమయ ప్రాంతం వద్ద స్పేస్ పార్క్ ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. అందుకు అవసరమైన స్థలాన్ని




రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. కులశేఖర పట్టణంలో 95 శాతం భూమి స్వాధీనం చేసుకున్నామని, రెండేళ్లలోపు ఇక్కడి నుంచి రాకెట్ ప్రయోగం చేపడతామని తెలిపారు. 2025లో ఇస్రో అనేక విజయాలు సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. శ్రీహరికోటలో 42 నెలల్లో మూడవ ల్యాండ్ పాడ్ ఏర్పాటు చేయనున్నామని, అందుకు కేంద్రం రూ.4,000 కోట్లు కేటాయించిందని పేర్కొన్నారు. అమెరికాకు చెందిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ త్వరలోనే భారత్‌కు రానున్నట్లు ప్రకటించారని పేర్కొన్నారు.


# గుడ్ న్యూస్..!!

**(మొదటిపేజి తరువాయి)** పొందుపరిచిన స్పోర్ట్స్ కోటాను 2 నుంచి 3 శాతానికి పెంచుతూ చంద్రబాబు సర్కార్ జీవో జారీ చేయడం శుభపరిణామం అని చెప్పుకొచ్చారు. క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధి పట్ల సీఎం చంద్రబాబు మరోసారి తన చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని కొనియాడారు. జీవో జారీ చేయడంపై క్రీడాకారులంతా సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నట్లు రవినాయుడు పేర్కొన్నారు. క్రీడాకారుల తరుపున సీఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు శాప్ ఛైర్మన్ రవినాయుడు తెలిపారు. కాగా, ఉద్యోగ్యాల్లో స్పోర్ట్ కోటాను 2 నుంచి 3 శాతానికి పెంచాలని సీఎం చంద్రబాబు సర్కార్ గతేడాది నిర్ణయించిన సంగతి తెలిసిందే.

# నిమ్స్ ఆస్పత్రిలో భారీ అగ్ని ప్రమాదం..

### ఎమర్జెన్సీ వార్డులో మంటలు!

**హైదరాబాద్ పంజాగుట్టలోని నిమ్స్ ఆస్పత్రిలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఎమర్జెన్సీ వార్డులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో సిబ్బంది, పేషెంట్స్ భయాందోళనకు గురయ్యారు. వేగంగా మంటలు వ్యాపించడంతో వార్డులలో నుంచి బ సిబ్బంది, పేషెంట్స్ బయటకు పరుగులు తీశారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్ని మాపక సిబ్బంది మంటలు ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు.**



హైదరాబాద్ పంజా గుట్టలోని నిమ్స్ ఆస్పత్రిలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఎమర్జెన్సీ వార్డులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో సిబ్బంది, పేషెంట్స్ భయాందోళనకు గురయ్యారు. వేగంగా మంటలు వ్యాపించడంతో వార్డులలో నుంచి బ సిబ్బంది, పేషెంట్స్ బయటకు పరుగులు తీశారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్ని మాపక సిబ్బంది మంటలు ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే, ఐదో అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగిన ట్లు సిబ్బంది తెలిపారు. పరిసర ప్రాంతాల్లో దట్టంగా పొగ అలుముకుంది. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ప్రాణనష్టం, క్షతగాత్రులకు సంబంధించి ఎలాంటి సమాచారం లేదు. కానీ ఎమర్జెన్సీ వార్డు కావడంతో పేషెంట్స్ ప్రాణభయంతో ఉక్కిరిబిక్కిర య్యారని, పేషెంట్స్ కుటుంబ సభ్యులు ఒక్కసారిగా ఉలిక్కిపడి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపడుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి సమాచారం అందాల్సి ఉంది.

# విజయసాయి రెడ్డి చరిత్ర బయటపెడతా: రాజ్ కసిరెడ్డి

**అమరావతి:** మద్యం కుంభకోణం కేసులో కొన్నాళ్లుగా తనపై అసత్య ప్రచారం జరుగుతోందని రాజ్ కసిరెడ్డి (కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి) అన్నారు. తాను లేనప్పుడు సిట్ అధికారులు ఆఫీసుకు, ఇంటికి వచ్చి నోటీసులు ఇచ్చారన్నారు. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి తనపై చేసిన ఆరోపణలపై త్వరలోనే మీడియా ముందుకు వచ్చి వివరాలు వెల్లడిస్తానని చెప్పారు. ఈ మేరకు ఆయన ఓ ఆడియోను విడుదల చేశారు. “మద్యం స్కామ్‌లో సిట్ రెండుసార్లు నోటీసులు ఇచ్చింది. దీనిపై న్యాయస్థానానికి వెళ్లాను. నిర్ణీత సమయం ఇచ్చి నోటీసులు ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. న్యాయరక్షణ కోసం సుప్రీంకోర్టులో పిటిషన్ వేశాను. సుప్రీంకోర్టు ఉత్తర్వుల కోసం నిరీక్షిస్తున్నాను. మద్యం కుంభకోణంతో నాకు ఎలాంటి సంబంధం లేదు. నాపై విజయసాయిరెడ్డి ఆరోపణలు చేశారు. నా న్యాయపోరాటం పూర్తయిన తర్వాత మీడియాను పిలిపించి.. ఆయన చరిత్ర బయటపెడతా” అని రాజ్ కసిరెడ్డి ఆడియోలో పేర్కొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణకు

# సరికొత్త టెక్నాలజీ..

### త్వరలో అందుబాటులోకి రెస్క్యూ రోబోస్!

**ప్రపంచంలో అందుబాటులోకి వస్తున్న కొత్త టెక్నాలజీలు ఏవైనా తమకు పనికొస్తాయి అనుకుంటే ప్రభుత్వాలు వాటిని త్వరగా తమ రాష్ట్రాలకు తెప్పించుకోవాలని అనుకుంటాయి. ఇలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త టెక్నాలజీతో రూపొందించిన ఫైర్ ఫైటర్ రోబో కిట్లు కలిగిన వాహనాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇది ఏవైనా అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులను కాపాడేందుకు, ప్రమాద స్థాయిని నివారించేందుకు ఉపయోగపడుతుంది.**

అగ్నిప్రమాదాలు నివారించేందుకు తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్ దూకుడు మీద పనిచేస్తుంది. ఈ క్రమంలోనే ప్రమాద సమయాల్లో బాధితులను రక్షించేందుకు, ప్రమాద



స్థాయిని నివారించేందుకు అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించిన ఫైర్ ఫైటర్ రోబో, కిట్లు కలిగిన వాహనాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ ఫైర్ ఫైటర్ రోబో బాధితులను రక్షించడంతో పాటు, ప్రమాద స్థాయిని నివారించేందుకు ఉపయోగపడుతాయి. ఏవైనా అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు ముందుండి పోరాడేది ఫైర్ ఫైటర్స్.. రెస్క్యూ చేస్తున్న సందర్భాల్లో వారు గాయాలపాలవడం, అనారోగ్య సమస్యలు ఎదుర్కోవడం చూస్తుంటాం%ొ% అయితే ఈ ప్రమాదాల నుంచి ఫైర్ ఫైటర్స్ కి ఉపశమనం కలిగించేందుకే ప్రభుత్వం ఫైర్ ఫైటర్ రోబోలను, అన్ని రకాల కిట్లు కలిగిన వాహనాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. తెలంగాణ ప్రభుత్వం ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ కి అనుకున్న నిధులు కేటాయించడంతోనే ఇవన్నీ సాధ్యమయ్యాయి. సుమారు రూ.6కోట్ల నిధులతో ఫ్రాన్స్ నుండి ఫైర్ ఫైటర్ రోబోను వాహనాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఇదే కాకుండా అత్యాధునిక టెక్నికల్ టూల్ కిట్స్ కలిగిన రెస్క్యూ టెండర్ వాహనాన్ని కూడా కొనుగోలు చేసింది. ఈ అదుతానత రెస్క్యూ కిట్లు కలిగిన ప్రమాద సమయాల్లో ఫ్రైర్ ఫైటర్స్‌కు ఇబ్బందులు లేకుండా నివారణ చర్యలు చేపట్టడానికి తోల్పడుతుంది ఫ్రాన్స్‌కు చెందిన షార్క్ రోబోటిక్స్ సంస్థ ఈ ఫైటర్ రోబో (%=న్చీూ్రా=ాజుజు%) మోడల్ ను అభివృద్ధి చేసింది. థర్మల్ ఇమేజింగ్, రిమోట్ ఆపరేషన్ సామర్థ్యాలతో కూడిన ఫైటర్ రోబో 900ళీ%జ, 1000ళీజ% వరకు ఉష్ణోగ్రతలను తట్టుకోగలకు. అంతే కాకుండా తీవ్రమైన పరిస్థితులను కూడా ఇది ఎదుర్కోగలదు. దీని దృఢమైన నిర్మాణం పేలుళ్లు, కూలిపోయే నిర్మాణాల వంటి ప్రదేశాల్లోకి వెళ్లి అక్కడ చిక్కుకున్న వారిని రక్షించేందుకు వీలు కలిగిస్తుంది. ఇది నిమిషానికి 2వేల లీటర్ల నీటి మానిటర్‌ను అందిస్తుంది. ఇది ఫోమ్‌ను కూడా విడుదల చేయగలదు. ఈ ఫైర్ రోబో.. రెండు ఆన్‌బోర్డ్ కెమెరాలను కలిగి ఉంది. వాటిలో ఒకటి థర్మల్ రిమోట్ నావిగేషన్, ఇది అగ్ని హాట్‌స్పాట్‌లను గుర్తించడానికి పనిచేస్తోంది. ఈ రోబోట్ 500 కేజీల లోడ్ సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ఇది అత్యవసర సమయాల్లో భారీ వస్తువులను తరలించడానికి ఉపయోగపడుతుంది. ఈ రోబోట్‌లో అత్యాదునిక బ్యాటరీలు ఏర్పాడు చేయబడ్డాయి. ఇది డౌన్‌టైమ్ లేకుండా ఎక్కువ కాలం పాటు నిరంతరాయంగా పనిచేసేందుకు ఉపయోగపడుతుంది. ఈ రోబోట్ బ్యాటరీలను మార్చడం ద్వారా రోజుల తరబడి పనిచేయగలదు. అయితే రెస్క్యూ టెండర్ వాహనం ఇవ్వాల్టి నుండి అందుబాటులో ఉండగా, ఈ ఫైర్ ఫైటర్ రోబో ఇంకా అందుబాటులోకి రాలేదు. దీన్ని త్వరలో తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్ అందుబాటులోకి తీసుకురానుంది. ఫైర్ ఫైటర్ రోబోకు సంబంధించిన ఆపరేటర్స్ ఇంకా పూర్తి స్థాయిలో శిక్షణ తీసుకోలేదు..ఈ రోబోట్ ఏలా ఆపరేట్ చేయాలో పూర్తి స్థాయిలో శిక్షణ పొందాక దీన్ని అందుబాటులో తీసుకొచ్చేందుకు తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్ ఆలోచిస్తోంది. ఈ ఫైటర్ రోబో అందుబాటులోకి వస్తే ఎక్కువగా హైదరాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ జిల్లాల్లో జరిగే అగ్నిప్రమాద చర్యలకు ఉపయోగించనుంది తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్

# మున్సిపాలిటీల నిధులు దారి మళ్లించారు..!!

ఈ కార్యక్రమం బాధ్యతలు మంత్రి నారాయణకు అప్పగించారు. నెల్లూరులో లాంఛనంగా మంత్రి నారాయణ ప్రారంభించారు. ముందుగా అల్లీపురంలోని డంపింగ్ కేంద్రాన్ని మంత్రి నారాయణ పరిశీలించారు. ఏపీవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని అధికారులకు నారాయణ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.... అన్ని మున్సిపాలిటీల్లో ఈ - వేస్ట్ సేకరణ భారీగా చేయాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యేలు, అన్ని శాఖల అధికారులు, ప్రజల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ - వేస్ట్ సేకరణ నిరంతరం జరిగేలా కలెక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీల్లో ఎలక్ట్రానిక్ వ్యర్థాలపై ర్యాలీ నిర్వాహణ ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలని చెప్పారు. ఈరోజు నిర్వహించే కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు తనకు పంపించాలని ఆదేశాలు జారీ చేశారు. స్వచ్ఛంద్ర - స్వచ్ఛ దివస్ నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యంగా ఉండవద్దని మంత్రి నారాయణ ఆదేశించారు.

**నెల్లూరులో స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ...** నెల్లూరు: నెల్లూరు నగరంలో మంత్రి నారాయణ ఆధ్వర్యంలో శనివారం నాడు స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ తీశారు. వీఆర్సీ కూడలి నుంచి నర్తకి సెంటర్ వరకు ఈ ర్యాలీ సాగింది. ర్యాలీలో నగర ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఈ వేస్ట్‌పై పోరాటం చేయాలని నారాయణ పిలుపుకు విశేష స్పందన వచ్చింది. నర్తకి సెంటర్‌లో ఈ వేస్ట్ సేకరణ వాహనాలను మంత్రి నారాయణ ప్రారంభించారు. విద్యార్థిని, విద్యార్థులు, ప్రజల చేత మంత్రి నారాయణ స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడారు. మనస్సు స్వచ్ఛంగా ఉండి.. ఇళ్లు, పరిసరాలు స్వచ్ఛంగా ఉంటే అదే స్వచ్ఛత అని మంత్రి నారాయణ తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆలోచనలకు అనుగుణంగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వచ్ఛ కార్యక్రమం చేపట్టారని మంత్రి నారాయణ గుర్తుచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విదేశాల్లో ఉండటంతో ఏపీ వ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు స్వచ్ఛ కార్యక్రమంలో పాల్గొంటున్నారని అన్నారు. 2014 నుంచి 2019 వరకు స్వచ్ఛ కార్యక్రమం సరిగానే జరిగిందని తెలిపారు. 2019 నుంచి గత జగన్ ప్రభుత్వం స్వచ్ఛ కార్యక్రమాన్ని వదిలేసిందని అన్నారు. గత ఐదేళ్లు చెత్తపై చెత్త పన్ను వేసిన చెత్త ప్రభుత్వం నడిచిందని ఆరోపించారు. గత జగన్ ప్రభుత్వం 85 లక్షల టన్నుల చెత్త మనకు ఇచ్చి వెళ్లిందని అన్నారు. ముఖ్యమంత్రి ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా రాష్ట్రంలో ఉన్న చెత్త శుభ్రం చేయాలని ఆదేశించారని మంత్రి నారాయణ పేర్కొన్నారు.


### సీఎం చంద్రబాబు నాయుడి 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం

# అత్యంత స్ఫూర్తిదాయకం

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దారి చూపే దార్శనికుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

**సీఎం చంద్రబాబు నాయుడుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్**

**రాజమహేంద్రవరం/ నిడదవోలు ఏప్రిల్ 19సూర్య న్యూస్:** సీఎం చంద్రబాబు నాయుడి 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం అత్యంత స్ఫూర్తిదాయకమని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.నేడు(ఏప్రిల్ 20) సీఎం చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. పదిహేనేళ్లు ముఖ్యమంత్రిగా, ప్రతిపక్షనేతగా పనిచేయడం రాష్ట్ర చరిత్రలో ఎప్పటికీ రికార్డే అని ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన



చంద్రబాబు నాయుడు సాధించిన విజయాల్ని తరచి చూస్తే వాటి వెనుక ఎన్నో త్యాగాలు, అవిశ్రాంత కృషి, క్రమశిక్షణ కనిపిస్తాయి.అవి ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తాయన్నారు.అభివృద్ధిని, సంక్షేమాన్ని సమతూకం చేసుకుంటూ పరిపాలనను పరుగులు పెట్టించారు. పెట్టిస్తూనే ఉన్నారు అని పేర్కొన్నారు. సంక్షోభం నుంచి అవకాశాలు సృష్టించుకోవాలన్నది చంద్రబాబునాయుడు తరచూ చెప్పే మాట.. చెప్పడమే కాదు దాన్ని ఆయన ఆచరణలో చూపించిన గొప్ప వ్యక్తి అన్నారు. అపార పరిపాలనా అనుభవం, దార్శనికత ఉన్న చంద్రబాబు నాయుడు నేతృత్వంలో నవ్యాంధ్ర అభివృద్ధి జరిగి తీరుతుందన్నారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో చంద్రబాబు నాయుడు అనేక ఆటుపోట్లు ఎదుర్కొన్నారు. కిందపడిన ప్రతిసారీ అంతే ఉత్సాహంతో పోరాటం ప్రారంభించి మళ్లీ గెలిచి చూపించారు.అది ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నవ్యాంధ్రలకు ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రజలకు కొత్త తరహా పాలనను పరిచయం చేశారు. శ్రమదానం, ప్రజల వద్దకు పాలన, జన్మభూమి, పచ్చదనం-పరిశుభ్రత, గ్రామీణ మహిళల ఆర్థిక అభ్యున్నతికి డ్వాక్రాసంఘాల ఏర్పాటు, రైతుబజార్ల ఏర్పాటు, వాట్సాప్ గవర్నెన్స్ వంటి అనేక కార్యక్రమాలు చేపట్టారు. ఆయన స్థాపించిన స్వయం సహాయక సంఘాలు గ్రామీణ పేద మహిళల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చాయి. డ్వాక్రా సంఘాల విజయ గాథలు తెలుసుకోవడానికి దేశ, విదేశీ ప్రముఖులు రాష్ట్రాన్ని సందర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో సాధించిన మహిళా ఆర్థిక స్వావలంబన గురించి బ్రిటన్ పార్లమెంటులో ప్రత్యేకంగా ప్రస్తావించారని గుర్తుచేశారు.కీ.శే. ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెబితే వారిలోని ఆత్మవిశ్వాసాన్ని, ప్రతిభా పాటవాల్ని ప్రపంచ దేశాలకు పరిచయం చేసిన నాయకుడిగా చంద్రబాబు చరిత్రలో నిలిచిపోతారని తెలిపారు. గతంలో సీఎం చంద్రబాబు నాయుడు సినిమాటోగ్రఫీకి మంత్రిగా పని చేస్తే అదే శాఖకు తాను ప్రస్తుతం మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించడం సంతోషంగా ఉందన్నారు. సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించి దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలనలో దెబ్బతిన్న వ్యవస్థల్ని గాడిన పెట్టి, రాష్ట్రాన్ని పునర్నిర్మించాల్సిన బృహత్తర బాధ్యత చేపట్టడం, తీవ్ర నిరాశా నిస్పృహల్లో కూరుకుపోయిన యువతకు మళ్లీ భరోసా ఇచ్చి ఉపాధి కల్పనకు బాటలు వేయడం, ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడం, అమరావతి, పోలవరం ప్రాజెక్టులను పూర్తిచేయడం, పెట్టుబడిదారుల్లో మళ్లీ విశ్వాసాన్ని పాదుకొల్పి పరిశ్రమల్ని తేవడం వంటి కీలక బాధ్యతలనుమరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

### లాలాచెరువు లో పలు సమస్యలను దృష్టికి తీసుకువెళ్ళి

# వినతీ పత్రాలను అందజేత

**రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కేతన్ గార్గ్ ని కలిసి ఎమ్మెల్యే బత్తుల బలరాం**

**తూర్పుగోదావరి /రాజానగరం (సిటీ) ఏప్రిల్ 19 సూర్య న్యూస్:** రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కేతన్ గార్గ్ ని రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల





బలరామకృష్ణ కలిశారు.ఈ సందర్భంగా రాజానగరం మండలం లాలాచెరువు గ్రామానికి సంబంధించిన పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్ళి వినతీ పత్రాలను అందజేయడం జరిగింది. లాలాచేరువు హౌసింగ్ బోర్డు కాలనీ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఉన్నప్పటికీ అభివృద్ధిలో వెనుకబడి ఉందని, ఈ గ్రామస్తులు ఇటు మున్సిపాలిటీకి చెందకుండా అటు గ్రామ పంచయతీకి చెందకుండా ఇది వరకటి కాలంలో ఆంగ్లో ఇండియన్స్ లాగా మిగిలిపోయారని ఎమ్మెల్యే బత్తుల తన ఆవేదనను వ్యక్తం చేసారు..కాబట్టి రాజానగరం హౌసింగ్ బోర్డు గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, పాత డ్రైనేజీల మరమత్తులు చేపట్టాలని, కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టాలని, మంచినీటి సమస్య రాకుండా చూడాలని ఎమ్మెల్యే బత్తుల కోరారు.హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ అభివృద్ధి చేయాలని కోరారు. అంబేద్కర్ స్పోర్ట్స్ ఏరియా ప్రధాన బోర్డు సరిగ్గా లేదని దాన్ని మరమ్మతులు చేయించాలని అన్నారు. కమ్యూనిటీ హాల్ లో విద్యుత్ మరియు మంచినీటి సదుపాయం మెరుగుపరచాలని కోరారు.. అలాగే మౌలిక వసతులు మెరుగుపరచాలని కోరారు.. అంబేద్కర్ పార్కులో మొక్కలు నాటి ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని కోరారు. స్పిన్నింగ్ మిల్స్ కాలనీ - 2 లో నిర్మించిన పార్కులో ప్రవేశ రుసుం లేకుండా ప్రజలకు అనుమతించాలని కోరారు. పేదలు, మధ్యతరగతి వాళ్లు, గ్రామీణ ప్రాంతాల వారు ఈ పార్కుకు వస్తుంటారని కాబట్టి వారి దృష్టిలో పెట్టుకుని ఎంట్రీ ఫీజు రద్దు చేయాలని కోరారు. హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న గాంధీ పార్క్ లో ఉన్న స్టేజిని ఇండోర్ షటిల్ కోర్టుగా మార్చాలని, అమృత మెడికల్ కాలేజీ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని కోరారు. లాలాచెరువు గ్రామం నుంచి కొత్తగా హైవేకి కలుపుతూ అప్రోచ్ రోడ్డు నిర్మించాలని దాని వల్ల హౌసింగ్ బోర్డు కాలనీ వాసులకి ఉపయోగకరంగా ఉంటుందని ఆయన కోరారు. లాలా చెరువు గ్రామం మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనమైనా తగిన విధంగా సదుపాయాలు మాత్రం కలగటం లేదని స్థానికులు వాపోతున్నారని ఆయన కమిషనర్ దృష్టికి తెచ్చారు..పట్టణ నిధులతో లాలా చెరువులో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఇటీవల బిసి లోన్స్ కోసం దరఖాస్తు చేయగా లాలాచెరువు గ్రామం మొత్తం మండల పరిషత్ పరిధిలో వెబ్సైట్ లో కనబడలేదని అందువల్ల తక్కువ మందే దరఖాస్తులు చేయగలిగారని భవిష్యత్తులో ఆ సమస్య లేకుండా గ్రామం మొత్తం అంతా కూడా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వెబ్సైట్లో రిఫ్లెక్ట్ అయ్యేలాగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## మండల పరిషత్ కార్యాలయం వద్ద
# స్వచ్ఛాంధ్ర కార్యక్రమం





**ఆత్రేయపురం ఏప్రిల్ 19 సూర్య న్యూస్:** స్వచ్ఛాంధ్ర కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమములో మొదటగా ప్రతిజ్ఞ,వ్యర్థాల సేకరణ తొలగింపు కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 సంకల్పంలో భాగంగా ప్రతి నెలా మూడవ శనివారం నిర్వహిస్తామని వారు తెలిపారు. అనంతరం ప్రతి ఒక్కరు ఊరు పరిశుభ్రతకై ప్రతి ఒక్క కృషి చేసే విధంగా పని చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ గెడ్డం సుధ, మండల పరిషత్ పరిపాలనాధికారి, వి. రామ స్వరూప్, మంత్రిత్వ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలంతా పర్యావరణ పరిరక్షణకు
# కృషి చేయాలి


**జగ్గంపేట ఏప్రిల్ 19 సూర్య న్యూస్:** స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సాధించే లక్ష్యంలో ఎలక్ట్రానిక్ వేస్టేజ్ ను రీసైక్లింగ్ కు ప్రజలు సహకరించాలని జిల్లా పంచాయతీ కార్యాలయ ఏవో ఎన్ సుబ్బారావు పిలుపునిచ్చారు.




ప్రతినెల మూడో శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో జగ్గంపేటలో జగ్గంపేట పంచాయతీ అధికారి జి. శివ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పంచాయతీ కార్యాలయ ఏవో ఎన్ సుబ్బారావు, జగ్గంపేట ఎంపీడీవో చంద్రశేఖర్, తాసిల్దార్ జేవియర్ రమేష్, ఈవో పి ఆర్ డి భాస్కరరావు, ఏ పి ఎం ప్రశాంతి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జగ్గంపేటలోని తాసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, పోలీస్ స్టేషన్,ఇతర మండల కార్యాలయాల వద్దకు వెళ్లి ఈ వెస్టేజ్ ను సేకరించారు. పలుచోట్ల డీప్ క్లీనింగ్ నిర్వహించారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞను, జగ్గంపేట మెయిన్ రోడ్డు పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వేస్టేజ్ డిస్పోసల్ తమ బాధ్యతగా స్వీకరించి ప్రజల ఆరోగ్యం పర్యావరణానికి కృషి చేయాలని కోరారు. ఈ వేస్టేజ్ కు వల్ల ఆరోగ్యం, పర్యావరణానికి కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు,గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు,

## ట్రాన్స్‌కోలో జరిగిన...
# నియామకాలలో అవినీతి


**చౌడేపల్లి ఏప్రిల్ 19 సూర్య న్యూస్ :** విద్యుత్ శాఖ లో కాంట్రాక్టు ప్రతిపాదన ద్వారా చేపట్టిన నియామకాలలో ఆర్. ఓ. ఆర్ రూల్ ఆఫ్ రిజర్వేషన్,అన్ని ప్రభుత్వ



కార్యాలయాలలో శాశ్వత, తాత్కాలిక, కాంట్రాక్టు ప్రతి పాదికముగా ఏవైనా నియామకాలు చేపట్టవలసినపుడు రైట్ ఆఫ్ రిజర్వేషన్ ను అమలు చేయాల్సిన అవసరం ఉందని, ఎందుకంటే సూపరింటెండెంట్ ఇంజనీరు వారు, ఓ అండ్ యం సర్కిల్, విశాఖపట్నం వారు గతం లో చేపట్టిన నియామకాలలో ప్రభుత్వ నిబంధనలను, రైట్ ఆఫ్ రిజర్వేషన్ ను అమలు చేయకుండా తన ఇష్టానుసారం వ్యక్తిగతంగా,ఎన్నికల నియమావళి అమలులో ఉండగా నియామకాలు చేపట్టడం జరిగింది.దానికి సంబందించిన వివరాలు సమాచార హక్కు చట్టం ద్వారా అడిగగా సరైన సమాచారం ఇవ్వలేదు..అంతే కాకుండా సూపరింటెండెంట్ ఇంజనీరు ఓ %ద% యం సర్కిల్,విశాఖపట్నం వారుచేపట్టిన నియామాలలో ఆర్. ఓ. ఆర్ పాటించలేదు.సదరు నియామకాలకు సంబందించిన మెమో నెంబర్ యస్. ఈ/ఓ అండ్ యం/వి.యస్.పి/టెక్/టి1/యఫ్73/డి. నెంబర్:507/25 తేది:04.03.2025 కావున వెంటనే సంబందిత అధికారులు ఈనియామకాల పై గతం లో కూడా విజిలెన్స్ సమగ్రంగా జరిగిన దాఖలాలు లేవు కాబట్టి ఏసిబి,సిఐడి విచారణ చేసి,రాజ్యాంగ ఉల్లంగణ చేసిన, తమ విధి నిర్వహణ లో చట్ట వ్యతిరేక విధానాలకు పాల్పడిన వారిపై తక్షణమే శాఖాపరమైన చర్యలు, చట్ట పరమైన తీసుకొని,నిజానిజాలను బహిర్గతం చేసి ప్రజలముందుకు తీసుకొని వచ్చి రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశాలు ఇస్తూ, గతం లో నిబంధనలకు విరుద్ధంగా జరిగిన పోస్టులను రద్దు పరచి, తిరిగి ఆర్.ఓ.ఆర్ ప్రకారం నియామకాలు చేపట్టడానికి ఆదేశాలు జారీ చేయగలరని సంటర్ షర్ ఆక్ట్స్ అండ్ రైట్స్ డెవలప్మెంట్ సొసైటి వ్యవస్థాపకులు ఉత్తరాది హరిప్రసాద్ నేడు చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆఫ్ ట్రాన్స్కో వారికి. విజిలెన్స్ వారికి పిర్యాదు చేశారు.

## శుద్ధ జల వాటర్ ప్లాంట్ కూలర్ వితరణ

**హిందూపురం ఏప్రిల్ 19 సూర్య న్యూస్** హిందూపురం రోటరీ క్లబ్ వారి సౌజన్యం తో రోటరీ సభ్యులు బద్రీనాథ్ దాతృత్వం తో సుమారు లక్ష రూపాయలతో హిందూపురం




మునిసిపల్ కార్యాల యం ఆవర్ణం లో ప్రజ ల సౌకర్యార్థం వేసవి కాలంలో స్వచ్ఛమైన, చల్లటి త్రాగు నీరు అందించుటకు కూలర్ ఏర్పాటు చేయడం జరిగింది. పూర్వం దాత బద్రీనాథ్ మూడు కూ లర్లు ఏర్పాటు చేశారు. శనివారం నాలుగవ కూలర్ ను మున్సిపల్ చైర్మన్ చైర్మన్ డి.ఇ. రమేష్,మునిసిపల్ కమీషనర్ సంగం శ్రీవాసులు గార్లచే ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు నాగరాజ్ రెడ్డి, కార్యదర్శి శ్రీనివాసులు సాఫ్ట్వేర్ ఇంజనీర్,శ్రీధర్ గౌడ్,ఆడిటర్ వరదరాజులు, కళ్యాణ్, ఓబుళకొండయ్య, గిరిధర్, వెంకటేష్ బాబు, కౌన్సిలర్ అయుబ్, బీసీ సెల్ అధ్యక్షులు దుర్గా నవీన్, మహిళా సభ్యులు విద్య,తులాజా బాయి,భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య లౌకిక దేశంలో మతాలను రెచ్చగొట్టవద్దు

## సోషల్ జస్టిస్ ఫర్ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్

**నెల్లూరు ఏప్రిల్ 19 సూర్య న్యూస్** భారతదేశం ఒక గొప్ప ప్రజాస్వామిక లౌకిక దేశమని వాటిని మతాలు రెచ్చగొట్టవద్దని సోషల్ జస్టిస్ ఫర్ ఇంటర్నేషనల్ సివిల్ అండ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ దాసరి క్రాంతి అన్నారు... శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఆయన మాట్లాడుతూ మన భారతదేశము ఒక గొప్ప ప్రజాస్వామ్యం కలిగిన లౌకిక దేశం అన్నారు. ఇక్కడ ప్రతి ఒక్కరికి హక్కు విషయంలో సమానత్వం ఉందన్నారు. కానీ మన భారత దేశంలో కొంత మంది చేసే మతపరమైన గొడవలు వలన ఆర్టికల్ 25 26 27 28న రాజ్యాంగ హక్కులకు పూర్తిగా భంగం కలిగిస్తున్నారు. మా దేశంలో సమానత్వం అనేది అందరికీ సమానంగా వర్తించటం లేదని, కనుక ప్రస్తుతం మన భారతదేశంలో జరుగుతున్నా ఉద్దేశపూర్వకమైన




మతకలహాలను హత్యలు, హత్యాచారాలు దాడులను అరికట్టే దృశ్య కొంతమంది అనగా మతాలను అడ్డం పెట్టుకొని బహిరంగ సభల్లో అలాగే సోషల్ మీడియాలో దుష్ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఇతర మతాలపై దాడులను హత్యలు యుద్ధము చేసి ఈ దేశంలో మన మతాలు మాత్రమే ఉండేలా చేయాల్సింది అను నినాదాలు చేస్తూ, ఇతర మతాల మనోభావాలు దెబ్బతీసేలా సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర మతాలపై హింసకు కారణమైన వ్యక్తులను అలాగే వారిని ప్రోత్సహిస్తున్న ఉగ్రవాద సంస్థలను బిఎన్ఎస్ 196 197 సెక్షన్ పై కేసు నమోదు చేసి దేశంలోనే శాంతి భద్రతలకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని దోషులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని వారు తెలిపారు.

# చిలకపాటి చిలక పలుకులు

## చిలకపాటి నీ రఫాడించిన బోగోలు మండల కన్వీనర్

**నెల్లూరు ఏప్రిల్ 19 సూర్య న్యూస్** చిలకపాటి చిలక పలుకులు పలికుతున్నారు అని బోగోల మండల వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు అన్నారు.



చిలకపాటి అవినీతి ఆరోపణలు ఆధారాలతో సహా శనివారం స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాల యంలో పత్రిక విలేకరులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కావలి పట్టణంలో ఇటీవల జరిగిన 126 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురి అయినదని కావలి మాజీ శాసనసభలు మీద వచ్చిన ఆరోపణకు ఆయన స్థానిక జర్నలిస్టుల నందు పత్రికా విలేకరు సమావేశం నిర్వహించి ,దమ్ముంటే 125 ఎకరాలు ఆక్రమణ చేసినట్టు నిరూపించాలని సవాల్ చేసిన సంగతి తెలిసిందే ఈ సవాలుకు అనుగుణంగా బోగోలు మండల కన్వీనర్ అదే రోజు సాయంత్రం పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. అయితే సమావేశంలో మాట్లాడిన అంశాలపై దృష్టి పెట్టకుండా వ్యక్తిగత ఆరోపణలు చేస్తూ చిలకపాటి అలియాస్ ముంతాల వెంకయ్య టిడిపి కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడి భాష పై నేడు వైఎస్ఆర్సిపి శ్రేణులు మండిపడ్డారు... అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పలేక వ్యక్తిగత దూషణలకు పాలు పడడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. ఎటు గాలి కొడితే అటు తిరిగే మనస్తత్వం చులకపాటిదని అన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వానికి కొమ్ము కాయడం అలాగే ఆ ప్రభుత్వంలో చేరి వేరే పార్టీల నాయకులను దూషించడం తను సొమ్ము చేసుకోవడం ఇవన్నీ చిలకపాటికి అలవాటేనంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల బోగోలు మండలం జగనన్న లేఔట్ కి సంబంధించి తను ఆక్రమణ చేసినట్టు నిరూపిస్తే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటాను అని సవాల్ విసిరారు బోగోలు మండలం కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు పార్టీలు శాశ్వతం కాదని అధికారం కూడా శాశ్వతం కాదని ప్రజలుకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలను మన్ననలు పొందాలే తప్ప.. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి తొత్తులుగా మారి తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలని హితవు పలికారు.

# ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ..!

## మున్సిపల్ కమిషనర్ డి. వేణుబాబు

**మాచర్ల ఏప్రిల్ 19 సూర్య న్యూస్ :** మాచర్ల పురపాలక సంఘం నందు "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర" "ఈ చెక్" కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ డి. వేణుబాబు ఆధ్వర్యంలో




ఘనంగా నిర్వహించారు. ఆ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ పోలూరి. నరసింహారావు మరియు గుంటూరు ప్రాంతీయ పురపరి పాలన డైరెక్టర్ ఎస్. హరికృష్ణ పాల్గొని, శనివారం నాడు 31వ వార్డుల నుండి సచివాలయ శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీస్ మరియు మెప్మా ఆర్పీల ద్వారా వార్డు ప్రజల వద్ద నుండి ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి, ఎలక్ట్రానిక్ వేస్ట్ కలెక్షన్ వెహికల్ ద్వారా పురపాలక సంఘం కార్యాలయం నందు ఏర్పాటు చేయబడిన ఎలక్ట్రానిక్ వేస్ట్ కలెక్షన్స్ సెంటర్లకు తరలించారు. ఆ వార్డు నుండి మొత్తం 650 కిలోల ఎలక్ట్రానిక్ వేస్ట్ ను సేకరించామని తెలిపారు. అదేవిధంగా శ్రీనివాస్ మహల్ నుండి బస్టాండ్ వరకు మొబైల్ "ఈ - వ్యర్థాల సేకరణ" వాహనం ద్వారా "ఈ - వ్యర్థాల సేకరణ" ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో అన్ని వార్డుల పారిశుద్ధ్య కార్యదర్శులు మరియు ప్రజారోగ్య విభాగం సిబ్బంది, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమా, కరుణా,శాంతి మార్గమే క్రీస్తు ఆశయం..!

## శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మనందరెడ్డి

**మాచర్ల ఏప్రిల్ 19 సూర్య న్యూస్ :** ప్రేమా, కరుణా,శాంతియుత మార్గాలలో మానవాళిని నడిపించేందుకే క్రీస్తు జన్మించారని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మనందరెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక లూథరన్ చర్చ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "రన్ ఫర్ జీసస్" ర్యాలీలో




పాల్గొని, మాట్లాడారు. సమాజంలో శాంతి నెలకొల్పినప్పుడే ప్రాంతాలు అభివృద్ధిని సాధిస్తాయని ఎమ్మెల్యే చెప్పారు. క్రీస్తు బోధనలు ఆచరణీయమని, బైబిల్ లోని ఒక అధ్యాయాన్ని ఈ సందర్భంగా చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో లూథరన్ చర్చ్ సంఘ కాపరులు, పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృద్ధాప్యంలో ప్రశాంత...
# జీవనం గడపాలి

-అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ


**హిందూపురం ఏప్రిల్ 19 సూర్య న్యూస్ :** వృద్ధాప్యంలో ఎలాంటి మానసిక ఆందోళనలకు గురికాకుండా ప్రశాంత జీవనం గడపాలని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ సూచించారు.




శనివారం పట్టణ పరిధిలోని కొట్నూరు వద్ద ఉన్న నిర్మలా, వృద్ధాశ్రమం, శ్రీనివాస థియేటర్ సమీపంలో ఉన్న వెంకటేశ్వర వృద్ధాశ్రమం, పరిగి మండల పరిధిలోని ప్రశాంతి నిలయంలో న్యాయ విజ్ఞాన సదస్సులు జరిగాయి. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ, మనిషి జీవితంలో వృద్ధాప్యం చాలా విలువైందన్నారు. ప్రశాంత జీవనం గడిపేందుకు ఈ దశ దోహదపడుతుందని తెలిపారు. ముఖ్యంగా మానసిక ఆందోళనలకు గురికాకుండా ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకుంటూ జీవనం సాగించాలన్నారు. ప్రభుత్వాల ద్వారా అంది పెన్షన్ దుర్వినియోగం చేయకుండా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని భద్రపరచుకోవాలన్నారు. అన్ని అర్హతలు ఉండి, సరైన రికార్డులు ఉన్న వారికి పెన్షన్లు అందకపోతే వివరాలను తెలియజేస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయించేందుకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదే విధంగా నిర్మలా వృద్ధాశ్రమంలో ఆరోగ్యంపై సూచనలు చేస్తూ స్థానికంగానే వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించేలా సంబంధిత అధికారులతో చర్చించనున్నట్లు న్యాయమూర్తి తెలిపారు. వన్ టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు మాట్లాడుతూ, వృద్ధాప్యంలో ఆరోగ్యం పై జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా సాధ్యమైనంత మేరకు యోగా చేయాలని సూచించారు. తద్వారా మానసిక ఆందోళనలకు దూరంగా ఉండటంతో పాటు ప్రశాంత జీవనం సాగించవచ్చని తెలిపారు. వృద్ధాశ్రమంలో వృద్ధుల కోసం అవసరమైన చర్యలు తీసుకునేందుకు తన వంతు కృషి చేస్తానని సీఐ తెలిపారు. ఆయా వృద్ధాశ్రమంలో అదనపు జిల్లా జడ్జి సొంత నిధులతో వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ న్యాయవాది శ్రీనివాసరెడ్డి, న్యాయవాది సంతోషి కుమారి, ఆయా వృద్ధాశ్రమాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్ నిర్మాణానికి...
# శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు ఏప్రిల్ 19 సూర్య న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురంలో రూ. 3 కోట్ల వ్యయంతో 16 లక్షల లీటర్ల కెపాసిటీ గల వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శనివారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భూమిపూజ చేశారు. ముందుగా శివలింగాపురంలో ప్రతిష్టించిన శ్రీశ్రీశ్రీ వైకుంఠ సీతారామ చంద్రస్వామి దేవాలయములో కొలువై ఉన్న శ్రీ సీతారాముల స్వామివారిని ఎమ్మెల్యే పాయం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు బాలాజీ శర్మ దంపతులు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలో శ్రీ సీతారాముల స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం శివలింగాపురంలో 16 లక్షల లీటర్ల కెపాసిటీ గల వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. వాటర్ ట్యాంక్ నిర్మాణ ప్రాంగణాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివలింగాపురంలో 16 లక్షల లీటర్ల కెపాసిటీ గల వాటర్ ట్యాంక్ నిర్మించుకోవడం చాలా సంతోషకరమన్నారు. ఎన్నో యేండ్లుగా త్రాగు నీటి సమస్యలతో పట్టణ ప్రజలు





ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొద్ది నెలల్లో మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ఏరియాల ప్రజలకు నీటి బాధలు తొలిగి పోతాయన్నారు. ప్రతి కుటుంబానికి త్రాగునీరు అందిస్తామన్నారు. వాటర్ ట్యాంక్ నిర్మాణంలో నాణ్యత లోపం లేకుండా త్వరతిగతిన పూర్తిచేసి ప్రజలకు త్రాగు నీరు అందుబాటులోకి తేవాలని సంబం ధించిన అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచిం చారు. మున్సిపాలిటీ అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్, పట్టణ అధ్యక్షులు శివ సైదులు, మండల నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
ఆదివారం 20 ఏప్రిల్, 2025

# నూజివీడు సీడ్స్ ఎన్‌పి 8912
# సన్న రకం అధిక దిగబడి

**నూజివీడు సీడ్స్ హైబ్రిడ్ వరి రకాలపై అవగాహన**

**నూజివీడు సీడ్స్ కంపెనీ ప్రతినిధి నాగయ్య**

**సూర్యాపేట ఏప్రిల్ 19సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో నూజివీడు సీడ్స్ వారి అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. వరిసాగులో నాణ్యమైన విత్తనాలు ఎంచుకొని అధిక దిగుబడులు పొందవచ్చు అని నూజివీడు సీడ్స్ కంపెనీ ప్రతినిధి నాగయ్య అన్నారు.మండల కేంద్రంలోని అనాజిపురంలోని రైతు లక్కపాక దేవయ్య సాగు చేసిన నూజివీడు సీడ్స్ వారి ఎన్ పి 8912 సన్న రకం పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా వరి వంగడాలతో పాటు





నూజివీడు సీడ్స్ వారి అందించే హైబ్రిడ్ వరి రకాలపై అవగాహన కల్పించారు.రైతులు అధిక దిగుబడి రకాలలో అడిగిన సందేశాలకు సమాధానం అందించారు.ఈ కార్యక్రమంలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.కంపెనీ ప్రతినిధులు.ఎండిఓస్ బి వీరబాబు,సిహెచ్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణకే కార్డెన్‌సర్చ్

**సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి..హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి**

**ప్రజలందరూ ఐక్యమత్యంగా జీవించాలి:సీఐ శ్రీనివాసులు రెడ్డి**

**మహానంది ఏప్రిల్ 19 సూర్య న్యూస్** శాంతిభద్రతల పరిరక్షణకే కార్డెన్‌సర్చ్ నిర్వహిస్తున్నామని నంద్యాల రూరల్ సిఐ శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. శనివారం మహానంది మండలం గోపవరం గ్రామంలో మహానంది ఎస్ ఐ ఎన్ .రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్డెన్‌సర్చ్ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా పలు అనుమానితుల ఇళ్లల్లో, షాపులలో సోదాలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో సైబర్ నేరాలపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతినిమిషం సెల్ ఫోన్ లేనిది ఏ పని చేయలేకపోతున్నారని తెలిపారు. బ్యాంక్ ఖాతా, పాన్ కార్డ్, ఆధార్ కార్డు, పెన్షనుకు సెల్ నంబర్ అవసరంగా మారిందన్నారు. దాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు ప్రజలకు ఏదో ఒక ఆశ చూపి సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు.ప్రజలందరూ పూర్తి అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఎటిఎం ఫిన్ నంబర్, సివివి నంబరు, బ్యాంకు ఖాతా వివరాలు అడితే చెప్పరాదని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే 1930 కి కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు అవగాహన కలిగించారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని,వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ఉంటే తలకు ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని చెప్పారు. రోడ్డు ప్రమాదాలు వలన మరణించే వారిలో ఎక్కువగా తలకు గాయాలై మరణించడం జరుగుతుందని, దానిని నివారించాలంటే తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ వాహనం నడిపేటప్పుడు విధిగా హెల్మెట్ ధరించాలన్నారు. గ్రామాల్లో ప్రజలందరూ ఐక్యమత్యంతో, ప్రశాంత వాతావరణంలో జీవించాలనీ, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏదైనా సమస్య ఉంటే పోలీసుల దృష్టికి తెచ్చి, సమస్య పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బండి ఆత్మకూరు ఎస్సై జగన్మోహన్, గోస్పాడు ఎస్సై వెంకటప్రసాద్, మహానంది పోలీస్ సిబ్బంది శేషు, రజాక్, మురళి, తదితరులు పాల్గొన్నారు.



# స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం

**చింతలపూడి ఏప్రిల్ 19సూర్య న్యూస్** నియోజకవర్గ శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ ఆదేశాల మేరకు స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం చింతలపూడి నగర పంచాయతీ కమిషనర్ రాంబాబు ఆధ్వర్యంలో జరిగింది.ప్రజలు మరియు కూటమి నాయకుల సహకారంతో నగర పంచాయతీ కార్యాలయం నుండి గురుభట్లగూడెం సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.రోడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ,కాచి, చల్లార్చిన నీటిని తాగాలని, దోమలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కూటమి నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో చింతలపూడి నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి బోడా నాగభూషణం,మాజీ సర్పంచ్ చిట్లూరి ధర్మరాజు, ఐటీడిపి చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడా అనీష్ కుమార్,జిల్లా రైతు కార్యదర్శి కొత్తపూడి శేషగిరిరావు, నాయకులు మన్యం సత్తిబాబు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# బ్రాహ్మణ దొడ్డిలో రీ సర్వేపై అవగాహన ర్యాలీ

**సి.బెళగల్ ఏప్రిల్ 19 సూర్య న్యూస్** మండలంలోని బ్రాహ్మణ దొడ్డి గ్రామంలో మండల ఎమ్మార్వో పురుషోత్తముడు ఆధ్వర్యంలో రీ సర్వేపై రెవెన్యూ సిబ్బందితో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎమ్మార్వో పురుషోత్తముడు మాట్లాడుతూ బ్రాహ్మణ దొడ్డి గ్రామంలో గల రెవెన్యూ పరిధిలో మొత్తం 7522 ఎకరాల, 73 సెంట్ల వ్యవసాయ భూమి ఉందని ఈ భూమిని ప్రభుత్వ ఆదేశాల మేరకు రీ సర్వే చేయుటకు మండలంలో గల వీఆర్వోలను, సర్వేర్లను వీఆర్ఏలను నాలుగు టీంలుగా విభజించామని, ఒక టీం లో ఒక విఆర్ఓ ఇద్దరు సర్వేర్లు ఒక విఆర్ఏ ఉంటారని తెలిపారు. సర్వే జరిగే సమయంలో రైతులకు ముందుగానే నోటీస్ లిచ్చి తెలియజేస్తారని రీ సర్వే సమయంలో ప్రతి రైతులు వారి పొలం దగ్గర అందుబాటులో ఉండాలని రైతులకు సూచించారు. ఈ అవగాహన ర్యాలీలో మండల సర్వేయర్ నాగభూషణం, రీసర్వే డిటి వెంకటేశ్వర్లు, వీఆర్వోలు మంజీరా, అక్బర్, శ్రీనివాసులు, తిమ్మన్న, విలేజ్ సర్వేయర్లు రాజశేఖర్ నరసింహ, ఆరోని, రాజేష్ వరలక్ష్మి, పంచాయతి సెక్రటరీ జనార్దన్ రెడ్డి, తలార్లు తదితరులు పాల్గొన్నారు.



# వక్ఫ్ బోర్డ్ బిల్లును వెంటనే రద్దు చేయాలి

**ముస్లిం మైనార్టీ జేఏసీ ఆధ్వర్యంలో ర్యాలీ ...మెజారిటీ ప్రజాసంఘాల అభిప్రాయాన్ని పరిగణించాలి ..ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేవల్ స్వామిదాస్**

**రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 19 సూర్య న్యూస్ :** వక్ఫ్ బోర్డ్ బిల్లును వెంటనే పార్లమెంటులో రద్దు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేవల్ స్వామిదాస్ మాదిగ డిమాండ్ చేశారు.శనివారం అనంతపురం జిల్లా,గుంతకల్ పట్టణం నందు వక్ఫ్ బోర్డు బిల్లును వ్యతిరేకిస్తూ , పార్లమెంట్లో తీసుకొచ్చిన చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ముస్లిం మైనారిటీస్ జేఏసీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి మద్దతుగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్ ,మరియు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ్ భూపాల్ , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్ మాజీ శాసనసభ్యులు శ్రీ వై వెంకటరామిరెడ్డి ,సంచార జాతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వై శ్రీనివాసులు,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేవల్ స్వామి దాస్ మాదిగ , హాజరై మాట్లాడుతూబీ వక్ఫ్ బోర్డు బిల్లును ఉపసంహరించుకోవాలని, ముస్లిం మైనార్టీ ఆస్తులను కాపాడాలని, మెజార్టీ ప్రజల అభిప్రాయాన్ని పరిశీలించాలని , ఆమోదించిన బిల్లును రద్దు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు కూడు గూడు అందించలేని, ప్రభుత్వాలు ఇలాంటి చట్టాలపై ఉన్న శ్రద్ధ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో విఫలమవుతున్నాయని, ప్రజల మనోభావాలను ముస్లిం మనోభావాలను దెబ్బతీసే విధంగా చట్టాలను తీసుకురావడం దుర్మార్గమని, వక్ఫ్ బోర్డు బిల్లును ఉపసంహరించుకోవాలని , ప్రజలకు సుపరిపాలన అందించాలని, వెంటనే వక్ఫ్ బోర్డు బిల్లును రద్దుచేసి , రాజ్యాంగబద్ధంగా ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పరిపాలనందించాలని కేంద్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. గుంతకల్ పట్టణంలో ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గుంతకల్ ఇంచార్జ్ ప్రభాకర్ , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్ బాసిత్, సిబిఐ నాయకులు మహ్మద్ రఫీ నూర్ నిజామీ ఫ్లయింగ్ మాబు అన్సర్ యూసుఫ్ జెసి కన్వీనర్ సద్దాం సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు భజంత్రీ శ్రీనివాసులు , మారుతి ప్రసాద్, సిపిఐ నాయకులు వీరభద్ర స్వామి, మహేష్ గోపీనాథ్, వైసిపి మున్సిపల్ వైస్ చైర్మన్ నైరుతి , వైస్ చైర్మన్ మైమున్నీ , కాంగ్రెస్ నాయకులు యూసుఫ్ భాష ముస్లిం నాయకులు మహిళలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





సైబర్ నేరాల పట్ల అవగాహనతో...

# అప్రమత్తంగా ఉండాలి-ఎస్సై ఎస్ లక్ష్మి కాంతం


**పోలీసులు పేరు చెప్పి డబ్బులు అడిగితే ఎవరూ స్పందించవద్దు -ఎస్సై లక్ష్మి కాంతం**

**ప్రత్తిపాడు ఏప్రిల్ 19 సూర్య న్యూస్:** పోలీసులు పేరు చెప్పి ఫోన్ పే లేదా ఇతర డిజిటల్ యాప్స్ ద్వారా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ప్రత్తిపాడు ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మీకాంతం మాట్లాడుతూ పోలీసులమని మాయమాటలు చెప్పి డబ్బులు వసూలు చేసే సైబర్ నేరగాళ్ల ఉచ్చులో మండల ప్రజలు ఎవరూ పడొద్దని విజ్ఞప్తి చేశారు.అక్రమార్జనే ధ్యేయంగా ఈజీ మనీకి అలవాటు పడిపోయి ఎస్సై గారు హాస్పిటల్లో ఉన్నారని,హెడ్ కానిస్టేబుల్ కి యాక్సిడెంట్ అయ్యిందని లేదా మా కానిస్టేబుల్ ఆపదలో ఉన్నారంటూ రకరకాల కారణాలతో మిమ్మల్ని ఫోన్ పే చేయమన్నారని స్టేషన్ సిబ్బంది మాట్లాడుతున్నారంటూ ఎవరైనా ఫోన్ చేసి మిమ్మల్ని డబ్బులు అడిగితే వెంటనే దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ వారిని సంప్రదించాలని,1930 లేదా 112కి ఫోన్ చేసి ఆన్లైన్ ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.పోలీసులు ఎట్టి పరిస్థితుల్లోనే డబ్బులు కావాలని ఫోన్ పే చేయండని ఎవరని అడగరని,నకిలీ కాల్స్ చేసే వారి భరతం పట్టాలంటే ప్రజల సహకారం కూడా ఉండాలని,ఇటువంటి సైబర్ నేరాల పట్ల అవగాహనతో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు తెలియజేశారు.



# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు

**మణుగూరు ఏప్రిల్ 19 సూర్య న్యూస్:** మండల పరిధిలోని వలస ఆదివాసీ రేగులగండి గ్రామంలో శనివారం మణుగూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యుల చేత





హెల్త్ క్యాంపు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా లీగల్ సెల్ సర్వీసెస్ చైర్మన్ కంబపు సూరిరెడ్డి పాల్గొని డాక్టర్ల చేత మెడికల్ చెకప్ చేయించుకున్న రోగులకు ఉచితంగా మెడిసిన్ అందించారు. వైద్యులు గ్రామ ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందచేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు బద్ధం శ్రీనివాసరెడ్డి, చిర్ర రవికుమార్, సర్వేశ్వరరావు, పోశం భాస్కర్, పద్మావతి, సరస్వతి, నగేష్ కుమార్, రమేష్, గురు కృష్ణ, వెంకటరత్నం ఆర్ఎంపి సుభాని, కోర్టు సిబ్బంది, ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్లు, ఏఎన్ఎమ్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేటలో స్వచ్ఛ ఆంధ్రా

**జగ్గయ్యపేట ఏప్రిల్19 సూర్య న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ కార్యక్రమం లో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో చెత్త,చెదారంను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు.అనంతరం సిబ్బందిచే ఎన్టీఆర్ సర్కిల్ లొ స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన చుట్టూ పరిసరాలు శుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యకర సమాజం ఏర్పడుతుందని మునిసిపల్ సిబ్బంది వచ్చినప్పుడు తడి చెత్త పొడి చెత్త వేరుగా ఉంచి ఇవ్వాలని చెత్త ద్వారా సంపద కేంద్రాలు ఏర్పాటు చేసి కరెంటు ఉత్పత్తి అయ్యే ఏర్పాట్లు ఉన్నాయని ప్రజలంతా సహకరించాలని కోరారు.నెలలో ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ, స్వచ్ఛ దివస్ కార్యక్రమం ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ రామ్మోహనరావు,చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర సచివాలయాల సిబ్బంది ,మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



# పరిసరాలను శుభ్రంగా ఉంచుకుందాం

**మహానంది ఏప్రిల్ 19 సూర్య న్యూస్:** ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని మహానంది మండల తాసిల్దార్ రమాదేవి, ఎంపీడీవో మహమ్మద్ దౌల పేర్కొన్నారు. శనివారం మహానంది మండలం కేంద్రంలోని ఏం తిమ్మాపురం గ్రామంలో సచివాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి భాస్కర్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్య క్రమం నిర్వహిం చారు. ముందుగా పరిసరాల పరిశుభ్రత పై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇళ్లలోని, షాపుల్లోని చెత్తను ఎక్కడ పడితే అక్కడ వెయ్యవద్దన్నారు. పంచాయతీ వారు కేటాయించిన వాహనం వచ్చినప్పుడు ఇళ్లలోని చెత్తను ఆ వాహనంలోనే వెయ్యాలన్నారు. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యకరంగా ఉంటామని తెలిపారు.అనంతరం నంద్యాల-గిద్దలూరు జాతీయ రహదారిపై , చెత్తాచెదారాన్ని తొలగించి రోడ్లను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు గంగరపు ఉమామహేశ్వర్ రెడ్డి, రవి స్వామి, నాగేశ్వరావు, సచివాలయ సిబ్బంది లింగమయ్య, మల్లికార్జున, వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్లు లక్ష్మీనారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.






# జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**జగ్గయ్యపేట ఏప్రిల్ 19 సూర్య న్యూస్ :** జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్దన్ ఆధ్వర్యంలో శనివారం జగ్గయ్యపేట పట్టణం బలుసుపాడు రోడ్ లో ఉన్న డాక్టర్ బిఆర్అంబేద్కర్ గురుకులం బాలికల పాఠశాలలో ఉచిత నేత్ర వైద్య శిబిరం జరిగింది.ఈ శిబిరంలో డెంటల్, జనరల్ మెడిసిన్ ద్వారా నేత్ర పరీక్షలు, రక్త పరీక్షలు, 468 మంది బాలికలకు నిర్వహించి ఉచితంగా మందులు ఇచ్చారు., దంత పరీక్షలు చేసి మౌత్ పేస్టులు అందించారు.కంటి లోపం ఉన్నవారికి కళ్ళజోళ్ళు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరం ప్రారంభ సభలో జయప్రద ఫౌండేషన్ చైర్మన్ మాట్లాడుతూ పిల్లలలో ఉన్న పోషక లోపములు గుర్తించి వారికి తగిన మందులు డాక్టర్ల సూచన మేరకు కళ్ళజోళ్ళు ఫౌండేషన్ ద్వారా అందజేస్తున్నామని తెలిపారు.ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా గురుకుల పాఠశాలలో చదువుతున్న బాలికలు ఉన్నారని మంచి ర్యాంకులు సాధించాలంటే మంచి ఆరోగ్యం కూడా అవసరమని అందుకే ఇక్కడ బాలికలకు ఈ ప్రోగ్రాం ఏర్పాటు చేశామని అన్నారు.శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ జయప్రద ఫౌండేషన్ ద్వారా పేద ప్రజలకు అందుతున్న ఉచిత వైద్యం ఎంతో అభినందనీయమని, గురుకుల పాఠశాల పిల్లలు మంచి ర్యాంకులు సాధిస్తున్నారని వారి క్రమశిక్షణ, పట్టుదలకు అభినందనలు తెలిపారు. ప్రిన్సిపల్ కే లక్ష్మి సుజాత గురుకుల పాఠశాల అభివృద్ధి గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రతిభను తెలియజేశారు.టీడీపీ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం విద్యార్థులను, పాఠశాల టీచర్లను అభినందించారు.మంచి కార్యక్రమం చేపట్టిన జయప్రద ఫౌండేషన్ వారి సేవలను ఉపయోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సుదీప్తి విద్యార్థులకు ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించారు. ఫౌండేషన్ ప్రతినిధి చాముండేశ్వరి మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు ఈ ప్రాంత ప్రజలు ఉపయోగించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కోఆర్డినేటర్ కట్ట వెంకట నరసింహారావు ,వెలమాటి చంద్రమౌళి , ముల్లంగి రామకృష్ణారెడ్డి, మండల సమైక్య అధ్యక్షురాలుగద్దే రాజ్యలక్ష్మి, కాచవరం కెనాల్ చైర్మన కానూరు కిషోర్, యానాల గోపి, గింజుపల్లి రమేష్, అమ్మనబోయిన రాణి, నెట్టెం శివరాం, వైవి ఎస్ రెడ్డి, గురుకుల పాఠశాల సిబ్బంది మరియు జయప్రద ఫౌండేషన్ డాక్టర్లు పాల్గొన్నారు.





EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో ప్రజలు...
# అప్రమత్తంగా ఉండండి

**ఎలక్ట్రానిక్ వేస్ట్ కలెక్షన్ పై ర్యాలీ - పంచాయతి సెక్రటరి రాజశేఖర్ గౌడ్**

**హొళగుంద ఏప్రిల్ 19 సూర్య న్యూస్:** ఎలక్ట్రానిక్ వేస్ట్ ను సైంటిఫిక్ డిస్పోసల్ వ్యర్థాలను డీహైడ్రేషన్ చేయుటపై మండల కేంద్రంలోని స్థానిక బస్టాండు నందు సర్పంచ్



చలువాది రంగమ్మ అధ్యక్షతన ఎంపీడీవో విజయ లలిత డిప్యూటీ ఎంపీడీవో చక్రవర్తి ఆదేశాలతో పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్, కూటమి నాయకులు డాక్టర్ తిప్పయ్య,ఆదాం,మోయిన్, జాకీర్, మరియు సచివాలయ సిబ్బందితో కలిసి అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ ప్రోగ్రాంలో భాగంగా ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సక్రమంగా పారవేయకపోవడం వల్ల గాలి, నీరు మరియు నేల కు కలుషితం కలుగుతుందని పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్ అన్నారు. ఈ వ్యర్థాలు పర్యావరణంలోకి చొరబడి తీవ్రమైన అనారోగ్య సమస్యలను కలిగించే విషపూరిత పదార్థాలుగా తయారవుతాయని ఈ విధంగా జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. విషపూరిత పదార్థాలను కలిగి ఉన్నందున ఎలక్ట్రానిక్ వేస్ట్ ను సైంటిఫిక్ డిస్పోసల్ చేయడంలో భాగంగా బస్టాండ్ లో మానవహారాన్ని ఏర్పాటు చేసి, స్వర్ణాంధ్ర స్వచ్ఛ - ఆంధ్ర కార్యక్రమాన్ని సైతం ఏర్పాటు చేసి ప్రజలకు పారిశుధ్యం పరిశుభ్రత మొదలగు అంశాలపై అవగాహనను కల్పించారు. అందులో భాగంగా ఎలక్ట్రానిక్ వేస్ట్ కలెక్షన్లను మరియు తమ వద్ద ఉన్న పనిచేయని, పనికిరాని కంప్యూటర్లు మరియు లాప్టాప్ ల డెస్క్ టాప్ లు, మానిటర్లు, కీ బోర్డు లు, మౌస్, ప్రింటర్లు, టెలివిజన్లు మరియు డిస్ప్లే (సిఆర్టిలు, ఎల్ఈడీలు, ఓఎల్ఈడీలు, ప్లాస్మా టీవీలు, స్మార్ట్ డిస్ప్లే టీవీలు, ట్యాబ్లెట్లు) తదితర టెలి కమ్యూనికేషన్ పరికరాలు (మొబైల్ ఫోన్లు, ఆన్సర్ చేసే యంత్రాలు,జిరాక్స్ మెషీన్లు ,ఫ్యాక్స్ యంత్రాలు), పెద్ద ఉపకరణాలు (రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మిషన్లు, డిష్ వాషర్లు, మైక్రో ఓవెన్), అదేవిధంగా చిన్న పరికరాలు (ఎలక్ట్రిక్ షవర్లు, టోస్టర్లు, కాఫీ మేకర్లు, వ్యాక్యూమ్ క్లీనర్లు), ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు (ఈసిఆర్ లు, డివిడి ప్లేయర్లు, ఎలక్ట్రానిక్ గేమ్లు, స్టీరియోలు, కాలిక్యులేటర్, ఎలక్ట్రానిక్ గడియారాలు వాటి విడి భాగాలు), ప్రింటెడ్ సర్కిల్ బోర్డులు, బ్యాటరీలు, కేబుల్ వైర్లు మరియు చార్జర్లను తాము పంచాయితీ ద్వారా ఏర్పాటుచేసిన మొబైల్ ఎలక్ట్రానిక్ కలెక్షన్ వెహికల్ కు అందించవలసిందిగా కోరారు. లేదా పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ వేస్ట్ కలెక్షన్స్ సెంటర్ నందు పొందుపరచాలని వారు సూచించారు. అలాగే ప్రజలు ఈ వేసవిని దృష్టిలో ఉంచుకొని తమ ఇంటి పరిసరాల వద్ద పారిశుద్ధము పరిశుభ్రత మెరుగైన ఆరోగ్యం పై శ్రద్ధ వహించి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ఆశ వర్కర్లు, హెల్త్ సిబ్బంది, మంగమ్మ, సచివాలయ సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పూలతోటలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్

**సూళ్లూరుపేట ఏప్రిల్ 19 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిశుభ్రమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతూ దేశంలో అగ్రస్థానంలో నిలిపే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక




చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలో ప్రతినెలా మూడో శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో భాగంగానే దొరవారి సత్రం మండలం పూల తోట పంచాయతీ సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి అనంతరం ర్యాలీ నిర్వహించి స్వచ్ఛభారత్ పై గ్రామస్తులకు అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్వయంగా సచివాలయ సిబ్బంది చొరవ చూపుతూ పరిసరాలను శుభ్రం చేశారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాలను మరియు వీధులను పరిశుభ్రంగా ఉంచుకొని వ్యాధులు ప్రబలకుండా జీవించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం ప్రతినెల మూడవ శనివారం కచ్చితంగా జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూలతోట పంచాయతీ సెక్రటరీ మరియు ఏఎన్ఎం కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దొరవారి సత్రంలో కానరాని అగ్నిప్రమాద
# అవగాహన కార్యక్రమాలు

**సూళ్లూరుపేట ఏప్రిల్ 19 సూర్య న్యూస్ :** వేసవిలో అగ్ని ప్రమాదాలకు ఎక్కువ ఆస్కారం ఉండే కాలం. ఈ కాలంలో భానుడు భగభగా మండడంతో ఎండలు తీవ్రత కారణంగా



ప్రతిరోజు ఎక్కడో ఒక దగ్గర అగ్ని ప్రమా దాలు జరిగినట్లుగా వింటూ ఉంటాం. ఇలాంటి సమ యంలో అగ్నిప్రమాదాలు ఏ విధంగా సంభవిస్తాయి, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకుని వాటిని నివారించాలనేది ప్రజల్లో అవగాహన కలిగించాలి. తద్వారా ధన, ప్రాణ నష్టాన్ని నివారించవచ్చు. అందుకుగాను ప్రతిఏటా ఏప్రిల్ 14 నుంచి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలను ప్రభుత్వం చేపట్టి సదస్సులు, డెమోలు, ప్రదర్శనలు ద్వారా ప్రజల్లో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తుంది. జిల్లాలో అన్ని అగ్నిమాపక కేంద్రాల్లో వారోత్సవాలను నిర్వహించినప్పటికీ అగ్నిమాపక వారోత్సవాలపై అవగాహన కేవలం పట్టణ ప్రాంతాలకు పరిమితం అవుతుంది. అగ్ని ప్రమాదాలపై గ్రామీణ ప్రాంతాల లో నివసించే ప్రజలకు తగిన అవగాహన లేకుండా వలన తద్వారా అగ్ని ప్రమాదాలు తరచుగా సంభవిస్తున్నాయి. అగ్నిమాపక సిబ్బంది కేవలం పట్టణ ప్రాంతాలవారికే పరిమితం కాకుండా దొరవారిసత్రం గ్రామీణ ప్రాంతాల నివసించే ప్రజలకు కూడా అవగాహన కల్పించాలని పలు ఆశావకులు కోరుకుంటున్నారు. సూళ్లూరుపేట అగ్నిమాపక అధికారులు ఇప్పటికైనా స్పందించి అగ్ని ప్రమాదాల పై గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించాలని పలువురు కోరుకుంటున్నారు.

# నేటి సమాజానికి మార్గదర్శి సర్దార్ గౌతు లచ్చన్న - ముక్కు రాధాకృష్ణ గౌడ్

**నెల్లూరు ఏప్రిల్19 సూర్య న్యూస్ :** జనతా వాకర్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ పార్క్ రోడ్ లోని కార్యాలయంలో సర్దార్ గౌతు లచ్చన్న 19వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం జనతా వాకర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ముక్కు రాధాకృష్ణ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ గౌతు లచ్చన్న 1909వ సంవత్సరం ఆగస్టు 16వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం జిల్లా సోంపేట తాలూకా బారువ అనే సముద్రపు ఒడ్డున ఉన్నటువంటి గ్రామంలో జన్మించడం జరిగిందన్నారు. కీర్తిశేషులు డాక్టర్ సర్దార్ రైతు లచ్చన్న ఉత్తరాంధ్ర నుంచి ఎగిసి పడ్డ రాజకీయ కెరటం అని అన్నారు. అలాగే ఆయన జీవితాంతం బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన ఆశాజ్యోతి అని దేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తర్వాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి ఆయనే అని తెలిపారు. అలాగే సర్దార్ గౌతు లచ్చన్న రాజకీయ మహాశికరం అని స్వాతంత్ర సమరయోధుడిగా, జమీందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా, రైతు ఉద్యమాలు, కార్మిక ఉద్యమాలు లో తనదైన ముద్ర వేసుకుందాం అన్నారు . స్వతంత్ర సమరయోధుడిగా సిక్కోలు సింహం గా జై ఆంధ్ర ఉద్యమం చేపట్టిన యోధుడిగా ఆయన ప్రజలకు చిరపరిచితుడన 1938 లోనే రైతు కష్టాలపై సిక్కోలు నుండి చెన్నపట్నం వరకు 240 కిలోమీటర్లు సుదీర్ఘ రైతు రక్షణ మహాపాదయాత్ర చేసిన రైతు బాంధవుడు భారతదేశంలోనే అత్యున్నత విలువలు కలిగిన నాయకుడు ఆయనని అన్నారు. ఆయన చదువుకునే కాలంలో తన 21వ ఏటనే గాంధీజీ




పిలుపు మేరకు విద్యకు స్వస్తి చెప్పి స్వాతంత్ర ఉద్యమంలో దూకాడని 1930లో బారువా సమీపంలో సొంతంగా సముద్రపు నీటి నుంచి ఉప్పు తయారు చేసి అమ్మి ఆ డబ్బుతో ఉద్యమాన్ని నడిపారని అన్నారు. విదేశీ వస్తు బహిష్కరణ ఉద్యమంలో పాల్గొని అందరూ చూస్తుండగానే తన విలువైన దుస్తులను అగ్నికి ఆహుతి చేశాడన్నారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్న లచ్చన్నను పోలీసులు అరెస్టు చేసి టెక్కలి, నరసన్నపేట సబ్ జైల్లో 40 రోజులు పాటు ఉంచారని కోర్టు తీర్పు మేరకు ఆయన్ని నెలరోజులు జైలు శిక్ష బరంపురం జైల్లో అనుభవించారని అన్నారు. శాసనోల్లంగా ఉద్యమంలో పాల్గొన్న లచ్చన్నను రాజమండ్రి జైల్లో ఐదు మాసాలు ఉంచారన్నారు. అంటరానితనం మీద ఆయన కత్తి దులిపించారని అతను నడిపిన హరిజన సేవా సంఘాలు, చేపట్టిన హరిజన రక్షణ యాత్రలు, ప్రజలను బాగా ప్రభావితం చేశాయన్నారు. ఆయన రాత్రి పాఠశాలు నిర్వహించి బడుగు బలహీన వర్గాల వారికి విద్యాభివృద్ధి కోసం అతను ఎంతో కృషి చేశాడు అన్నారు. హరిజనులకు దేవాలయాల్లో ప్రవేశం కల్పించాడని, లచ్చన్న చేసిన ఆర్థిక సహాయంతో కుశాగ్ర బుద్ధులైన ఎందరో హరి జన విద్యార్థులు ఉన్నత స్థానాలు అలంకరించారు అన్నారు. అలాగే ఆచార్య గోగినేని రంగాతో లచ్చన్న స్నేహం రాష్ట్ర రాజకీయాల్లో ఒక నూతన శకాన్ని ఆరంభించిందని తాను ఎమ్మెల్యేగా, ఎంపీగా రెండు చోట్ల పోటీ చేసి విజయం సాధించగా తన గురువైన ఆచార్య రంగ తాను పోటీ చేసిన స్థానంలో ఎంపీగా ఓడిపోగా తాను గెలిచిన స్థానానికి రాజీనామా చేసి తన గురువైన రంగాన్ని పోటీ నిలిపి గెలిపించుకున్న ఘనత ఆయనది అన్నారు. మహాత్మా గాంధీ పండిట్ నెహ్రూ గురు శిష్య సంబంధం లాంటిదే రంగా లచ్చన్న సంబంధం అని నిడబ్రోలులో రంగా స్థాపించిన రైతాంగ విశ్వవిద్యాలయంలో తొలి జట్టు విద్యార్థులలో లచ్చన్న ఒకడిని శ్రీ విద్యాలయంలో శిక్షణ పొందిన ఆయన అనేక ఉద్యమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. పై కార్యక్రమంలో జనతా వాకర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శులు కాయల. మధు, పోలిచెర్ల . ఉదయ్ కుమార్ ,జిల్లా ఉపాధ్యక్షులు తిరకాల. శివా గౌడ్, జైశ్రీరామ్ జిల్లా కార్యదర్శి తులసీరామ్, మునిబాబు, సభ్యులు జొన్నలగడ్డ అవినాష్ నాయుడు, వెంకట్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల పోషణ పట్ల...
# జాగ్రత్త వహించండి

**: సిడిపిఓ వరలక్ష్మి**

**సి.బెళగల్ ఏప్రిల్ 19 సూర్య న్యూస్ :** మండలంలోని వెలుగు కార్యాలయం నందు కోడుమూరు మహిళా శిశు సంక్షేమ శాఖ సిడిపిఓ వరలక్ష్మి పోషణ పక్వాడ వారోత్సవాలు నిర్వహించారు అనంతరం ఆమె మాట్లాడుతూ పిల్లల పోషణ పట్ల జాగ్రత్త వహించాలి




గర్భధారణ మొదలు బిడ్డకు రెండేళ్ల వయసు వరకు వెయ్యి రోజుల సమయం అత్యంత ముఖ్యమైందని, తల్లికి బిడ్డకీ తీసుకునే సంరక్షణ బిడ్డ ఆరోగ్యానికి, భవిష్యత్తుకు పునాది అని అన్నారు. ఆమె మాట్లాడుతూ ఈ కాల వ్యవధిలో బిడ్డ మెదడు 80 శాతం అభివృద్ధి చెందుతుందన్నారు. పిల్లల రోగనిరోధక శక్తి,ఎదుగుదల, సమగ్రాభివృద్ధి ఆ వెయ్యి రోజుల వ్యవధిలోనే రూపు దిద్దుకుంటాయన్నారు. అందుకు తల్లులు కూడా తాము తీసుకునే ఆహారం పట్ల,పిల్లల పోషణ పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. అలాగే ఆరోగ్యకరమైన అలవాట్లు, మంచి వాతావరణం ఉండేలా కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసుకుని తల్లి,బిడ్డకీ సహకరించాలని కోరారు. 18 ఏళ్లు నిండిన తర్వాతే పెళ్లి చేసుకోవాలని,గర్భం ధరించిన తర్వాత పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లి రక్త హీనతకు గురికాకుండా పుట్టబోయే బిడ్డ తక్కువ బరువు,రక్తహీనతతో పుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. 6 నెలల వరకు కేవలం తల్లిపాలు,ఆ తర్వాత అనుభంధ ఆహారం అందించాలన్నారు. వయసు, ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లల పట్ల శ్రద్ధ వహించి వైద్యులచే పరిక్షలు చేయించి లోప పోషణ నుండి విముక్తి కల్పించేందుకు అంగన్వాడీ, ఆరోగ్య,ఆశా కార్యకర్తలు తల్లులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వంచే రూపొందిన పోషణ ట్రాకర్ యాప్ నందు లబ్దిదారులే స్వయంగా నమోదు చేసుకునే అవకాశం ఉందని,వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు మల్లేశ్వరి సుజాత,అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సి.బెళగల్ లోని అంగన్వాడి సెంటర్ రెండును ఆకస్మికంగా తనిఖీ చేశారు,అంగన్వాడి సెంటర్ నందు రికార్డులు పరిశీలించారు పిల్లలతో ముచ్చటించారు.

## ఏలేరు ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో
# స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**కిర్లంపూడి ఏప్రిల్ 19 సూర్య న్యూస్:** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కిర్లంపూడి మండలం వీరవరం గ్రామంలో ఏలూరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు



పెద్దాపురం ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేషగిరిరావు ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి నీటిపారుదల కాలువలు మన పొలాలకు జీవనాధారం సమృద్ధిగా పంట కోసం వాటిని శుభ్రంగా ఉంచుకుందాం ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని రక్షించుకుందాం అని తెలియజేసి కాలువలలో ఉన్న వాటర్ బాటిల్స్, చెత్త శుభ్రం తీసి చెత్తకుండీలో వేయడం జరిగినది. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జన వనరుల శాఖ ఆధ్వర్యంలో ఏలేరు ప్రాజెక్టు కమిటీ నిర్వహించిందని మన ఆరోగ్యానికి పర్యావరణం శుభ్రంగా ఉంచుకోవడం ఎంత ముఖ్యమో పంటలు పంది సమృద్ధిగా దిగుబడిన రావాలన్నా నీటి మరదలు శాఖ కాలవలను శుభ్రం చేసుకుని వ్యవసాయ ఆధారిత ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈరోజు ఈ కార్యక్రమం తీసుకున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎంపీపీ తోట రవి , జెడ్పిటిసి తోట గాంధీ , ఏలేరు ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఊట ఆది విష్ణు, ముక్కొల్లు సర్పంచ్ జ్యోతుల రాంబాబు, జగ్గంపేట డిసి నీలం శ్రీను , మండల టిడిపి అధ్యక్షులు చదరం చంటి బాబు, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు వీరం రెడ్డి కాశి బాబు, తెలుగు యువత అధ్యక్షులు అనుకూల శ్రీకాంత్, మాజీ ఎంపీపీ కంచుమర్తి రాఘవ, కుర్ల చినబాబు వీరవరం , తామరాడ, బు, కిర్లంపూడి నీటి సంఘాల అధ్యక్షులు అనుకుల వీర రాఘవ, గొంతిన బాబ్జి, శరకణం వీర వెంకటరమణ, తూము శ్రీరామ్ మూర్తి, తోట సర్వారాయుడు, పెద్దాపురం డిసి రాజశేఖర్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డి ఈ రవికుమార్ ఏ ఈ శ్రీనివాసరావు, ఇరిగేషన్ శాఖ సిబ్బంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


# వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో పండగలా విపిఆర్ జన్మదిన వేడుకలు

**నగరవ్యాప్తంగా భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమాలు...తరలివచ్చిన విపిఆర్ అభిమానులు**

**విపిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన వినోద్‌రెడ్డి**

**నెల్లూరు ఏప్రిల్19 సూర్య న్యూస్ :** నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని టిడిపి నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి










ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నగరంలోని పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలతో పాటు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఆయన వేమిరెడ్డిపై తన అభిమానాన్ని చాటుకున్నారు. తొలిగా మూలాపేట అలంకార్ సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసిన కేతంరెడ్డి వినోద్ రెడ్డి అనంతరం అక్కడే అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వీఆర్సి సెంటర్లో మైనార్టీ నాయకులతో కలిసి స్థానికులకు అన్నదానం చేశారు. వి ఎస్ సి సెంటర్ అనంతరం నర్తకి సెంటర్ చేరుకున్న కేతంరెడ్డి వినోద్ రెడ్డి, ఇతర నాయకులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్థానికులకు స్వయంగా భోజనం వడ్డించారు. అనంతరం బాలాజీ నగర్ పూలే బొమ్మ సమీపంలో భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన వినోద్ రెడ్డి. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. భారీ కేకు కట్ చేసి స్థానికులకు అందించారు. కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా పుట్టినరోజు వేడుకలు జరుగుతున్నాయని అన్నారు. వేలాది మందికి అన్నదానం చేయడం సంతోషాన్ని ఇచ్చిందని. ఎంపీ వేమిరెడ్డి నూరేళ్లు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములైన నుడా మాజీ చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో అనేక మంది రాజకీయ నాయకులు ఉన్నారని, నిస్వార్థంగా సేవ చేసే నాయకుడు మాత్రం వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 160 వాటర్ ప్లాంట్లు, పేద విద్యార్థుల కోసం ఉచితంగా విపిఆర్ విద్య, క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సు వంటి అనేక ప్రజాసేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ జిల్లా ప్రజలకు అండగా నిలిచారన్నారు. జిల్లాలో దివ్యాంగులకు అండగా నిలిచేందుకు 40 వేల రూపాయలు విలువ చేసే ట్రై సైకిల్స్ అందిస్తూ వారికి భరోసా ఇచ్చారన్నారు. పోలీసు వ్యవస్థకు కూడా సొంత నిధులతో వెహికల్స్ అందించిన ఘనత ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి దక్కిందన్నారు. మహోన్నతమైన వ్యక్తి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని, కులమతాలకు అతీతంగా సేవ చేసే ఏకైక వ్యక్తి మన ఎంపీ ని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. నుడా మాజీ చైర్మన్ ముక్కాల ద్వారకా నాథ్ మాట్లాడుతూ దైవ సమానులు అయినటువంటి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని ఒక పండుగ వాతావరణం లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. విపిఆర్ అంటే సేవకు ప్రతిరూపం అన్నారు. దేశం మొత్తం వెతికినా కూడా ఇలాంటి గొప్ప వ్యక్తి ఉండరని కొనియాడారు. రాజకీయాల్లోకి రాకముందే సేవ కార్యక్రమాలు చేసిన ఆయన రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత మరింత ఉధృతం చేశారన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి కాబట్టి ఈరోజు ఇన్ని వేలమంది ఆయన జన్మదిన వేడుకలను పండగలా చేసుకుంటున్నారని అన్నారు. ఆ దేవుని ఆశీస్సులు ఎంపీ వేమిరెడ్డి పై ఎల్లప్పుడూ ఉండాలని ఆయన మనస్పూర్తిగా ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉడాలి సూర్యనారాయణ, పోలీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ప్రసాద్ రావు, సిద్దు సుబ్బారెడ్డి, శిరీష రెడ్డి, సునంద, కుసుమ, ఝూన్సీ, శ్రీకాంత్, ఫజల్, జాఫర్ ముజ్జు, ముజాఫర్, అంచెల సారథి, భార్గవ్, కనకేశ్వరరావు, హేమంత్, తిరుమల, సాయి, కుక్కా ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య

ఆదివారం 20 ఏప్రిల్, 2025

# మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ను సన్మానించిన మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం

**సూళ్లూరుపేట ఏప్రిల్ 19 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని మాజీ ఎంపి,సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం



పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం ఘనంగా సన్మానించారు.శనివారం నెల్లూరు నగరం లోని మంత్రి ఆనం నివాసం లో ఆయనను నెలవల సుబ్రహ్మణ్యం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలా అందజేసి ఘనంగా సన్మానించారు. ఆయన వెంట ఉన్న నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్,నాయుడుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ రఫీ,తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఏఎంసి డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి లు మంత్రి ఆనంకు శాలువాలు కప్పి,పుష్ప గుచ్చాలు అందజేసి సన్మానించారు

# ఫలించిన మాదిగల పోరాటం

**సీతారామపురం ఏప్రిల్ 19 సూర్య న్యూస్** గత 30 సంవత్సరాలుగా మాదిగల రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో మాదిగల రిజర్వేషన్ కోసం చేసిన మాదిగల పోరాటం



ఎట్టకేలకు ఫలించిందని దళిత గిరిజన ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ ఎలిషా కుమార్, టిడిపి ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి నేలటూరి జాషువా పేర్కొన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఏర్పడిన 30 సంవత్సరాల పోరాటంలో అమరులైన దళిత వీరులకు నివాళులర్పిస్తూ త్వరలో మండలంలోని ప్రతి మాదిగ పల్లెలో విజయోత్సవ ర్యాలీలు నిర్వహిస్తామన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో మాదిగలకు పండుగ రోజు అని, గత 30 సంవత్సరాల సుదీర్ఘ మాదిగ రిజర్వేషన్ల పోరాట సమితి ఉద్యమం ఫలితంగా ఇటీవల కాలంలో వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలపడం సంతోషంగా ఉందన్నారు. మందకృష్ణ మాదిగకు ఎన్ని ఆటుపోట్లు ఇబ్బందులు వచ్చినా మాదిగ రిజర్వేషన్ పోరాటం కోసం 30 సంవత్సరాలుగా అలుపెరగని వీరుడులా పోరాటం చేసి మాదిగలకు గుర్తింపు తెచ్చిన మందకృష్ణ మాదిగకు ధన్యవాదాలు తెలిపారు. మందకృష్ణ మాదిగ మాదిగల గుండెల్లో దేవుడిగా నిలిచారన్నారు. మందకృష్ణ మాదిగకు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి లు అండగా ఉన్నారన్నారు. భారతదేశంలో 30 సంవత్సరాలుగా నిర్విరామంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమం చేయడం ఒక రికార్డు అని, రిజర్వేషన్లు దామా ప్రకారం ఎవరి వాటా వారికి అందేలా అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ పోరాటం చేసిందన్నారు. మందకృష్ణ మాదిగ కేవలం మాదిగల కోసమే కాకుండా అన్ని వర్గాల ప్రజల కోసం పోరాడారన్నారు. గతంలో 2000 నుండి 2004 వరకు రాష్ట్రపతి ఆర్డినెన్స్ ద్వారా రిజర్వేషన్లను పొందామని తదుపరి ప్రస్తుతం ఆర్డినెన్ ఫలితాలను అందుకునే సమయం వచ్చిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు మొదటి నుండి ఒకే మాట మీద ఉంటూ ఆర్డినెన్స్ ద్వారా మాదిగలకు న్యాయం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కిరణ్ ,దళిత నాయకులు ఇజ్రాయిల్, రాజేష్ తదితరులున్నారు.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**సీతారామపురం ఏప్రిల్ 19 సూర్య న్యూస్ :** స్వర్ణాంధ్ర 2047 సంకల్పంలో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అన్ని వ్యవస్థలకు చెందిన అధికారులు పాల్గొని




స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కోసం పాటు పడతామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం స్వర్ణాంధ్రకు సంబంధించిన నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి, ఎలక్ట్రానిక్ మెకానిక్ షాపులలో ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను శాస్త్రీయంగా తొలగించడం పై అవగాహన కల్పించారు. అందులో భాగంగా సీతారామపురం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను పంచాయతీ సిబ్బందికి పాఠశాల ఉపాధ్యాయుడు బి. వెంగయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మస్తాన్ వలి, ఈఓపిఆర్డి ఎన్. భార్గవి, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ చెన్న రాయుడు, పంచాయతీ కార్యదర్శి రామనాథరెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సుమతి, డిఆర్డిఏ వెలుగు సిబ్బంది, సిఆర్పి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఈదురు గాలులకు విరిగిన చెట్లు ప్రయాణికులకు ఇబ్బందులు

**రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 19 సూర్య న్యూస్ :** శుక్రవారం రాత్రి వీచిన వీధురు గాలులకు, వర్షాలకు చెట్లు విరిగి రోడ్లకు అడ్డంగా పడి ప్రయాణికులకు ఇబ్బందికరంగా




మారిన సంఘటనలు చోటుచేసు కున్నాయి. కర్నూలు జిల్లా చిప్పగిరి మండలం ఏరూరు దేగులపాడు రోడ్డులో ఈదురు గాలులకు చెట్లు తారు రోడ్డుకు అడ్డంగా పడ్డాయి. దీంతో శనివారం ప్రయాణికులు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అలాగే దేగులపాడు గ్రామ సమీపన, చెట్లు విరిగి విద్యుత్ పేర్లపై పడడంతో కరెంటు స్తంభాలు విరిగి పెను ప్రమాదం తప్పింది. తగు జాగ్రత్తలు సూచనలు ఇవ్వాల్సిన అధికారులు అడ్రస్ లేదని మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేగులపాడు రోడ్డులో రోడ్డుకు అడ్డంగా వేప చెట్టుపడి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు సంబంధిత శాఖ అధికారులు స్పందించి ఇబ్బందులను తొలగించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఇంటర్మీడియట్ ప్రవేశాలకు ప్రచారం

**ప్లస్ టూ హెచ్ఎం చెరుకూరు శ్రీనివాసులు**

**వేంపల్లె ఏప్రిల్ 19సూర్య న్యూస్ :** ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు ప్రచారాన్ని ప్రారంభించినట్లు జడ్పీ బాలికల ప్లస్ టూ హెచ్ఎం చెరుకూరు శ్రీనివాసులు అన్నారు. శనివారం



పట్టణంలోని క్రిష్టియన్ కాలనీ ప్రాంతంలో తమ పిల్లల ఉజ్వల, ఉన్నత భవిష్యత్ కోసం ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించిన తమ ప్లస్ టూ పాఠశాలలో చేర్పించాలని కోరారు. అలాగే పాఠ్య, నోటు పుస్తకాలతో పాటు యూనిఫాం, తల్లికి వందనం కింద రూ.15 వేలు అందుతుందన్నారు. దీంతో పాటు మధ్యాహ్నం నాణ్యమైన భోజనం ఈ ఏడాది నుంచి అందుబాటులోకి రానున్నట్లు వెల్లడించారు. విశాలమైన తరగతి గదులు, ఆహ్లాదకరమైన వాతావరణం, ఐఎఫ్పీ ప్యానెల్ ద్వారా విద్యా బోధన, స్టడి మెటీరియల్, స్టడి అవర్స్ తో అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్జీటీ ఉపాధ్యాయులు వెంకట్, కృష్ణవేణి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# రక్తపాతం ఇంకెంతకాలం పిన్నెల్లి..?

## జమ్మలమడక ఘటనపై ఎమ్మెల్యే జూలకంటి ఆగ్రహం..!

**మాచర్ల ఏప్రిల్ 19 సూర్య న్యూస్ :** పచ్చని పల్లెల్లో ఇంకెంతకాలం రక్తపాతం సృష్టిస్తావు పిన్నెల్లి? అని ఎమ్మెల్యే



జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రశ్నించారు. శనివారం మాచర్ల ప్రభుత్వాసుపత్రిలో వైసిపి గుండాల దాడిలో గాయపడి, చికిత్స పొందుతున్న జమ్మలమడక గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులను ఆయన పరామర్శించారు. గ్రామాల్లో గత కొంత కాలంగా వైసీపీ మూకలు టీడీపీ నాయకులు, కార్యకర్తలపై కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని, అది మంచి పద్ధతి కాదని ఎమ్మెల్యే హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి



రామకృష్ణారెడ్డి గత ఐదు సంవత్సరాలుగా మాచర్ల నియోజకవర్గంలో సృష్టించిన అరాచకం, దౌర్జన్యం, దాడులు, అవినీతి కేసుల్లో జీవితాంతం జైల్లో ఉంటారని, ఆయనతోపాటు వైసీపీ నాయకులను, కార్యకర్తలను తోడు తీసుకొని వెళ్లేందుకే పల్లెల్లో అలజడులను సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే..., ఇటువంటి దాడులకు



తెగపడుతున్నారని ధ్వజమెత్తారు. హత్యా రాజకీయాలు చేస్తే సహించేది లేదని పేర్కొన్నారు. దాడులు వెనక ఎంతటి వారు ఉన్నా, చట్టపరంగ శిక్షించబడతారని బాధిత కుటుంబ సభ్యులకు ఆయన భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మాచర్ల పట్టణ టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఎస్సీ వర్గీకరణ పట్ల ఆలూరులో ఎమ్మార్పీఎస్ సంబరాలు

**కూటమి నేతల చిత్రపటాలకు పాలాభిషేకం**

**30 ఏళ్ల నాటి మాదిగల కళ నెరవేరింది**

**ఎంఆర్పిఎస్ నేత ముత్యాల గాది లింగ మాదిగ**

**రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 19 సూర్య న్యూస్ :** ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వం ఆమోదం తెలిపి..గెజిట్ విడుదల చేయడం పట్ల కర్నూలు జిల్లా ఆలూరు పట్టణంలో





ఎమ్మార్పీఎస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు . శనివారం ఎమ్మార్పీ ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల గాదలింగ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ చేపట్టి స్థానిక అంబేద్కర్ కూడలిలో ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు.. మాదిగల 30 ఏళ్ల నాటి కల సాకారం అయింద న్నారు. వర్గీకరణ కోసం నిరంతరం శ్రమించి సాధించిన మాన్యశ్రీ మందకృష్ణ మాదిగకు రుణపడి ఉంటామన్నారు.. వర్గీకరణ ద్వారా మాదిగ సామాజిక వర్గానికి అన్ని ప్రభుత్వ రంగాల్లోరిజర్వేషన్లుఅమలవుతాయన్నారు.కార్యక్రమం లో సీనియర్ నాయకులు బాలరాజు, సుధాకర్, మళ్ళీ, గంగాధర్, నెట్టేకంటయ్య, ఉషేని, గూల్యం ఈరన్న, దేవేంద్ర, శివ, మహేశ్, కిషోర్, సుధాకర్, మల్లయ్య,చెన్నంగి శేఖర్, రాజన్న పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై మహిళలు... అప్రమత్తంగా ఉండాలి

**చిప్పగిరి ఎస్సై సతీష్ కుమార్**

**రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 19 సూర్య న్యూస్** కర్నూలు జిల్లా చిప్పగిరి మండల కేంద్రంలోసైబర్ నేరాలపై అప్రమత్తంగా జాగ్రత్త కలిగి ఉండాలని చిప్పగిరి ఎస్సై సతీష్ కుమార్ పేర్కొన్నారు.



శనివారం చిప్పగిరి పోలీస్ స్టేషన్ ముందు వ్యవసాయ కూలీలకు ఎస్ఐ అవగాహన కల్పించారు. మహిళలు పొలాలలో పనిచేసుకునే సమయంలో ఏదైనా ప్రమాదం సంభవించినచో ప్రభుత్వం ఏర్పాటు చేసిన 100 కు ఫోన్ చేయాలని తెలియజేశారు. అదేవిధంగా కొన్ని సైబర్ నేరగాళ్ల ఫోన్లో నుండి మేము బ్యాంకు నుండి మాట్లాడుతున్నాం మీ అకౌంట్ క్లోజ్ అవుతుంది అలా కాకుండా ఉండాలంటే నీ నెంబర్ కు ఓటిపి వస్తుంది చెప్పండి అని సైబర్ నేరగాలని చేసే ఫోన్లకు నమ్మి మోసపోవద్దని అన్నారు. మేము బ్యాంకుల నుండి మాట్లాడుతున్నావ్ అని కూడా మాట్లాడి మోసం చేస్తున్నారు అన్నారు. కాబట్టి జాగ్రత్తలు పాటించి రక్షణతో పాటు మీ బ్యాంకులో ఖాతాల నుండి మోసగాళ్లు చేసే ప్రయత్నాలకు మీరు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ల్లో రామోజీ, భాస్కర్, గురు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యతరగతి ఉపాధ్యాయుడుపై... మనసు చాటుకున్న ముఖ్యమంత్రి

**సామాజిక సేవలే డా.సందే మాధవ్ నైతిక గెలుపు...ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో డా.మాధవ్**

**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భముగా ప్రత్యేక కథనం**

**గుంతకల్లు ఏప్రిల్ 19 సూర్య న్యూస్ :**

ఒక సామాన్య నిరుపేద సగటురైతు కుటుంబానికి చెందిన



ఉన్నత విద్యావంతుడు మేధావి బిసి ఉపాధ్యాయ నేత డాక్టర్ సందే మాధవరావు 1998 సంవత్సరం నందు డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ వృత్తిలోకి అడుగు పెట్టడం జరిగింది. ఇతని యొక్క కుటుంబం గుంతకల్లు (మం)తిమ్మాపురం (గ్రా)చెందినవారు. డా.మాధవ్ సామాన్య రైతు కుటుంబంలో జన్మించి, ప్రభుత్వ బడులలో విద్యాభ్యాసం కొనసాగించి, ఎస్వీ యూనివర్సిటీ నందు డాక్టరేట్ డిగ్రీ పొందారు. డిగ్రీ స్థాయిలో విద్యార్థి నాయకునిగా ఉంటూ అనేక సామాజిక సేవా కార్యక్రమాలు,కళాశాల అభివృద్ధి,విద్యార్థి ఉద్యమాలు చేపట్టి ఉత్తమ విద్యార్థిగా గుర్తింపు పొందారు. తర్వాత ఎస్వీ యూనివర్సిటీ నందు బీసీ విద్యార్థి సంఘాలలో ఉంటూ విద్యారంగ సమస్యలపై యూనివర్సిటీ స్థాయిలో సమస్యలపై ప్రభుత్వంతో అధ్యాపకులతో చర్చిస్తూ రాష్ట్ర విద్యార్థి నాయకునిగా గుర్తింపు పొందారు. తర్వాత ఉపాధ్యాయ వృత్తిలో అడుగుపెట్టిన తర్వాత, ఒకవైపు బోధన ఖాళీ సమయంలో ఎన్నో సామాజిక కార్యక్రమాలు, విద్యారంగ సమస్యల పైన సమాజంలో విద్య పైన చైతన్యం చేస్తూ మహనీయుల యొక్క ఆశయాలు విలువలను విద్యార్థులకు సమాజానికి తెలియజేస్తూ మహనీయుల సంస్మరణసేవా సమితి స్థాపించి తన మిత్రుల ద్వారా గ్రామీణ పట్టణ ప్రాంతాలలో సామాజిక సేవా చైతన్య కార్యక్రమాల్లో విరివిగా పాల్గొన్నారు. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల్లో యువత, విద్యార్థుల,రైతుల సమస్యలను పరిష్కరిస్తూ ప్రభుత్వం ద్వారా వారికి ఉపయోగపడుతూ వస్తున్నారు. డాక్టర్ సందే మాధవరావు కరోనా సమయంలో అనేక మందికి చేయూతనిస్తూ, వైద్య సదుపాయాలు కల్పిస్తూ పేదలకు ఆహార సామాగ్రి అందజేస్తూ వారిలో మనోధైర్యాన్ని



కల్పించారు.అదియును గాక సమాజంలో అనేక సేవా కార్యక్రమలు చేసిన వ్యక్తులకు పూలే సత్యశోధక్ సమాజ్ అవార్డులను ఇచ్చిసత్కరించారు. మహనీయుల విలువలను సమాజానికి తెలియజేయాలనే తలంపుతో మొట్టమొదటి సాంఘిక సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాలను ప్రతిష్టించారు. ఉపాధ్యాయుడిగా జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా సత్కరింప బడినారు. అయితే గత ప్రభుత్వంలో విద్యా వ్యవస్థ పై జరుగుతున్న నిర్లక్ష్య ధోరణి వల్ల విద్యా రంగంలో నష్టం వాటిల్లుతుందని ప్రమాదంలో ప్రాథమిక విద్య, పేదలకు విద్యను దూరం చేస్తున్న ప్రభుత్వం అని అనేక చర్చవేదిక ద్వారా గత ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ, మనస్థాపామునకు గురై ఉపాధ్యాయ,విద్యార్థిసమస్యల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వ్యతిరేకిస్తూ,ఉద్యమించి స్వచ్ఛంద పదవీ విరమణ చేసి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేశారు. అయితే ఆనాటి ప్రభుత్వం ఎన్నికలలో వివిధ అక్రమాలు భయాందోళనలు కలిగిస్తూ, ఎన్నికలలో నీతి నియమాలు లేకుండా చేయడం వల్ల ఓటర్లను ప్రలోభ పెట్టడం వల్ల అక్రమ ఓట్ల వల్ల ఆనాడు ఎన్నికలలో మాధవరావు ఓడిపోయారు. అయితే ఓటమికి నిరాశ చెందకుండా సమాజంలో ఉంటూ గత ప్రభుత్వం యొక్క నిరంకుస పాలన ,ప్రజాస్వామ్య వ్యవస్థలో జరుగుతున్న నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడుతూ ఉన్నారు. ఇటీవల వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి గత ప్రభుత్వం లో జరిగిన విద్యా,ఉపాధ్యాయ వ్యవస్థ లో జరిగిన విషయాలను డాక్టర్ మాధవరావు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. అయితే ముఖ్యమంత్రి మాధవరావు కుటుంబం యొక్క పరిస్థితులను పరిశీలించి అతని వల్ల విద్యా




వ్యవస్థలో బాధ్యతాయుతమైన సక్రమ బోధనకు, విద్యార్థులకు సమాజానికి మార్గదర్శం చేయగల సత్తా మాధవరావు కి ఉందని తెలిసి ప్రభుత్వ అధికారుల ద్వారా నియమ నిబంధనలను పరిశీలించి ఉపాధ్యాయ వృత్తి లోకి తిరిగి పునర్ నియామకం జరిపారు. మాధవరావు ఆనాటి ప్రభుత్వం విద్యావిధానాలు వ్యతిరేకిస్తూ,మరియు భావోద్వేగములతో కూడిన ఆవేశం వలన ఉద్యోగాన్ని కోల్పోవడం జరిగినది.కావున ఈ ప్రభుత్వంలో మీ ఆలోచనలకు ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం విద్యారంగంలో సమూలమైన మార్పులకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో పనిచేస్తుందని, మీరు కూడా ఇందులో భాగస్వామి అయ్యి ఆంధ్రప్రదేశ్ లో విద్యా వ్యవస్థను పటిష్టం చేయడానికి, అభివృద్ధి చేయుటకు బోధన వృత్తి లోకి రావాలని ఆహ్వానించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఒక ఉపాధ్యాయుని యొక్క సమర్థతను, సామర్థ్యాన్ని ఆశయాలను, విలువలను తెలుసుకొని తిరిగి విధులలోకి తీసుకోవడం ముఖ్యమంత్రి యొక్క దూరదృష్టికి ఔన్నత్యం, వ్యక్తిత్వం తెలియ జేస్తుందని అనేకమంది మేధావులు, సామాజిక విశ్లేషకులు బీసీ సంఘాల నాయకులు ముఖ్యమంత్రి ని అభినందిస్తూ ఆయన జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియచేస్తూ ఆయన తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తం చేశారు. డాక్టర్ సందె మాధవరావు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు స్నేహితులు శ్రేయోభిలాషులు అందరూ ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.

# స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర పై ర్యాలీ

**ఈ వేస్టేజ్ పరికరాలపై అవగాహన**

**పామిడి ఏప్రిల్ 19సూర్య న్యూస్** మేజర్ పంచాయితీ కార్యాలయం లో శనివారం తాసిల్దార్ శ్రీధర్ మూర్తి ఎంపీడీవో తేజోష్ణ పంచాయతీ కార్యదర్శి గోపాల ఆధ్వర్యంలో






స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించి అనంతరం పలు అధికారులు మాట్లాడుతూ ఈ వేస్టేజ్ అయిన ఎలక్ట్రికల్ వ్యర్థాలు, కంప్యూటర్ వ్యర్థాలు,కరెంటు వ్యర్థాలు, టీవీలు మిక్సీలు తదితర ఈ వేస్టేజ్ పై అవగాహన కల్పించారు అనంతరం అధికారుల కలిసి మండల కేంద్ర కేంద్రమైనటువంటి పామిడి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు అదేవిధంగా మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలోనూ స్థానిక పోలీస్ స్టేషన్ లోను కంప్యూటర్లు ఇతర సాంకేతిక పరికరాలను పరిశుభ్రం చేయడంతో పాటు పనిచేయని ఎలక్ట్రికల్ ఈ వేస్ట్ ను తొలగించాలనారు. ఎందుకంటే రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు మనం ఉండడమే గాక మన చుట్టూ ఉన్న పరికరాలకు కూడా శుభ్రంగా ఉంటే అందరికీ మంచిది ఆరోగ్యంగా కూడా ఉంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు పంచాయతీ సిబ్బంది సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ ఉనికి కోసమే వైసీపీ శవరాజకీయ, పోరాటాలు ,రాస్తారోకోలు

**పరిసరాల పరిశుభ్రత తోనే ప్రజారోగ్యం**

**పెనుకొండ మునిసిపాలిటీ రూపురేఖలు మార్చేస్తాం**

**త్వరలో మున్సిపాలిటీలో 103 కోట్ల తో ఇంటింటికి మంచినీటి సౌకర్యం**

**ఎన్నికల ప్రచారంలో మాటిచ్చాం ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం**

**రాష్ట్ర బిసి సంక్షేమ జౌళి శాఖ మంత్రి సవితమ్మ**

**పెనుకొండ ఏప్రిల్ 19 సూర్య న్యూస్** రాజకీయ ఉనికి కోసమే వైసిపి పార్టీ పోరాటాలు రాస్తారోకోలు చేస్తోందని మంత్రి సవితమ్మ అన్నారు. పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలో





పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన మంత్రి సవితమ్మ, మున్సిపాలిటీ లోని ఉప్పరవాడలో 15 లక్షలు, బి టి ఆర్ కాలనీలో 15 లక్షల రూపాయల నిధులతో డ్రైనేజ్ కొరకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ, మీడియా తో మాట్లాడుతూ అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎన్నికల హామీల లో భాగంగా ఒక్కొక్కటి నెరవేరుస్తున్నామని తెలిపారు. ఇప్పటికే రైల్వే స్టేషన్ కి వెళ్లే రోడ్డుకు 50 లక్షల రూపాయలు నిధులతో రోడ్డు పూర్తి చేసామని అదేవిధంగా వై జంక్షన్ వద్ద సెంట్రల్ లైటింగ్ పనులు కూడా పూర్తి చేశామని, కోనాపురం గ్రామానికి ఒక కోటి రూపాయలతో బీటీ రోడ్డు అదేవిధంగా 50 లక్షల రూపాయలతో డ్రైనేజీ పనులు త్వరలో జరుగుతాయన్నారు. త్వరలో అన్నా కాంటీన్ ను 62 లక్షల రూపాయలతో భవనం నిర్మిస్తామన్నారు. మున్సిపాలిటీ లో 2 కోట్ల 10 లక్షల రూపాయలతో నారాయణమ్మ కాలనీ డ్రైనేజీ బీటిఆర్ కాలనీ డ్రైనేజీ మరియు దర్గాపేట డ్రైనేజీ లకు ప్రతిపాదనలు పంపామని త్వరలో ప్రతిపాదనలు రాగానే పనులు ప్రారంభిస్తామని తెలిపారు.ఎన్నికల ప్రచారం లో భాగంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని తెలిపారు.గత 5 సంవత్సరాల్లో చేయని అభివృద్ధి మేము10 నెలల లోనే చేసి చూపిస్తున్నాం. గత వైసిపి ప్రభుత్వంలో మున్సిపాలిటీ అభివృద్ధి గాలికి వదిలేసారని తెలిపారు. ప్రజలందరూ పరిశుభ్రతను పాటించాలన్నారు. త్వరలో మున్సిపాలిటీలో ఇంటింటికి డస్ట్ బిన్ లు కూడా పంపిణీ చేస్తామన్నారు.త్వరలో అర్హులైన నిరుపేదలందరికి హౌసింగ్ ఇస్తామన్నారు.రాష్ట్రంలో రాజకీయ ఉనికి కోసమే వైసిపి పార్టీ రాస్తా రోకోలు ధర్నాలు చేస్తున్నారని ప్రజల సమస్యలు కోసం కాదన్నారు.గత ప్రభుత్వం లో 5 సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధి,కూటమి ప్రభుత్వం లో 10 నెలల్లో జరిగిన అభివృద్ధి చర్చకోసం సిద్ధమని మంత్రి సవితమ్మ అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు శ్రీరాములు యాదవ్,మాజీ సర్పంచ్ బోయ అశ్వతప్ప, మాజీ వైస్ ప్రెసిడెంట్ అంజన రెడ్డి, మాజీ ఎంపిటిసి రమణమ్మ,బాబుల్ రెడ్డి, త్రివేంద్ర నాయుడు, జనసేన నాయకురాలు శ్రీదేవి, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆటోనమస్ ఈ-చెక్ - ఈ-వెస్ట్ మేనేజ్మెంట్ పై అవగాహన కార్యక్రమం

**గుంతకల్లు ఏప్రిల్ 19 సూర్య న్యూస్ :** ఎస్.కే.పీ ప్రభుత్వ డిగ్రీ(స్వయం ప్రతిపత్తి కళాశాలలో "ఈ-చెక్" అనే థీమ్‌తో ఈ-వెస్ట్ మేనేజ్‌మెంట్ పై అవగాహన కార్యక్రమన్నీ






నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. లక్ష్మయ్య ముఖ్య అతిధిగా హాజరై, ఈ-వెస్ట్ వల్ల కలిగే ప్రమాదాల గురించి విలువైన సమాచారాన్ని అందించారు. ఈ కార్యక్రమాన్ని స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర (ఎస్.ఏ.ఎస్.ఏ) కోఆర్డినేటర్ ఎన్. ఎ. అల్తాఫ్ నిర్వహించగా, ఈ-వెస్ట్‌ను పునర్వినియోగం చేయడం, రీసైక్లింగ్ చేసే విధానాలపై ఆయన మాట్లాడారు. డా.పి. జనార్ధన్ శాస్త్రి , కామర్స్ లెక్చరర్ ఈ సమస్యపై తన అభిప్రాయాలను వ్యక్తపరిచారు. డా.గోపీ నాయక్ , హిస్టరీ లెక్చరర్ ఈ సమస్యకు సంబంధించి వివరణాత్మకంగా మాట్లాడారు. విద్యార్థులు కూడా ఈ సందర్భంగా తమ అభిప్రాయాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమ చివర్లో ఈ-వెస్ట్ మేనేజ్‌మెంట్ పై అవగాహన కల్పించే వీడియోలను చూపించారు.అంతిమంగా అధ్యాపకులు మరియు విద్యార్థులు కలిసి ఈ-వెస్ట్ తగ్గింపు, పునర్వినియోగం మరియు భద్రతయుత రీతిలో పారవేయడం కోసం ప్రతిజ్ఞ చేశారు.

# డైలమాలో...డయాలసిస్ సెంటర్..! విద్యుత్ కోత....బాధితుల మోత..!

**జనరేటర్ కరువాయే.. రోగుల జీవితాలు బరువాయే...జిల్లా కలెక్టర్ గారు... చర్ల సీహెచ్సీపై కన్నెత్తి చూడరు..!**

**చర్ల ఏప్రిల్ 19 సూర్య న్యూస్ :** దయాలసిస్ దశ అంటేనే రోగికి అత్యంత కీలలమైన దశ అని చెప్పాలి. అలాంటి దశలో ప్రభుత్వ వైద్యశాలను నమ్ముకొని చికిత్స కోసం వస్తే అరకొర సౌకర్యాలతో రోగులు మరింత భయాందో ళనకు గురికావా ల్సిన దౌర్భా గ్య పరిస్థితి నెలకొంది. కిడ్నీ వ్యవస్థ పూర్తి గా చెడిపోతే రక్తాన్ని శుద్ధి చేసేందుకు ఉపయోగించే ప్రక్రియను దయాలసిస్ అంటారు. అలాంటి స్టేజీలో ఉన్న రోగులను కాస్త ఊరట కలుగుతుందని, ఆర్థిక పరంగా వెసులు బాటు అవుతుందని మిడిల్ క్లాస్, నిరుపేద కుటుంబీకులు ఇక్కడికి వస్తుంటారు. వివరాల్లోకి వెళితే... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని సీహెచ్సీలో కిడ్నీ ప్రాబ్లమ్స్‌తో భాదపడుతున్న పేషెంట్లు డయాలసిస్ చేయించు కోవాలంటే అష్ట కష్టాలు పడాల్సిన దుస్థితిని ఎదుర్కోవాల్సి వస్తోందని లబోదిబోమంటున్నారు ప్రజానీకం. ఈ దయాలసిస్ సెంటర్ ఈ ఏడాది ఫిబ్రవరి 13న దయాలసిస్ యూనిట్ను ప్రారంభించడం జరిగింది. ముచ్చటగా మూడు నెలలు కాక ముందే ఒక్కొక్కటి చొప్పున అసౌకర్యాలు ఎదురవుతూనే ఉన్నాయి. అవేంటో ఒక్కసారి పరిశీలిస్తే... ప్రధానంగా రోగికి దయాలసిస్ ప్రక్రియజరుగుతున్న సమ యంలో ఒక్కసారిగా




విద్యుత్ సరఫరా అంతరాయానికి గురైతే... అంతే సంగతులు రోగి పరిస్థితి అగమ్యగోచరం. వెంటనే రోగికి ఉపశమనం కోసం జనరేటర్ ఆన్ చేద్దామన్నా.సదుపాయం లేకపోవడం సంభందిత అధికారుల తప్పిదమని చెప్పాలి. ఎందుకంటే రోగి ఏ పరిస్థితిలో ఉన్నాడో.... ఒక సామాన్యుడికి కూడా తెలిసిన విషయమే కదా.. దయాలసిస్ అంటేనే అరచేతిలో ప్రాణాలు పెట్టుకున్నట్టే కదా... అలాంటి సమయంలో సరైన సదుపాయాలు లేకుండా సీహెచ్సీలో దయాలసిస్ కేంద్రం ఎలా నడుపుతారో ఆ భగవంతునికే ఎరుక అని చెప్పక తప్పదం లేదు. అంటే ఇక్కడ దయా లసిస్ సెంటర్ డైలమాలో పడ్డట్టే కదా... ఇందులో అధికా రులు చురుగ్గా స్పందిస్తారా అంటే అది లేదు. వారికి చీమ కుట్టినట్టు కూడా ఉండదు. వారి బంధువులా ఏంటి స్పందించడానికే మామూలు ప్రజానీకమే కదా.. నిరుపేదలే నంటూ చిన్నచూపో... నిర్లక్ష్య మో ప్రజలకే వదిలేద్దాం.... ఏది ఏమైనా వసతులన్ని కల్పించి దయాలసిస్ కేంద్రాన్ని సజావుగా సాగేందుకు ఉన్నతాధికారులైనా... జిల్లా కలెక్టరయినా స్పందిస్తారని పలువురు విద్యావంతులు వేడుకుంటున్నారు. జనరేటర్స్ రడీగానే ఉన్నాయి. డాక్టర్ బి. సాయివర్ధన్ దయాలసిస్ చేయించుకునే రోగులకు కరెంటు పోతే చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది.దయాలసిస్ కి కావలసిన రెండు జనరేటర్లు రడీగానే ఉన్నాయి.. జనరే టర్లు పెట్టేందుకు ప్లాట్ఫారం తయ్యారయ్యాక రెండు జనరేటర్లు త్వరలోనే వస్తాయి.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి జన్మదిన శుభాకాంక్షలు

**సీతారామపురం ఏప్రిల్ 19 సూర్య న్యూస్** రాష్ట్ర అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి 75 వ పుట్టినరోజు శుభాకాంక్షలను సీతారామపురం మండల



టిడిపి కోఆర్డినేటర్ చింతల శ్రీనివాసులు తెలియజేశారు. ఆదివారం సీఎం చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా శనివారం ఆయన ప్రకటన విడుదల చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ముందు చూపుతోనే హైదరాబాద్ అభివృద్ధి చెంది ప్రపంచ పటంలో అగ్రగామిగా నిలిచిందని, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ని కూడా అభివృద్ధి బాటలో నడిపే ఏకైక విజన్ ఉన్న వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడేనన్నారు. అభివృద్ధి సంక్షేమం రెండూ సమానంగా చేస్తూ రాష్ట్రాన్ని నడిపిస్తున్న వ్యక్తి చంద్రబాబు నాయుడు అని ఆయన కొనియాడారు. అందులో భాగంగానే ఆయన సారథ్యంలో ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో ఉదయగిరి నియోజకవర్గం గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు సంతోషంగా ఇటువంటి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## ఎంపీ వేమిరెడ్డికి... పుట్టినరోజు శుభాకాంక్షలు

**సీతారామపురం ఏప్రిల్ 19 సూర్య న్యూస్** నెల్లూరు జిల్లా అభివృద్ధి ప్రదాత, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు సీతారామపురం టిడిపి యూత్ నాయకుడు పసుపులేటి వికాస్ బాబు తెలియజేశారు. నిత్య ప్రజా సేవకుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, మరెన్నో ఉన్నత పదవులను పొంది ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని కోరుతున్నామన్నారు.



ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ ల ఆధ్వర్యంలో ఉదయగిరి ప్రాంతం ఎంతగానో అభివృద్ధి చెందుతుందన్నారు.

# పేద ముస్లింలకు వరం వక్స్ సవరణ చట్టం

**జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు, బిజెపి నేత దేరంగుల ఉదయ్ కిరణ్**

**రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 19 సూర్య న్యూస్ :** భారత పార్లమెంటులో ఇటీవల ఆమోదం పొందిన వ సవరణ బిల్లు రాష్ట్రపతి సంతకంతో చట్టంగా మారిందని గత వక్స్ చట్టంలోని లొసుగులను తొలగిస్తూ, మెరుగైన చట్టంను తీసుకురావడమే ఈ సవరణల ఉద్దేశంఅని దేరంగుల ఉదయ్ కిరణ్ తెలిపారు. ఈ బిల్లును రూపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం 2024 ఆగస్టులో జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి) ను ఏర్పాటు చేసింద న్నారు. ఈ కమిటీలో 81 మంది సభ్యులు ఉండగా, అందులో 21 మంది లోక్ సభ సభ్యులు, 10 మంది రాజ్యసభ సభ్యులు ఉన్నారు. వీరు 25 రాష్ట్రాల్లో పర్యటించి, 88 పెద్ద సమావేశాలు నిర్వహించారు. మొత్తం 33 లక్షల ప్రతినిధుల అభిప్రాయాలు తీసుకున్నారు. నివేదిక సమర్పణ అనంతరం పార్లమెంటులో సుదీర్ఘంగా చర్చ జరిగింది. లోక్ సభలో 13 గంటలు, రాజ్యసభలో 8 గంటలు చర్చ జరిగింది. వక్స్ సవరణ చట్టం రూపుదిద్దుకోవడానికి చాలా మంది ముస్లింలు, మతపరమైన సంస్థలు, సంఘాల అభిప్రాయాలు తీసుకోవడం జరిగింది. ఏప్రిల్ 5న రాష్ట్రపతి సంతకంతో ఇది చట్టంగా మారిందని దేరంగుల ఉదయ్ కిరణ్ తెలిపారు. వాస్తవానికి ముస్లింల వెనుకబాటు తనానికి కారణమైనది కాంగ్రెస్ పార్టీ, 1995, 2013లో వక్స్ చట్టంలో తీసుకువచ్చిన సవరణల వల్ల అపరిమిత అధికారాలు వక్స్ బోర్డుకు లభించాయి. ఇది ముస్లింలకు కాక, కొంతమంది రాజకీయ నాయకులకు, మత పెద్దలకు లాభం కలిగించింది. 2014 ఎన్నికల్లో ముస్లింల ఓటుబ్యాంకును ఆకర్షించేందుకు కాంగ్రెస్ పార్టీ చట్టాన్ని వక్రీకరించి ఉపయోగించుకుంది. అంతేకాదు, వక్స్ బోర్డు ద్వారా సమాజాన్ని మతపరంగా రెచ్చగొట్టే ప్రయత్నం చేసింది. మొదటి నుంచి ముస్లింల వెనుకబాటుతనానికి కారణమైన కాంగ్రెస్ పార్టీ వక్స్ సవరణ బిల్లుకు అడ్డు తగిలిందని, ముస్లిం సమాజాన్ని ఒక ఓటు బ్యాంకుగా మార్చుకునే ప్రయత్నంలో భాగంగానే బిల్లును గుడ్డిగా వ్యతిరేకించింది. ఆ రకంగానే 1995 చట్టానికి 2013లో వక్స్ చట్టంలో సవరణలు తీసుకొచ్చి, అపరిమితమైన అధికారాలను వక్స్ బోర్డుకు అప్పగించింది. 2014లో వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, ముస్లిం ఓటుబ్యాంకును ఆకర్షించేలా వక్స్ చట్టంలో సవరణలు తీసుకొచ్చింది. వక్స్ చట్టంలో తీసుకొచ్చిన సవరణలు ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని, సమాజంలోని పేద ముస్లింలకు మేలు జరిగే విధంగా రూపొందించబడ్డాయని దేరంగుల ఉదయ్ కిరణ్ తెలియజేయడం జరిగింది. రైల్వే, రక్షణ శాఖలకు సంబంధించిన ఆస్తులు ప్రజలదు ఉపయోగపడుతున్న ట్లుగానే వక్స్ ఆస్తులు కూడా ముస్లింల అభ్యున్నతికి సేవ చేయాలి. కానీ గతంలో ఈ ఆస్తులు కొంతమంది ముస్లిం పెద్దలు, రాజకీయ నాయకుల స్వార్థానికి మాత్రమే ఉపయోగపడ్డాయని దేరంగుల ఉదయ్ కిరణ్ తెలిపారు. మోదీ ప్రభుత్వం వక్స్ చట్టంలో మార్పులు తీసుకువచ్చి, జవాబుదారీతనంగా ఉండేలా, పారదర్శ కంగా ఆస్తుల నిర్వహణ జరిగేలా మోదీ ప్రభుత్వం వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకువచ్చిందని దేరంగుల ఉదయ్ కిరణ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం దీనిని మతపరమైన అంశంగా మలిచి ముస్లింలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తోంది. ఇది బాధాకరం, వక్స్ సవరణ చట్టం ఏ మతానికి వ్యతిరేకం కాదు. ఇది ప్రజా ప్రయోజ నాలను కాపాడే, వక్స్ ఆస్తుల నిర్వహణలో సమర్థతను తీసుకువచ్చే చట్టం. కానీ కాంగ్రెస్ పార్టీ వక్స్ బోర్డులో ముస్లిమేతరులను



చేర్చడం వంటివాటిని వక్రీకరిస్తూ, మసీదులు, మదర్సాలు, ఖబరస్థానాలు ఆక్రమించబడతాయని తప్పుడు ప్రచారం చేస్తోంది. ఇది పూర్తిగా నిరాధారమైనదే కాకుండా, ముస్లింలను భయభ్రాంతులకు గురిచేసే రాజకీయం. పశ్చిమబెంగాళ్ రాష్ట్రంలో ఇలాగే అల్లర్లు సృష్టిస్తున్నారు. వక్స్ సవరణ చట్టంతో కాంగ్రెస్ చెప్పినట్లుగా ఎవ్వరికీ ఇబ్బందులు ఉండవు. అవన్నీ అపోహలు మాత్రమే. పేద ముస్లింలకు ఉపయోగపడేందుకే, జవాబుదా రీతనంగా ఉండేలా వక్స్ సవరణ చట్టం తీసుకురావడం జరిగింది. వక్స్ దగ్గర రూ.10 లక్షల కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయి. 2006లో సచార్ కమిటీ నివేదిక ప్రకారం 31 శాతం ముస్లింలు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారు. వక్స్ ఆస్తుల్లో 80% అన్యాక్రాంతమయ్యాయని, 70% చట్టవిరుద్ధంగా ఆక్రమించ బడ్డాయని అదే నివేది క వెల్లడించింది. వక్స్ భూములపై దేశంలోనే అతిపెద్ద కుంభకోణం జరిగింది. పెద్ద పెద్ద మాల్స్, ఫంక్షన్ హాల్స్, కమర్షియల్ కాంప్లెక్స్లు నిర్మించబడినా, వాటి ఆదాయం పేదముస్లింలకు,ఉపయుక్తం కావడం లేదు. కొంతమంది రాజకీయ నాయకులు వక్స్ భూముల ద్వారా ఆస్తులను కొల్లగొట్టి సామాన్య ముస్లింలకు కనీస అవసరాలు కూడా దక్కకుండా చేస్తున్నారు. కర్ణాటకలో ఒక్కటే 23,000 ఎకరాల వక్స్ భూమి రూ.2 లక్షల కోట్లకు అమ్మారు. మోదీ ప్రభుత్వం వక్స్ చట్టం 1995 లో కట్టబెట్టిన అసాధారణమైన, ఏకపక్షమైన అధికారాలను హేతుబద్ధీకరించేలా వక్స్ సవరణ చట్టం తీసుకురావడం జరిగిందని ఉదయ్ కిరణ్ తెలిపారు. దేశ వ్యాప్తంగా ఆస్తులను క్రమబద్ధీకరించి, వక్స్ రికార్డుల డిజిటలైజేషన్, కేంద్ర డేటాబేస్ ఏర్పాటు ద్వారా పారదర్శకత కలుగజేస్తారు. గత చట్టంలో సెక్షన్ 40 ద్వారా వక్స్ బోర్డులు ఏకపక్షంగా హిందూ ఆస్తితో సహా ఏదైనా ఆస్తిని వక్స్ ఆస్తిగా ప్రకటించే వీలు కల్పించింది. ఇది వక్స్ కాదని నిరూపించే బాధ్యతను దాని అసలు యజమానిపై ఉంచింది. ప్రస్తుత చట్టం వక్స్ బోర్డుల ఈ ఏడపక్ష అధికారాలను పూర్తిగా తొలగించింది. సెక్షన్ 40ని పూర్తిగా తొలగించి, వక్ఫ్ గా నమోదు చేయడం కోసం ఏదైనా భూమి రికార్డులను మార్చే ముందు దినపత్రికలలో 90 రోజుల పబ్లిక్ నోటీసును తప్పనిసరి చేసింది. వక్స్ బోర్డులపై ప్రభుత్వ ఆస్తులను స్వాధీనం చేసుకోకుండా ఉండేందుకు, కలెక్టర్లు లేదా ఉన్నతస్థాయి అధికారులను నియమించాలని చట్టం ప్రకారం నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ నిర్ణయం ప్రకారం, వక్స్ చట్టం ఆధారంగా ఆస్తి ప్రభుత్వ ఆస్తా కాదా అనే విషయాన్ని నిర్ధారించేందుకు సర్వే నిర్వహిస్తారు. ఈ సవరణ చట్టం, బోహ్రా, అఘాఖానీ వర్గాల వంటి ముస్లింల హక్కులను ప్రత్యేకంగా గుర్తిస్తుంది. వారికి ప్రత్యేక వక్స్ బోర్డులు, రాష్ట్ర వక్స్ బోర్డులలో ప్రాతినిధ్యాన్ని కలిగి ఉంటుంది. ఈ చట్టం ఎంపీలు, న్యాయమూర్తులు, నిపుణులు విభిన్న సభ్యులను జోడించడం ద్వారా వక్స్ బోర్డులను పునర్వ్యవస్థీకరిస్తుంది. వక్స్ అస్తుల ద్వారా వచ్చే ఆదాయాన్ని పంపిణీ చేసేటప్పుడు ప్రత్యేకంగా వితంతువులు, విడాకులు తీసుకున్న మహిళలు, అనాథల నిర్వహణను చేర్చుతుంది. మహిళా వారసులకు స్పష్టమైన రక్షణ ఉంటుందని ఉదయ్ కిరణ్ తెలిపారు. రాజ్యాంగంలోని షెడ్యూల్ 5, 6 ప్రకారం గిరిజన ప్రాంతాల్లో భూములను వక్స్ భూములను ఎవరూ తీసుకోవడానికి వీల్లేదు. స్మారక చిహ్నాలు కలిగిన భూములను వక్స్ భూములుగా లాక్కోవడానికి వీల్లేదు. హెరిటేజ్ ప్రాపర్టీస్ ను తీసుకోవడానికి వీల్లేదు. గతంలో ముస్లిమేతరులు వక్స్ బోర్డుకు విరాళం ఇచ్చినట్లుగా బోగస్ పత్రాలు సృష్టించారు. ఇప్పుడు వక్స్ కు ముస్లిమేతరుల విరాళాలు ఇవ్వడం కుదరదు. గత చట్టం వ ఆస్తి సంరక్షకులు అంటే ముతావలీలకు ఎలాంటి జవాయిదారీతనం లేదా బాధ్యతను సూచించలేదు. ఈ చట్టం ఒక సంవత్సరం పాటు ఆస్తికి సంబంధించిన సాధారణ ఖాతాలను నిర్వహించని ముతావలీలను తొలగించడానికి వీలు కల్పించింది. అంతేకాకుండా, ఏదైనా వక్స్ ఆస్తిని ఆక్రమించిన వ్యక్తులు ఏదైనా ఆస్తికి ముతావలీలుగా నియమితులవడానికి అనర్హులు. మసీదులు, ఖబరస్థాన్ భూములను తీసుకోవాలని లేదా లాక్కోవాలని ఈ చట్టంలో ఎక్కడా కూడా లేదు. ఇది కేవలం వక్స్ ఆస్తుల సమర్థ మైన నిర్వహణకు సంబంధించిన చట్టం, వక్స్ సవరణ చట్టంపై కాంగ్రెస్ పార్టీతో పాటు ఎంఐఎం వంటి కొన్ని పార్టీలు అనేక అపోహలు సృష్టించి, రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ముస్లింలను రెచ్చగొట్టేలా కొంతమంది రాజకీయ నాయకులు నాటకం పన్నుతున్నారు. ఈ చట్టం కింద, దేశవ్యాప్తంగా వక్స్ ఆస్తుల విస్తృత నిర్వహణను మెరుగుపరచడానికి ఈ చట్టం సెంట్రల్ వక్స్ కౌన్సిల్లో ముగ్గురు ఎంపీలు, ఇద్దరు న్యాయ మూర్తులు, ఒక న్యాయవాది, నలుగురు జాతీయ ప్రముఖులు, భారత ప్రభుత్వ అదనపు కార్యదర్శి లేదా జాయింట్ సెక్రటరీ సభ్యులుగా చేర్చారని దేరంగుల ఉదయ్ కిరణ్ తెలిపారు. ఈ సభ్యులు వక్స్ ఆస్తుల నిర్వహణను మరింత సమర్థంగా, పారదర్శకంగా చేయడానికి విధానాలు రూపొందిస్తారు. . ప్రస్తుత చట్టం చెలామణీలో ఉన్న వక్స్ భూముల అన్యాక్రమణపై ప్రాముఖ్యమైన పరిష్కారాలు అందించేలా వక్స్ సవరణ చట్టం తీసుకువచ్చారు. ఈ చట్టం ముస్లింల హక్కులను, అభ్యున్నతికి ఉపయోగపడేలా వ్యవస్థీకరిస్తుంది. వక్ఫ్ సవరణ చట్టం విషయంలో ముస్లింలు.. కొంతమంది రాజకీయ నాయకులు సృష్టిస్తున్న అపోహల్లో చిక్కుకోవద్దని కోరుతున్నాను వాస్తవానికి కూడా ముస్లిం దేశాలలో వక్స్ చట్టం అనేది లేదు కేవలం ఒక భారతదేశంలోనే ఈ సాంప్రదాయం కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాం. అన్యాక్రాంతమవుతున్న భూముల విషయంలో, సమస్యలను పరిష్కరించుకునేలా ప్రధానంగా వక్స్ సవరణ చట్టం తీసుకురావడం జరిగింది. నరేంద్ర మోడీ ప్రభుత్వం అందిస్తున్న ఉజ్వల యోజన, ముద్రయోజన, గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, మరియు ప్రధానమంత్రి ఆవాస్ యోజన వంటి సంక్షేమ పథకాలు పేద ముస్లింలకు 40 శాతం వరకు ఉపయోగపడుతున్నాయి. సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్". ఈ మంత్రాన్ని తీసుకుని, నరేంద్ర మోదీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం నిరంతరాయంగా పనిచేస్తోంది. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, మేలు కోసం కృషి చేస్తున్నది నరేంద్ర మోదీ ప్రభుత్వమని పేర్కొన్నారు.

సూర్య



## అంగన్వాడి సెంటర్‌లో...
# పోషణ పక్షం కార్యక్రమం

**చిరు ప్రాణానికి తృణ ధాన్యాలతో ఎదుగుదల**

**సామజిక వేత్త డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్**

**మిర్యాలగూడ టౌన్ ఏప్రిల్ 19 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురం సెక్టర్ బంగారుగడ్డ 3 అంగన్వాడి సెంటర్ నందు సిడిపిఓ మమత ఆదేశానుసారం పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ సేవ తత్పరులు, స్నేహశీలి, మృదు స్వభావం కలిగిన డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ పౌష్టిక ఆహారం




తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చునని,అదేవిధంగా చిరు ప్రాణానికి ఎదుగుదల ఉంటుందని అన్నారు.గర్భిణీ బాలింతలకు ఆరు సంవత్సరాల తల్లులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషణ ఉండే ఆహార పదార్థాలు ఇవ్వాలని,పండ్లు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు గురించి తెలియజేయడం జరిగింది. అదేవిధంగా పుట్టిన పసిపిల్లలకు తల్లిపాలు ఇవ్వడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని, పిల్లలకు బయటి ఆహార పదార్థాలను అలవాటు చేయకుండా ఇంట్లోనే పిల్లలకు చిరుధాన్యాలతో వండి పెట్టడం వల్ల పిల్లలకు రోగ నిరోధక శక్తి పెంపుందని వారన్నారు. మన ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంటే ఎలాంటి వ్యాధులు ప్రబలకుంట ఉంటాయని ఆరోగ్యమే మహా బలమనీ వారన్నారు.ఈ కార్యక్రమంలో మెప్మా అధికారి బక్కయ్య వెంకటేశ్వర్లు,అంగన్వాడీ టీచర్ మల్లీశ్వరి,కలమ్మ, కామేశ్వరి,వరమ్మ,లక్ష్మీదేవి, చాంద్,సుల్తానా,షాహిద్,ఆర్ పి లు సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు బంగారు పంట రుణాలు వడ్డీ కట్టించుకుని
# రెన్యువల్ చేయాలి

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం మల్లికార్జున**

**రాయదుర్గం ఏప్రిల్ 19 సూర్య న్యూస్ :** జిల్లాలో రైతులు పెట్టుబడి ఖర్చులకు వడ్డీ వ్యాపారస్తుల నుండి అప్పులు చేసి కుటుంబంలో ఉన్నకొద్ది బంగారం బ్యాంకుల్లో తాకట్టు పెట్టి కష్టపడి పంటలు పండిస్తున్న కష్టానికి తగ్గ ప్రతిఫలం రాకపోగా అప్పులు ఆత్మహత్యలే మిగులుతున్నాయి పెట్టుబడి ఖర్చులు విపరీతంగా పెరిగిపోయినాయి ఎరువులు పురుగు మందులు వ్యవసాయ పరికరాలు



పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగిపోయి పెట్టుబడి ఖర్చులు పెరిగాయి పంటలు పండక వచ్చిన కొద్ది పంట కూడా మార్కెట్లో ధర లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు పెట్టుబడికి వడ్డీ వ్యాపారస్తుల నుండి తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టడానికి కూడా రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందుల్లో రైతాంగం ఉంది ఇలాంటి పరిస్థితుల్లో రైతంగానే ఆదుకోవలసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్కువ మొత్తంలో కరువు మండలాలు ప్రకటించి పంట నష్టపరిహారం ఇన్సూరెన్స్ ప్రకటించకుండా రైతులకు అన్యాయం చేస్తున్నాయి గత 20 సంవత్సరాలుగా జిల్లాల్లో కరువు పరిస్థితుల దృశ్య బంగారు రుణాలు పంట రుణాలు వడ్డీ కట్టించుకుని రెన్యువల్ చేసే పరిస్థితి కొనసాగుతున్నది కానీ ప్రస్తుతం బ్యాంకులలో రైతులు బంగారు రుణాలు తాకోట్టు పెట్టి తీసుకున్న రుణాలు అసలు వడ్డీ కట్టి రెన్యువల్ చేసుకోవాలని పైనుండి ఆదేశాలు వచ్చాయని అధికారులు చెప్పడంతో దిక్కు తోచని పరిస్థితుల్లో రైతులు ఉన్నారు అసలు కట్టాలంటే వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఉన్నది కావున రైతులకు నష్టం చేసే అసలు వడ్డీ కట్టమని వచ్చిన ఆదేశాలు రద్దుచేసి పాత పద్ధతిలోనే రెన్యూవల్ చేసే విధంగా క్రింది స్థాయి బ్యాంకులకు ఆదేశాలు ఇచ్చి పాత పద్ధతిలోని బంగారు రుణాలు పంట రుణాలు రెన్యువల్ చేసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాము.

**డిమాండ్స్:-**

1. రైతులు బంగారు పంట రుణాలు వడ్డీ కట్టించుకుని రెన్యువల్స్ చేయాలి
2. పంట రుణాలు రెన్యువల్ దృశ్యా బ్యాంకుల వద్ద త్రాగునీరు నీడ సౌకర్యం కల్పించాలి
3. బ్యాంకులకు వచ్చిన సర్కులర్ తెలుగులో నోటీస్ బోర్డ్ లో పెట్టాలి
4. ప్రతి రైతుకు కిసాన్ క్రెడిట్ కార్డులు ఇవ్వాలి
5. పంట రుణాలు మార్టిగేజ్ (తాకట్టు) లేకుండా ఐదు లక్షల వరకు ఇవ్వాలి


D.హీరేహాళ్ మండలం లోని 5 బ్యాంకు మేనేజర్లకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

## ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో...
# పర్యావరణానికి పెను ముప్పు

**ఎలక్ట్రానిక్ వ్యర్థాల రీసైక్లింగ్ కి ప్రజలు సహకరించించాలి**

**వానపల్లి స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు**

**కొత్తపేట ఏప్రిల్ 19 సూర్య న్యూస్ :** మండలం లో వానపల్లి గ్రామంలో జరిగిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్ణాంధ్రగా మన రాష్ట్రాన్ని తీర్చిదిద్దడం కోసం ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పూనుకున్న ప్రతి నెల మూడవ శనివారం థీమ్ లో భాగంగా నేడు ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో పర్యావరణానికి పెను ముప్పు పొంచి ఉందని ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఎక్కడపడితే అక్కడ





ఎలక్ట్రానిక్ వ్యర్థాలను పడేయడం వాటిలో విష పదార్థాలు భూమిలో కలసి పోవడం వల్ల కాలుష్యం పెరుగుతుందని అన్నారు.అందుచేత ఈ కాలుష్యాన్ని నివారించడానికి ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు.అలాగే ఈ వేస్టేజ్ రీసైక్లింగ్ కు ప్రజలంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞను అందరిచేత ఎమ్మెల్యే సత్యానందరావు చేయించడం జరిగింది.అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి దుకాణదారుల వద్ద నుంచి ఈ వెస్టేజ్ ను పంచాయితీ పారిశుధ్య కార్మికులతో కలిసి ఎమ్మెల్యే సత్యానందరావు సేకరించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేషనల్ హెరాల్డ్ కేసు చార్జిషీటులో...
# సోనియా గాంధీ-రాహుల్ గాంధీల పేర్లను చేర్చడం అర్థరహితం


**హిందూపురం ఏప్రిల్ 19 సూర్య న్యూస్** నేషనల్ హెరాల్డ్ కేసు చార్జిషీటులో సోనియా గాంధీ , రాహుల్ గాంధీల పేర్లను చేర్చడం అర్థరహితమని నఫ్రత్ కే బజార్ మే, మొహబ్బత్ కీ దుకాన్ ఖోల్ నా రాహుల్ గాంధీ నినాదమని డిసిసి అధ్యక్షులు యం.యచ్.ఇనాయతూల్లా పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం రాజకీయ దురుద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీని, గాంధీ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుంటోందని శ్రీ సత్య సాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యం.యచ్.ఇనాయతూల్లా అభ్యంతరం వ్యక్తం చేశారు.మోదీ సర్కారు తన పాపాలను కప్పిపుచ్చుకోవడానికే నేషనల్ హెరాల్డ్ కేసును తెరపైకి తెస్తోందని విమర్శించారు. వీటన్నింటికి కాంగ్రెస్ పార్టీ బెదిరే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను వెలుగులోకి తెస్తూ వుంటుందన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన తోపాటు మాజీ కౌన్సిలర్ రవూఫ్ తోకలసి పత్రికా ప్రకటన విడుదల చేశారు.స్పష్టమైన విజన్ లేకుండా దేశ సమస్యలకు పరిష్కారాలను చూపించలేని



పరిస్థితుల్లో మోదీ సర్కారు ఉంది. బీజేపీ పాలనలో భారత ఆర్థిక వ్యవస్థ గాడి తప్పింది. అందుకే ప్రజల దృష్టిని మళ్లించే పన్నాగాలను అమలు చేస్తోందని విమర్శించారు. "బీజేపీ సర్కారు వైఫల్యం వల్ల మన దేశ ద్రవ్యలోటు మూడేళ్ల గరిష్ఠానికి చేరిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వానికి ,ఈడి వైఖరికి నిరసన తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి బిజెపి ప్రభుత్వం ఓర్వలేకపోతుందని విమర్శించారు. గత పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి వచ్చిన సీట్లను చూసి ఓర్వ లేక ఈ విధమైన కుట్రలు పన్నుతుందని మండిపడ్డారు. శుక్రవారం హిందూపురం పట్టణంలో ఒక సంఘటన చోటుచేసుకుంది. రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను కొంత మంది బీజేపి కార్యకర్తలు దహనం చేయడం జరిగింది.ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. హోదాకు తగ్గ పనులు చెయ్యాలని హోదాకు మించి పనులు మానుకోవాలని పేర్కొన్నారు.ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం కుటిల రాజకీయాలకు పాల్పడకుండా నీతివంతమైన పాలన అందించాలని హితవు పలికారు.

## అంగన్వాడి కేంద్రంలో
# పోషణ్ పక్వాడ కార్యక్రమం

**హిందూపురం ఏప్రిల్ 19 సూర్య న్యూస్ :** స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని ఆటోనగర్ అంగన్వాడి కేంద్రంలో మొదటి సెక్టార్ పరిధిలోని అన్ని అంగన్వాడి కేంద్రాలకు సంబంధించినటు వంటి తల్లులకి సిడిపిఓ శాంతి అధ్యక్షతన ,సూపర్వైజర్ అనిత ఆధ్వర్యంలో శనివారం పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ శాంతి మాట్లాడుతూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు, మహిళాభివృద్ధి ,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని ఏప్రిల్



8 నుండి 22వరకు నిర్వహిస్తున్నాము ,దీని ముఖ్య ఉద్దేశము గర్భవతులకి ,బాలింతలకు ,ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు వెయ్యి రోజుల సంరక్షణపై అవగాహన ,పిల్లల్లో పోషణ లబ్ధిదారుల పోషణ ట్రాక్ లో స్వీయ నమోదు ప్రక్రియ, పిల్లలలో జంక్ ఫుడ్ తీసుకోకుండా ఉండడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ,శారీరక అభివృద్ధి లేకపోవడం వల్ల జరుగు నష్టాలపై అవగాహన కల్పించారు .ఈ వెయ్యి రోజుల సమయంలో తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటే వారి జీవితకాలం ఆరోగ్యం , పోషణ యొక్క ప్రయోజనాలు ఉంటాయని మంచి ఆహార అలవాట్లు జీవితకాలం పురోగతికి మెట్లని తదితర అంశాలపై సూపర్వైజర్ అనిత లబ్ధిదారులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ శాంతి , ఆరోగ్య సిబ్బంది, సూపర్వైజర్ అనిత , అంగన్వాడీ కార్యకర్తలు సహాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్య పదిలం

**హిందూపురం ఏప్రిల్ 19 సూర్య న్యూస్:** శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయము( శ్రీ సరస్వతీ విద్యా మందిరము ) నందు శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఎస్ ఐ హాస్పిటల్ ఇంచార్జ్ డాక్టర్ రవి కాంత్ మాట్లాడుతూ ఈ వేస్ట్ అనగా ఎలక్ట్రికల్ వేస్ట్ పారవేయడం వల్ల భూమి వాతావరణము కలుషితమై చాలా జీవరాసులు అనారోగ్యంతో చనిపోవడం , వర్షాభావం ఏర్పడుతున్నది. ఈ వేస్ట్ ను



గుజరీలలో అమ్మి దానిని రీసైక్లింగ్ చేయడం వల్ల ఆదాయం పెరగటమే కాకుండా వాతావరణ కాలుష్యం ఏర్పడదని తెలియజేసినారు. ఈ విషయాన్ని పిల్లల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం సరస్వతీ విద్యా మందిరం కార్యదర్శి రత్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దేవాంగం శంకరప్ప, ప్రధాన ఆచార్యులు ఆనంద్, ఉపాధ్యాయులుగొల్ల కృష్ణప్ప,అంజన మూర్తి,ఫరీదా, భవాని, శివకుమార్ , దీపిక, శివరామిరెడ్డి, ఆశది, ఈఎస్ఐ హాస్పిటల్ సిబ్బంది ,ఫార్మసిస్ట్ కృష్ణ, ల్యాబ్ అసిస్టెంట్ చంద్రమౌళి, జూనియర్ అసిస్టెంట్ ఖాదర్ పాల్గొన్నారు.

# జిల్లా వైసీపీ కార్యవర్గ ప్రమాణస్వీకారం

**ఎన్టీఆర్ బ్యూరో ఏప్రిల్19 సూర్య న్యూస్ :** విజయవాడ, రామవరప్పాడు, ఎం కన్వెన్షన్ నందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాజ్యసభ సభ్యులు,ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి,జిల్లా పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ



ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు అరుణ్ కుమార్ రుహుల్లా, ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు పూనురు గౌతమ్ రెడ్డి ,మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు, జోగి రమేష్ ,సెంట్రల్ ఇంచార్జ్ మల్లాది విష్ణు, నందిగామ మాజీ శాసనసభ్యులు మొండితోక జగన్మోహన్ రావు తిరువూరు ఇంచార్జ్ నల్లగట్ల స్వామిదాసు,జగ్గయ్యపేట ఇంచార్జ్ తన్నీరు నాగేశ్వరరావు,పిఏసి మెంబెర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ హాసిఫ్ ,నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి,డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, శైలజా మరియు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.నూతనంగా నియమితులైన వివిధ అనుబంధ విభాగాల సంఘ అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

**మహానంది ఏప్రిల్ 19 సూర్య న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని తిమ్మాపురం మోడల్ స్కూల్ స్కౌట్స్ మాస్టర్ డా. నీలం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో తిమ్మాపురం మోడల్ స్కూల్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థినీ విద్యార్థులు శనివారం ఇ-వేస్ట్ మేనేజ్మెంట్ నిర్వాహణ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో షాపుల దగ్గర ఉన్న వేస్ట్ మేనేజ్మెంట్ ను సేకరించారు. ఈ





సందర్భంగా స్కౌట్స్ మాస్టర్ డాక్టర్ నీలం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆధునిక భారత దేశంలో శాస్త్ర సాంకేతిక రంగం లో ప్రపంచదేశాలతో పోటిపడుతుందని తెలిపారు. వాటినుండి వచ్చే వ్యర్థాల నిర్వహణను మనం ప్రతి ఒక్కరు వాటిని ఏవిధంగా తొలగించి ఎక్కడకు పారవేయలని అవగాహనను కల్గివుండి, వాటి నుండి మనకు కలిగే దుష్పరిణమాలను ముందే గ్రహించి పర్యవరణ సమతుల్యతను పాటించాలని తెలియచేసారు. మాట్లాడుతూ యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్ ప్రపంచ పర్యావరణ శాఖ అధ్వర్యంలోని నినాదం "ప్రపంచవ్యాప్తంగా ఆలోచించండి , స్థానికంగా వ్యవహరించండి( థింక్ గ్లోబల్లి అండ్ ఆక్ట్ లోకల్లి) ను గుర్తుచేసుకోని. పర్యావరణ హానిని తగ్గించడానికి, విలువైన పదార్థాలను తిరిగి పొందటానికి సేకరణ, సార్టింగ్, రీసైక్లింగ్, సురక్షితమైన పారవేయడం వంటి విస్మరించిన ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ పరికరాలను బాధ్యతాయుతంగా నిర్వహించే ప్రక్రియను ఇ-వేస్ట్ మేనేజ్మెంట్ లో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అని తెలియజేశారు.పర్యవరణాన్ని కాపాడుకొనే బాధ్యత ప్రతిఒక్కరి పై వుందని తెలిపారు. అనంతరం స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛభారత్‌లో...
# అందరూ భాగస్వాములు కావాలి

**: ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**ఎన్టీఆర్ బ్యూరో ఏప్రిల్19 సూర్య న్యూస్ :** నందిగామ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, ఆర్డీవో బాలకృష్ణ మున్సిపల్ కమిషనర్ రమణబాబు అధికారులు మరియు కూటమి నేతలతో కలసి స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛభారత్ కార్యక్రమం



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛభారత్ కార్యక్రమం ద్వారా ఎలక్ట్రానిక్ వ్యర్థాలు వల్ల కలిగే అనర్థాల గురించి తెలియజేసారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి వాటిని శాస్త్రీయంగా తొలగించడంపై అవగాహన కల్పించారు.నందిగామ మున్సిపల్ కార్యాలయం నుంచి ర్యాలీగా నందిగామ గాంధీ సెంటర్ కు చేరుకొని మానవహారంలో పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పర్యటన

**సీతారామపురం ఏప్రిల్ 19 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినోత్సవం సందర్భంగా నేడు ఉదయగిరి నియోజకవర్గ కేంద్రమైన వింజమూరులోని పార్టీ ప్రధాన కార్యాలయంలో 75 కేజీల భారీ కేక్ ను కట్ చేసి, తెలుగు యువత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఉదయగిరి నియోజకవర్గంలోని పలు మండలాల్లో 75 అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం జరుగుతుందని అందులో భాగంగా నేడు సీతారామపురం



మండలంలోని సోంపల్లె గ్రామంలో పర్యటించి ప్రజల మధ్య ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు జరుపుకొని అభివృద్ధి పనులను ప్రారంభించడం జరుగుతుందని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కార్యాలయం నుండి శనివారం ప్రకటన వెలువడింది.

# విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన ఎంఈఓ మంజుల

**పినపాక ఏప్రిల్ 19సూర్య న్యూస్.** కరకగూడెం మండల విద్యా వనరుల కేంద్రం(ఎంఈఓ ఆఫీస్)లో మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల 3,4,5వ తరగతుల విద్యార్థులకు వేసవి సెలవుల్లో హోంవర్క్ కోసం జిల్లా కలెక్టర్ విద్యా పై ప్రత్యేక శ్రద్ధతో డబల్ రూల్ నోట్ బుక్స్ ఐటీసీ సంస్థ ద్వారా పంపించారని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సదరు నోట్ బుక్స్ కరకగూడెం ఎంఈఓ చేతుల మీదుగా పాఠశాలలకు పంపిణీ చేయడం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.మండల విద్యాశాఖ



అధికారి మంజుల మాట్లాడుతూమండలంలోని 25 ప్రాథమిక పాఠశాలలకు 3, 4, 5వ తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సదరు నోట్ బుక్స్ ను విద్యార్థులకు అందించి వేసవి సెలవుల్లో విద్యార్థులకు రైటింగ్ స్కిల్ డెవలప్మెంట్ అయ్యే విధంగా ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేయడం జరిగిందని జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు ఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# ప్లాన్ లేని నిర్మాణం..!

### ఎమ్మెల్యే,ఏసీపి కుమ్మక్కయ్యారా..?

**విశాఖపట్నం/గోపాలపట్నం ఏప్రిల్ 19 సూర్య న్యూస్:** జీవీఎంసీ,జోన్8,92వార్డు, గణేష్ నగర్ లో నిబంధనలకు విరుద్ధంగా అనధికారిక నిర్మాణం జరుగుతుంది ఈ నిర్మాణానికి



స్థానిక ఎమ్మెల్యే అండదండలు ఉన్నాయంటూ ప్లాన్ లేకుండా నిర్మాణం పూర్తి చేశారు ఈ నిర్మాణానికి చర్యలు తీసుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ ఏసీపీ దగ్గరుండి సహకరించారు ఎమ్మెల్యే అనుచరు లకు ఎమ్మెల్యే బంధువులకు ప్లాన్ లేకుండానే పశ్చిమ నియోజకవర్గంలో నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానికల మండిపడుతున్నారు వీరికి టౌన్ ప్లానింగ్ అధికారులు పూర్తి సహకారం అందిస్తున్నారు. సామాన్యుల ఓట్లేసి గెలిపిస్తే సామాన్యులకు మేలు చేసేదిగా ప్రజాప్రతినిధులు అడుగులు వేయట్లేదని పదవులు దక్కిన తర్వాత వారి అనుచరులకు బంధువులకు మేలు జరిగేలా వ్యవహరించడం పట్ల స్థానిక ప్రజలు మండిపడుతున్నారు ఇప్పటికైనా జీవీఎంసీ అధికారులు ఈ అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని, ఎమ్మెల్యే చిత్తశుద్ధితో ప్రతి ఒక్కరికి ఒకే రకమైన న్యాయం జరిగేలా చూడాలని స్థానికులు అంటున్నారు ఇప్పటికైనా జీవీఎంసీ ఉన్నత అధికారులు జిల్లా కలెక్టర్ జరుగుతున్న అక్రమ నిర్మాణంపై పరిచర్యలు తీసుకుని సహకరించిన అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కలెక్టర్ని కమిషనర్ని డిమాండ్ చేస్తున్నారు.

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన

# అదనపు డి. యం.అండ్.హెచ్.ఓ

**చౌడేపల్లి ఏప్రిల్ 19 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అదనపు జిల్లా వైద్యాధికారి మరియు జిల్లా కుష్ఠ మరియు క్షయ నివారణాధికారి డాక్టర్



వెంకట ప్రసాద్ సందర్శించారు.ఈ సందర్భంగా లేప్రసి టి బి మరియు హెచ్.ఐ.వి కేసుల గురించి ఆరా తీసి వివరాలు తెలుసుకున్నారు.టి బి వ్యాధిగ్రస్థులు ప్రతి రోజు 2 కోడిగుడ్లు, 2 గ్లాసులు పాలు మరియు పౌష్టికాహారం తీసుకోవాల న్నారు. స్పర్శ లేని తెల్లమచ్చలు ఉన్నవారు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా పరీక్ష చేయిచుకోమన్నారు. కుష్ఠ వ్యాధిగ్రస్థులకు ఉచితంగా యం.సి.ఆర్. చెప్పులు మరియు అంగవైకల్యం ఉన్న వాళ్లకు శస్త్రచికిత్సలు చేయిస్తామన్నారు.గర్భిణీ స్త్రీలకు, టి బి కేసులకు హెచ్.ఐ.వి పరీక్ష తప్పనిసరిగా చేయమన్నారు.అన్ని ఇండికేటర్లు వంద శాతం సాధించాలన్నారు.సై టి బి మరియు సికిల్ సెల్ టెస్టులు త్వరతగతిన పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ పవన్ కుమార్, పి.హెచ్.సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బిల్లు వెనక్కి తీసుకోవాలి

### ముస్లిము సంఘాల డిమాండ్

### మద్దతు తెలిపిన ప్రజా సంఘాలు.. పట్టణంలో శాంతియుతంగా భారీ ర్యాలీ




**ఎమ్మిగనూరు టౌన్ ఏప్రిల్ 19 సూర్య న్యూస్** రాజ్యసభల్లో ఆమోదించిన వక్ఫ్ ఎమెండ్మెంట్ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని శనివారం ఎమ్మిగనూరు పట్టణంలో జామియా మసీద్ అద్వారంలో ముస్లింలు భారీ ర్యాలీ నిర్వహించారు. జామియా మసీద్ నుంచి ఎమ్మార్వో ఆఫీస్ వరకు శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు .స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది ముస్లిము పండితులు, ఉలమాలు, మేధావులు ప్రాణాలర్పించారని, ఆ చరిత్రను బిజెపి ఒకసారి చదువుకోవాలని సూచించారు. ఇప్పటికే కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలు ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాయని తెలిపార.ముస్లిం మైనార్టీ సోదరులకు అక్క చెల్లెళ్లకు మరియు ఎమ్మిగనూరు మండలం నందవరం మండలం గోనెగండ్ల మండలం ముస్లిం సోదరులు కూడా పేరుపేరునా అందరికీ జామియా మజీద్ ఆద్వర్యంలో ధన్యవాదాలు తెలిపినారు ఈ కార్యక్రమంలో జామియా మజీద్ ఖాసిం బేగ్ రసూల్ సయ్యద్ చాంద్ .అల్లావుద్దీన్ దౌలా యూసుఫ్ మోలా అన్న,సిఫత్ మౌలానా అతావుల్లా మౌలానా కైర్ ఉల్లా మౌలానా అల్తాఫ్ దర్గా కమిటీ సభ్యులు ఇమ్రాన్ వహీద్ అన్వర్భ ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర పై ర్యాలీ





**ఆలూరు (రూరల్) ఏప్రిల్ 19 సూర్య న్యూస్:** ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర పై ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ లో పత్తికొండ ఆర్డీవో భరత్ నాయక్ ,తహశీల్దార్ గోవింద్ సింగ్ పాల్గొని ప్రసంగించారు .ఇళ్లలో ఉన్న వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా గ్రామ పంచాయతీలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ వ్యర్థాల కేంద్రంలో వేయాలన్నారు. పాత ఫ్యాన్లు,మిక్సి,టివి లు,కూలర్ ల వంటి వస్తువులు అందులో వేయాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉండేందుకు సహకరించాలని కోరారు.ర్యాలీ లో డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్ రావ్,టీడీపీ మండల కన్వీనర్ అశోక్,నాయకులు ఆంజనేయ,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# నాటు సారాయి ముద్దాయిలను బైండోవర్..

### ఎక్సైజ్ సీఐ ఎన్. వెంకట రమణ

**మాచర్ల ఏప్రిల్ 19 సూర్య న్యూస్ :** పాత కేసులోని నలుగురు నాటు సారాయి ముద్దాయిలను బైండోవర్ చేసినట్లు ప్రొబికేషన్ మరియు ఎక్సైజ్ సిఐ ఎన్. వెంకట రమణ




ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం నాడు ప్రభుత్వం నాటుసార నిర్మూలన కొరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "నవోదయం" కార్యక్రమం నిర్వహించారు. ఆ కార్యక్ర మంలో భాగంగా ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మాచర్ల పట్టణము మరియు చింతల తండా గ్రామంలోని పాత కేసులోని ముద్దాయిలను మాచర్ల ఎడ్యుకేట్ మెజిస్ట్రేట్ వద్ద బైండోవర్ చేసినట్లు తెలిపారు.

### కదిరి ఖాద్రి శ్రీ లక్ష్మినరసింహ స్వామి ఆలయమునకు...

# మాల దీక్ష ఇరుముడితో పాదయాత్ర

**గుంతకల్లు ఏప్రిల్ 19 సూర్య న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని కసాపురం శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం లో శ్రీ నారాయణ మాల ధరించి స్వాములు శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారికి ఆలయ అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చకులు మాలదారులకు ఇరుముడి కట్టి కసాపురం శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం నుండి కదిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంకు దాదాపుగా 20 మంది ఇరుముడి కట్టిన స్వాములు పాదయాత్ర ఆలయ ధర్మకర్త తలారి పరుశురాముడు శకుంతలమ్మ దంపతులు జండా ఊపి ఉ. 10:30 కు పాదయాత్రను ప్రారంభించడం జరిగినది. అనంతరం ఆలయ ధర్మకర్త తలారి పరశురాముడు మాట్లాడుతూ ఖాద్రి నరసింహస్వామిస్వామి ఇరుముడి కట్టి ఈ ఆలయం నుండి కదిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంకు పాదయాత్ర చేస్తున్న స్వాములకు ఆ స్వామి అమ్మవారి కృప కటాక్షాలతో వీరియాత్ర దిగ్విజయం కావాలని ఆ దేవుని ప్రార్థిస్తూ అలాగే ఈసంవత్సరంలో శ్రీ నారాయణ మాల దీక్షను వేసుకోవటానికి ప్రజలకు భక్తులకు అవకాశం కల్పించడం జరుగుతుందని కావున శ్రీ నారాయణ మాల దీక్షలు ద్వారా అందరూ కర్ణాటక మరియు రాష్ట్ర జిల్లా పట్టణ పల్లె భక్తులందరూ సద్వినియోగం చేసుకోవలెనని ముక్కోటి వైకుంఠ ఏకాదశి రోజున 41 రోజుల మండలం పూర్తి





అయ్యేలాగా ఉంటుందని అన్నారు. వివరముల కొరకు ఆలయ కాంట్రాక్ట్ నెంబర్ 79952 35239 సంప్రదిం చాలని కోరుచున్నామన్నారు.చిన్నస్వామి మాట్లాడుతూ మాది నాగసముద్రం కదరప్పకొండ ఆలయ అర్చకునిగా చేస్తున్నానని కసాపురం నుండి కదిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయం మనకు 20 మంది స్వాములు ఇరుముడి ధరించి పాదయాత్ర చేయడం ముఖ్య ఉద్దేశం దేశానికి రాష్ట్రము జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్ట ఆయురారోగ్యాలతో పాడిపంటలతో రైతులు అందరూ బాగుండాలని ఆ లక్ష్మీనారాయణ స్వామి లక్ష్మి నరసింహ స్వామి కృపా కటాక్షాలు సకల కోటి జీవరాసలన్నిటికీ శాంతి కలగాలని దేవదేవుని ఆశీస్సులతో ఇంతటి మహత్తర కార్యానికి శ్రీకారం చుట్టామని అన్నారు మాకు సహకరించిన శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం ట్రస్ట్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తూ భవిష్యత్తులో ఈ ఆలయంలో శ్రీ నారాయణ స్వామి మాలలు దీక్షలు పెద్ద ఎత్తున జరగతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహులు, లింగస్వామి, మద్దిలేటి స్వామి, శంకర స్వామి వీరి కుటుంబ సభ్యులు స్నేహితులు సన్నిహితులు ఇంజనీర్ రవి, కుమార్ ,ఇంజనీర్ తలారి రాజశేఖర్ పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగినది.

### వైసీపీ ప్రభుత్వం చెత్తకు పన్ను వేస్తే..

# కూటమి ప్రభుత్వం సంపదను సృష్టిస్తుంది

**ఎమ్మిగనూరు టౌన్ ఏప్రిల్ 19 సూర్య న్యూస్** వైసీపీ ప్రభుత్వం చెత్తకు పన్ను వేస్తే.. కూటమి ప్రభుత్వం చెత్త నుంచి సంపదను సృష్టించి రాష్ట్రాన్ని ఆదాయం




తీసుకోవస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయం నుంచి గాంధీ విగ్రహం వరకు విద్యార్థులతో ఎమ్మెల్యే ర్యాలీ చేపట్టారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు పిలుపు మేరకు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛ దివస్ వైపు ముందుకు పోతుందన్నారు. తడి, పొడి చెత్త కాకుండా మీ ఇంట్లో ఉండే ఎలక్ట్రానిక్ చెత్తను సేకరించి మళ్ళీ దాన్ని ఉపయోగించుకునేలా పునరుద్ధరణ చేసి కొత్త ఉత్పత్తిని తయారు చేసే విదంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రజలు కూడా రోడ్డుపై చెత్తను వేయకుండా మున్సిపల్ సిబ్బందికి అందచేసి పరిశుభ్రతకు సహకరించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, పార్టీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిటీపి గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం

**రాయదుర్గం ఏప్రిల్ 19 సూర్య న్యూస్** స్వర్ణాంధ్ర 2047 సంకల్పంలో భాగంగా స్థానిక గుమ్మఘట్ట మండల కేంద్రంలోని బిటీపి గ్రామ తాళ్లకేర 2 సచివాలయం వద్ద



పంచాయతీ సెక్రెటరీ భీమేష్ ఆధ్వర్యంలో 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ 'కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పరిసరాల పరిశుభ్రత పై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇళ్లలోని, షాపుల్లోని చెత్తను ఎక్కడ పడితే అక్కడ వెయ్యవద్దన్నారు. పంచాయతీ వారు కేటాయించిన వాహనం వచ్చినప్పుడు ఇళ్లలోని చెత్తను ఆ వాహనంలోనే వెయ్యాలన్నారు. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యకరంగా ఉంటామని తెలిపారు. బీటీపీ గ్రామంలో ,చెత్తాచెదారాన్ని తొలగించి రోడ్లను శుభ్రం చేశారు రాష్ట్రంలోని టిడిపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం పట్టణాలు, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని,ఈ లక్ష్యంతోనే ప్రతి నెల మూడవ శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్' కార్యక్రమం నిర్వహిస్తుంది,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిశుభ్రమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతూ, దేశంలో అగ్రస్థానంలో నిలిపే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ బిమేష్ . వెల్ఫేర్ అసిస్టెంట్ దిలీప్,ఏఎం గౌరీ, బెస్త మూర్తి , చిన్న కృష్ణ, బిటీపి అంజి, బెస్త సురేష్, జయరాం రెడ్డి,రాజు, శర్మాస్ వలి, సచివాలయం సిబ్బంది,

### నూతన సీఐ పుల్లయ్య ను మర్యాదపూర్వకంగా కలిసిన

# పూస సంఘం నాయకులు



**బుక్కరాయసముద్రం ఏప్రిల్ 19 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని స్థానిక పోలీస్టేషన్ నందు శనివారం సీఐగా బాధ్యతలు చేపట్టారు అనంతరం పూసల సంఘం జిల్లా అధ్యక్షులు పూసల హనుమంతు సీఐ ను కలసి పుష్పగుచ్చం అందజేశారు . ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పూసల కోమిటి ఉపాధ్యక్షులు పూసల శేషు పూసల సంఘం నాయకుడు మూగన్నా నాగేంద్ర పూసల మధు పూసల తిక్కన్న పూసల రెడ్డి పూసల ముని పూసల కాలనీ తదితరులు పాల్గొన్నారు.

# మేడే ను జయప్రదం చేయండి

### 139 వ ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే జయప్రదం కోసం విస్తృత ఏర్పాట్లు

**దేవనకొండ ఏప్రిల్ 19సూర్య న్యూస్ :** ప్రపంచ కార్మికుల దినోత్సవం 139వ మే డే ను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షుడు ఎమ్.కృష్ణమూర్తి, ఆటో



యూనియన్ జిల్లా నాయకులు ఎస్.బడే సాహెబ్ లు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక టర్నింగ్ నందు గల ఏఐట ీయూసీ కార్యాలయంలో హమాలీ సంఘం అధ్యక్షుడు జింక.గంగన్న అధ్యక్షతన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షులు ఎం. కృష్ణమూర్తి,ఆటో యూనియన్ జిల్లా నాయకులు బడే సాహేబ్ హాజరై మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల దినోత్సవం 139వ మే డే ను ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నాయకులు, కార్మికులు, కర్షకులు అందరూ పెద్ద ఎత్తున పండగ వాతావరణం లో జరుపుకోవాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ఉద్యోగ, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికులకు తీవ్ర అన్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుందని ఆరోపించారు.విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ ఆపాలని, ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంకులు, రైల్వే, బిఎస్ఎన్ఎల్ , విమానాశ్రయాలు, పోర్టులు, ప్రైవేట్ వ్యక్తులకు అప్పచెప్పుడాన్ని మానుకోవాలని పేర్కొన్నారు. సంఘటిత, అసంఘటిత రంగ, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలని,ఆశ, అంగన్వాడి మధ్యాహ్న భోజన కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఆటో,హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని మేడే ను స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వెంకటేష్,నరేష్, గోపాల్,లష్మణస్వామి, రామస్వామి,మల్లి, తదితరులు పాల్గొన్నారు.

### వర్ఫ్ బోర్డ్ బిల్లు సవరణకు వ్యతిరేకంగా

# ముస్లింలు భారీ ర్యాలీ

**ప్రొద్దుటూరు ఏప్రిల్ 19 సూర్య న్యూస్** స్థానిక పట్టణంలో వర్ఫ్ బోర్డ్ బిల్లు సవరణకు వ్యతిరేకంగా శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీలకు అతీతంగా కదం తొక్కిన






ముస్లింలు, వర్ఫ్ బోర్డ్ బిల్లు సవరణ రద్దు చేయాలని ముస్లిం ఆస్తుల ను కాపాడాలంటూ నినా దాలు చేశారు. భాజపా ప్రభుత్వం పార్ల మెంటులో ప్రవేశపెట్టిన వర్ఫ్ బోర్డు బిల్లు సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ ప్రొద్దుటూరు పట్టణ, గ్రామీణ ముస్లింలు భారీ ర్యాలీ నిర్వహించారు. హిందూ ముస్లింల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ప్రొద్దుటూరు పట్టణం మట్టి మజీద్ వీధి నుండి పుట్టపర్తి సర్కిల్ వరకు ర్యాలీ సాగింది. అనంతరం శివాలయం సెంటర్ కి చేరుకొని బహిరంగ సభ నిర్వహించారు. ర్యాలీలో హిందూ ముస్లింల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. వర్ఫ్ పరిరక్షణకు ముస్లింలు ఐక్యం కావాలి అంటూ ముస్లిం పెద్దలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ గత దశాబ్ద కాలం నుండి ముస్లింలపై బిజెపి అరాచకాలు ఎక్కువైనాయని అన్నారు. ముస్లింలు తినే తిండి పై, కట్టుకునే దుస్తులు, నడిచే నడకపై ఆంక్షలు పెట్టే విధంగాప్రభుత్వాలు నడుస్తున్నాయని ధ్వజమెత్తారు. ముస్లిం శాంతి ర్యాలీకి కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, వైఎస్ఆర్ కాంగ్రెస్, పలు ప్రజా సంఘాలు, మహిళలు మద్దతు ఇచ్చి ర్యాలీ లో పాల్గొన్నారు. తాహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు.

# బలరామ నాయుడు వర్ధంతి సందర్భంగా విగ్రహావిష్కరణ

**సూళ్లూరుపేట ఏప్రిల్ 19 సూర్య న్యూస్:** సూళ్లూరుపేట నియోజకవర్గం దొరవారిసత్రం మండలం పూలతోట గ్రామంలో స్వర్గీయ శ్రీ వంకాయల పాటి బలరామ నాయుడు వర్ధంతి సందర్భంగా విగ్రహావిష్కరణ జరిగింది.ఈయన తెలుగు దేశము పార్టీ ఆవిర్భావం నుంచి తెలుగు దేశము పార్టీ నాయకునిగా పూలతోట పంచాయతీ నాయకులుగా ఒక్క పూలతోట పంచాయతీ యో గాక పక్క పంచాయతీ గ్రామాల ప్రజలకు కూడా అభివృద్ధి కారకుడుగాఎనలేని కృషి చేశారు. ఈ కార్యక్రమ ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ, తెలుగుదేశం పార్టీ నియోజక వర్గ ఇన్చార్జి నెలవల సుబ్రమణ్యం,మరియు మాజీ మంత్రి పరసా రత్నం,మరియు శ్రీ చెంగాళమ్మ ఆలయ మాజీ చైర్మెన్ మరియు టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు వెనాటి రామచంద్రారెడ్డి, దొరవారి సత్రం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు, తర్వాత సత్రం మండల యువత నాయకులు జగదీష్ నాయుడు, మోహన్ నాయుడు మరియు పూల తోట పంచాయితీ గ్రామ ప్రజలు బలరామ నాయుడు అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ అయినటువంటి నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బలరామ నాయుడు పేదల మనిషి అని పూల తోట పంచాయతీ చుట్టుపక్కల గ్రామాలకు పెద్దదిక్కు అని ఆయన చేసిన ఎన్నో సేవా కార్యక్రమాలు ను తెలియజేశారు. పూర్వం పూల తోట నుంచి దొరవారిసత్రం కు రోడ్డు మార్గం లేక ఇబ్బందులు పడుతున్న రోజుల్లో పెద్ద తిక్కుగా నిలిచి రోడ్డు నిర్మించే విధంగా అప్పటి ప్రభుత్వంతో విన్నవించి రోడ్డు తీసుకొచ్చిన ఘనత బలరామ నాయుడు గారిదని తెలియజేశారు. అంతేకాకుండా పూల తోటలోని హైస్కూల్ ఆవరణలో విద్యార్థుల వసతి గృహమును



ఏర్పాటు చేసిన ఘనత కూడా ఆయనదే అని కొనియాడారు. చుట్టుపక్కల గ్రామాలకు వివాద రహితుడిగా సౌమ్యుడిగా అభివృద్ధి కారకుడిగా నిలిచి ఎంతోమంది పేదల భవిష్యత్తుకు బాసటగా ఉండే వారిని అలాంటి ఉత్తమ నాయకుడు ను కోల్పోవడం బాధాకరమని అన్నారు. అలాంటి ఉత్తమ వ్యక్తి కి జన్మించిన ఆయన కుమారుడు వంకాయలు కోటి కిషోర్ నాయుడు కూడా ఆయన బాటలో నడుస్తూ అందరి మన్ననలు పొందుతూ అందరికీ సహాయం చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.

సూర్య
ఆదివారం 20 ఏప్రిల్, 2025

### బడిమల గణేష్ పుట్టినరోజు సందర్భంగా

## అభాగ్యులకు అన్నదాన కార్యక్రమం

**ధర్మవరం ఏప్రిల్ 19 సూర్య న్యూస్** పట్టణం కి చెందినరజిని ట్రస్టు, రక్త బంధం ట్రస్టు ఆధ్వర్యంలో కి చెందిన బడిమల గణేష్ పుట్టినరోజు సందర్భంగా ధర్మవరం రైల్వే స్టేషన్ చుట్టుపక్కల నిరాశ యాత్రీకులకు అన్నదానము చేయడంజరిగింది. ఈ కార్యక్రమంలో జయ ప్రకాష్ మాట్లాడుతూ రోజున మా మిత్రులు బడిమల గణేష్ పుట్టినరోజు సందర్భంగా అభాగ్యులకు అన్నదానం చేయడం గొప్పదానం ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉంది. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు బడిమల గణేష్ మాట్లాడుతూ మన ఇంట్లో జరిగే ఫంక్షన్లకు కానీ వర్ధంతి కానీ మనకు ఉన్నదాంట్లో కొంతైనా పేదవారికి పంచడం చాలా సంతోషకరమని తెలియజేశారు ట్రస్ట్ సభ్యులు నాగరాజు, మాట్లాడుతూ అన్నదానము రక్తదానం చేయాలను కున్న వాళ్లు 9391553146, 9731135903 ఫోన్ నెంబర్ సంప్రదించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, బడిమల గణేష్, జయప్రకాష్ ,ఉదయ్ కుమారు, శంకర్ నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.






### జేఈఈ మెయిన్స్‌లో టైలర్ కుమారుడికి

## ఆల్ ఇండియా 1369 వ ర్యాంకు

**ఆలమూరు ఏప్రిల్ 19 సూర్య న్యూస్:** ప్రతిష్టాత్మకంగా జరిగే జేఈఈ మెయిన్స్ పరీక్షా ఫలితాల్లో అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చెముడులంక గ్రామానికి చెందిన పేరూరి హేమ దుర్గా రామసురేష్ ఆల్ ఇండియా 1369వ ర్యాంకు సాధించాడు. చెముడులంక జిల్లా పరిషత్తు హైస్కూల్లో 10వ తరగతి చదివిన ఈ విద్యార్థి రాజమహేంద్రవరం చైతన్య కళాశాలలో ఇంటర్మీడియట్ చదివాడు. అరుదైన ఈ ర్యాంకు సాధించడం ద్వారా రామసురేష్ దేశంలో గల 31 ఎన్ఐటి కళాశాలలో సీటు పొందే అర్హత సాధించాడు. తల్లిదండ్రులు రవి,దేవి లు టైలరింగ్ పనిచేస్తూ కుమారుడిని చదివించారు. టిప్ టాప్ టైలర్ గా లంక గ్రామాలలో ఈ దంపతులు గుర్తింపు పొందారు. పేద కుటుంబానికి చెందిన రామ సురేష్ ఆలిండియా స్థాయిలో 1369వ ర్యాంకు సాధించడం పట్ల కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాసరావు,ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జడ్పిటిసి తోరాటి సీతామాలక్ష్మి రాంబాబు,చెముడులంక సర్పంచ్ తమ్మన శ్రీనివాస్, ఎంపీటీసీ తమ్మన భాస్కరరావు, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూలం రామలింగేశ్వరరావు తదితరులు అభినందనలు తెలిపారు.



### పోలీసులకు ప్రజలకు వారధిగా...

## పాత్రికేయులే... సీఐ కే పుల్లయ్య

**ప్రజా శ్రేయస్సే ప్రధానంగా పనిచేస్తాను**

**బుక్కరాయసముద్రం ఏప్రిల్ 19 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు శనివారం ఉదయం పాత్రికేయుల సమావేశాన్ని నూతం న సీఐ కే పుల్లయ్య నిర్వహించారు అనంతరం పాత్రికేయుల పరిచయం జరిగింది మండల స్థితిగతుల పైన వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా సహించనని రాజకీయ ఒత్తిళ్లకు తగ్గేది లేదని ప్రజా శ్రేయస్సే ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పాత్రికేయ బృంద అధ్యక్షుడు సాక్షి సుబ్బారెడ్డి, సెక్రటరీ వార్త నారాయణస్వామి,ప్రజాశక్తి పెద్దన్న,ది జర్నలిస్ట్ మహబూబ్ బాషా, రవి, కృష్ణంరాజు,రాము,శివ, నారాయణస్వామి, హనుమంతు తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



### ఐఐటి జేఈఈ మెయిన్స్ ఫలితాలలో

## ఓవల్స్ జూనియర్ కళాశాల సరికొత్త రికార్డు

**నెల్లూరు ఏప్రిల్ 19 సూర్య న్యూస్** ఐఐటి జేఈఈ మెయిన్స్ ఫైల్ ఫైనల్స్ పరీక్షలు అసాధన ఫలితాలు సాధించిన జూనియర్ కళాశాల విద్యార్థులను సత్కరించారు కళాశాల ప్రిన్సిపల్ గంగిశెట్టి వేణుగోపాల్.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయి మెయిన్స్ ఫలితాలలో ఓవెల్ జూనియర్ కళాశాల కొత్త రికార్డు నెలకొల్పిందని హర్షం వ్యక్తం చేశారు.. వీరితో పాటు 18 విద్యార్థులు 91 పర్సంటేజ్ కు పైగా ఫలితాలు సాధించడంతోపాటు 50 మందికి పైగా విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించడం నెల్లూరు పట్టణంలో ఓవెల్ జూనియర్ కళాశాల మాత్రమే సాధించిన అరుదైన రికార్డ అని తెలిపారు. సబ్జెక్టులు వారిగా ఫిజిక్స్ 99.76 కెమిస్ట్రీ 99.41 మ్యాథ్స్ 98% ప్రకారంగా సాధించిన ఫలితాలు ఇలా ఉన్నాయి అన్నారు. పాన్ ఇండియా స్థాయి లెక్చరర్ సే బోధన మరియు ప్రణాళిక , విద్యార్థులందరి పై వ్యక్తిగత శ్రద్ధ చూపిస్తూ నిక్కి మరిగి తగిన కౌన్సిలింగ్ అందిస్తూ ఆరోగ్యకరమైన సరికొత్త విద్యావిద్యానంలో తల్లిదండ్రుల సహకారంతో ముందుకు సాగడమే మా విజయానికి మూల కారణమని తెలియజేశారు. ఐఐటీ జేఈఈ లలో సీట్లు సాధించిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. ఎం వెంకట సుధా హేమంత్ 99.43, ఈ కృష్ణవంశీ 98.52, వైవి చరణ్ తేజ 98.61 ఎస్టి ఆఫ్జల్ షరీఫ్98.26 , వి బాల హర్షిత 98 .0 2, ఏ దుర్గా హనుమన్ ప్రసాద్ 97.43 ఆర్ యశ్వంత్ 94.81 ఆర్ యస్వంత94.81, బి అవినాష్ 94.20 సిహెచ్ యశ్వంత్ 93.22 సాయి దుర్గా చరణ్ 91.57 ఎం మోహన్ ప్రియ 91.57 పఠన్ లుక్ మాన్ 91.39 ఎస్ కే కాసిఫ్ 89 96 కే చిన్మయి 87.51, పి రెడ్డి సుష్మిత 86.96 కే సౌమ్య ప్రియ 86.5 ఆర్ రేవంత్ 85.82 బి సుచరిత్ కుమార్ 84.47 కే లక్ష్మీ మోహన్ 82.33 పి.బాలసుబ్రహ్మణ్యం 67.94% ఫలితాలు సాధించారని తెలిపారు... పై కార్యక్రమంలో ఓవెల్ విద్యాసంస్థల సి ఐ ఓ ఆర్ ప్రమీల, జి ఎం మహదేవన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాలు ,డీజిఎం టీం లీడర్ సుధీర్ బాబు, ఎంజీఎం గంగాధర్, ఎగ్జిక్యూటివ్ ఇంచార్జ్ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.





### హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపితే ప్రమాద కరమని ద్విచక్ర వాహనదారులను

## అవగాహన కల్పిస్తున్న ఎస్సై మధుసూదన్ రావు


**లింగాల ఏప్రిల్ 19సూర్య న్యూస్** పోలీస్ స్టేషన్ల పరిధులలో ఎస్సై మధుసూదన్ రావు,మరియు సిబ్బందితో శనివారం విస్తృతంగా హెల్మెట్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మధుసూదన్ రావు మాట్లాడుతూహెల్మెట్ లేని వారిని గుర్తించి, ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపే సమయంలో తలకు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, రోడ్డు, ప్రమాదాల్లో ఎక్కువగా ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేసేవారు హెల్మెట్ ధారణ చేయకపోవడం వలన ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయని, హెల్మెట్, లేక పోవుట వలన తమ విలువైన ప్రాణాలను కోల్పోవడం జరిగిందని, కావున తమ విలువైన ప్రాణాలు కాపాడు కోవడానికి హెల్మెట్ చాలా అవసరమని, ద్విచక్ర వాహనదారులు, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని తెలియ జేస్తు అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించి ప్రయాణం చేస్తే సురక్షితమని, ప్రమాదాలు జరిగే టప్పుడు హెల్మెట్ అనేది మనకు ఒక రక్షణ కవచంగా కాపాడుతుందని , ప్రతి ఒక్కరూ ప్రయాణం చేసేటప్పుడు బాధ్యతగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని ఎస్సై మధుసూదన్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్, రామాంజనేయులు, రవి ప్రకాష్, రామిరెడ్డి, మరి కొంతమంది సిబ్బంది పాల్గొన్నారు.



### శ్రీవారిని దర్శించుకున్న ఆర్ ఎఫ్ ఆర్టీఐ వ్యవస్థాపక అధ్యక్షులు

## పాపిరెడ్డి రాజశేఖర్ రెడ్డి

**తిరుపతి బ్యూరో ఏప్రిల్ 19 సూర్య న్యూస్** రైట్ టు ఫోరం ఫర్ ఆర్టీఐ వ్యవస్థాపక అధ్యక్షులు పాపిరెడ్డి రాజశేఖర్ రెడ్డి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని శనివారం దర్శించు కున్నారు. స్వామివారికి మొక్కులు చెల్లించు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, అవినీతి రహిత సమాజం ప్రసాదించి దేశాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలని శ్రీవారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.



## అట్టహాసంగా రన్ ఫర్ జీసస్ కార్యక్రమం

**దేవనకొండ ఏప్రిల్ 19సూర్య న్యూస్ :** మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో శనివారం అట్టహాసంగా రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. యేసు పునరుత్థానుడు అయ్యాడు రండి చూద్దాం పరుగెత్తి ఎలుగెత్తి చాటుదాం అంటూ క్రైస్తవ సోదరులు శనివారం గ్రామంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. యేసు 2025 ఏండ్ల క్రితం జన్మించి ముప్పై మూడున్నర ఏండ్లు జీవించి శుభ శుక్రవారం నాడు సిలువలో మరణించిన యేసు మరణాన్ని జయించి మూడో రోజు ఆదివారం తెల్లవారుజామున లేచి తనను ప్రేమించిన వారికి తన శిష్యులకు కనిపించి వారితో మాట్లాడతారని చెప్తారు. అయితే జీసస్ సమాధి గెలిచి బయటకు వచ్చాడని ఒకరికి ఒకరు చెప్పుకోవడానికి క్రైస్తవులు సాంప్రదాయంగా ప్రకారం రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఆరాధన టీవీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎ. బి. యం. చర్చి పాస్టర్ రెవరెండ్ షాదోక్ మోరిస్ పాస్టర్లు పులి ప్రభాకర్, జయరాజు, గ్రామ సర్పంచ్ అరుణ్ కుమార్ సంఘ పెద్దలు నాగన్న, పులి జాన్, శాంతరాజు సత్యరాజు, పులి,ఇమ్మానుయేలు, యవనస్తులు మహిళలు భారీగా పాల్గొన్నారు.






### ఘనంగా ముగిసిన...

## తితిదే ధార్మిక కార్యక్రమాలు

**తుగ్గలి ఏప్రిల్ 19సూర్య న్యూస్ :** గోసేవ గోవిందుడిసేవ వేరుకాదని, ఒక్కటేనని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో తుగ్గలి మండలం, రామలింగాయ పల్లి గ్రామంలో వెలసిన శ్రీరామ లింగేశ్వర స్వామి దేవస్థానం నందు గత ఐదు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశం గో ఆధారితమైన దేశమని, గో సేవ వల్ల గోవిందుని సేవతో పాటు దేశ సేవ కూడా చేసినట్లు అవుతుందన్నారు. ఈ సందర్భంగా వారు గోమాత విశిష్టత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, లక్ష్మీదేవి, ధర్మ ప్రచార మండలి సభ్యులు ఎ. వన్నూరప్ప, నాగేష్, రంగన్న, డీలర్ శ్రీనివాసులు, చెన్నంపల్లి, రామయ్య , బలరాముడు, పరశురాముడు, రామ లక్ష్మన్న, ఎన్.శ్రీనివాసులు, వి.హరి, శ్రీరాములు, భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.



### చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు...


## తగిన ప్రోత్సాహం అందిస్తాం

**విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు**

**ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు**

**20 వేలు రూపాయలు ప్రోత్సాహం అందజేత**


**తూర్పుగోదావరి /గోకవరం ఏప్రిల్ 19సూర్య న్యూస్:** చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తగిన ప్రోత్సాహం అందిస్తానని , విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో గోకవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ విషయం తెలుసుకున్న కంబాల శ్రీనివాసరావు శనివారం కళాశాలకు వెళ్లి ఆ విద్యార్థులను అభినందించారు. కళాశాలలోని మొదటి ఎంపీసీ చదువుతున్న నందూరి నాగ సూర్యచక్ర, 470 కి గాను 455 మార్కులు సాధించింది. అలాగే సెకండ్ ఇయర్ బైపిసికి చెందిన కౌతూరి విజయ కుమార్ 1000 కి గాను 979 మార్కులు సాధించారు. వారిని సత్కరించి ఒక్కొక్కరికి పదివేలు చొప్పున నగదును కంబాల శ్రీనివాసరావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థులు కూడా ఏదైనా సాధించగలరని అని ఈ ఫలితాలను చూస్తే అర్థమవుతుందన్నారు. ఇందులో విద్యార్థిని నాగ సూర్యచక్ర ఆర్థికంగా వెనకబడి అనేక సమస్యలతో ఉన్నప్పటికీ వాటన్నిటిని లెక్కచేయకుండా మానసిక ధైర్యంతో నిలబడి మంచి ఫలితాలను సాధించడం ఎంతో గర్వకారణం అన్నారు. విద్యార్థులకు ఏ అవసరం వచ్చిన కంబాల శ్రీనివాసరావు ఉన్నాడని గుర్తుపెట్టుకోవాలన్నారు. మీకు ఎప్పుడు ఏ సహాయం కావలసిన చేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని వెల్లడించారు. పలు పాఠశాల విద్యార్థులకు ఉచితంగా బస్సు పాసులు అందజేయడం జరిగిందన్నారు. మన భారతదేశం, మన చరిత్ర చాలా గొప్పదని, మన దేశం విశ్వ గురువుని అన్నారు. మతం అనేది జీవన విధానం అని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరు కుల, మతాలకు తావు లేకుండా మనమందరం భారతీయులనే భావనతో మెలగాలని సూచించారు.. గోకవరం గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎవరికి ఏ అవసరం వచ్చినా అండగా నేనుంటానన్నారు. ఈ కార్యక్రమంలో రామసేనసభ్యులు, బీజేపీ నాయకులు దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, పసల గణేష్, ఉంగరాల మణిరత్నం, ప్రగాడ ప్రభ, కరణం కోటేశ్వరరావు, పాఠశాల ప్రిన్సిపాల్ కే. సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## శుద్ధ జల వాటర్ ప్లాంట్ కూలర్ వితరణ

**హిందూపురం ఏప్రిల్ 19 సూర్య న్యూస్** హిందూపురం రోటరీ క్లబ్ వారి సౌజన్యం తో రోటరీ సభ్యులు బద్రీనాథ్ దాతృత్వం తో సుమారు లక్ష రూపాయలతో హిందూపురం మునిసిపల్ కార్యాలయం ఆవర్ణం లో ప్రజల సౌక ర్యార్థం వేసవి కాలం లో స్వచ్ఛమైన, చల్లటి త్రాగు నీరు అందిం చుటకు కూలర్ ఏ ర్పాటు చేయడం జరి గింది. పూర్వం దాత బద్రీనాథ్ మూడు కూలర్లు ఏర్పాటు చేశారు. శనివారం నాలుగవ కూలర్ ను మున్సిపల్ చైర్మన్ చైర్మన్ డి. ఇ. రమేష్ , మునిసిపల్ కమీషనర్ సంగం శ్రీవాసులు గార్లచే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు నాగరాజ్ రెడ్డి, కార్యదర్శి శ్రీనివాసులు సాఫ్ట్వేర్ ఇంజనీర్,శ్రీధర్ గౌడ్,ఆడిటర్ వరదరాజులు, కళ్యాణ్, ఓబుళకొండయ్య, గిరిధర్, వెంకటేష్ బాబు, కౌన్సిలర్ అయుబ్, బీసీ సెల్ అధ్యక్షులు దుర్గా నవీన్, మహిళా సభ్యులు విద్య,తులాజా బాయి,భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.




## వేదవతి ప్రాజెక్ట్ కు నిధులు కేటాయించాలి

**23 న తలపెట్టిన ధర్నా కు రైతులు తరలిరావాలి...వేదవతి ప్రాజెక్ట్ సాధన సమితి కన్వీనర్ ఆదినారాయణ**

**ఆలూరు (రూరల్) ఏప్రిల్ 19 సూర్య న్యూస్:** వేదవతి ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేసేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని లేదంటే ఆలూరు ప్రాంతం ఏడారిలా మారిపోయే ప్రమాదం ఉందని వేదవతి ప్రాజెక్ట్ సాధన సమితి కన్వీనర్ ఆదినారాయణ అన్నారు. ఈనెల 23 న వేదవతి ప్రాజెక్ట్ ను పూర్తి చేయాలంటూ ఆలూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద తలపెట్టిన మహా ధర్నా కు తరలిరావాలని కోరుతూ శనివారం ఆలూరు మండలం కమ్మరచేడు, కురుకుంద, ముద్దనగేరి, సులవాయి, నేరనికి గ్రామాల్లో రైతులతో సమావేశం నిర్వహించారు. వేదవతి ప్రాజెక్ట్ ను పాలకులు,ప్రభుత్వాలు విస్మరిస్తున్నారన్నారు. హాలహర్వి, ఆలూరు, హొళగుంద, చిప్పగిరి, ఆదోని మరియు కౌతాళం మండలాలకు ప్రధానంగా తాగునీటితో పాటు, 80 వేల ఎకరాలకు సాగునీరు అందించే రూ. 2వేల కోట్ల అంచనాతో మంజూరు కాబడిన వేదవతి ప్రాజెక్టు నిధులు లేక ముందుకు సాగడం లేదన్నారు. ప్రాజెక్ట్ నిర్మాణం కోసం ప్రభుత్వం పై వత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం రైతులు పోరాటానికి కలసిరావాలన్నారు. బడ్జెట్ నిబంధనల్లో సవరణలు చేసి అంచనా మొత్తం 25% నిధులు విడుదల చేయాలన్నారు. కేటాయింపులు ప్రకారం 8 టి.యం.సి.ల నీటిని సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా అలుగు నిర్మాణం పై దృష్టి సారించి సుమారు 80వేల ఎకరాల ప్రతిపాదిత ఆయకట్టుకు సాగునీరు అన్ని గ్రామాలకు తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ధర్నాకు పార్టీలకు అతీతంగా రైతులు, ప్రజా సంఘాలు, రైతు సంఘాలు, కమ్యూనిస్ట్ పార్టీలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో సిపిఐ ఎం ఎల్ డెమోక్రసీ నాయకులు సవరప్ప, రైతు సంఘం నాయకులు రాఘువేంద్రరెడ్డి ,మాజీ ఎంపీటీసీ తిమ్మప్ప,పాల్గొన్నారు.

